




# విశ్వంవాయిస్

అవినీతిపై- అక్షరసమరం...

తెలుగు దినపత్రిక VISWAMVOICE TELUGU DAILY








SIMULTANEOUSLY PUBLISHED FROM EAST GODAVARI DISTRICT, CERCULATED AT IN WEST GODAVARI, VISAKHAPATNAM, SRIKAKULAM, VIJAYANAGARAM, VIJAYAWADA, HYDERABAD, BANGLORE, CHENNAI, DELHI, MUMBAI, TIRUPATHI, ANANTAPUR, GUNTUR, KADAPA, KHAMMAM, KARIMNAGAR, KURNOOL, NELLORE, NIZAMABAD, ONGOLE

సంపుటి : 9 | సంచిక : 88 | అమలాపురం | ఎడిటర్ : కె. సునీల్‌కుమార్ | ఆదివారం 21 డిసెంబర్ 2025 | పేజీలు : 12 | వెల : 2/-


### అభివృద్ధి యజ్ఞానికి

# రాక్షసుల్లా అడ్డుపడుతున్నారు



- రుషికొండకు బోడిగుండు కొట్టి యోగా దినోత్సవంపై విమర్శలా?
- ఒక్క మెడికల్ కాలేజీ కట్టలేని వ్యక్తులు పీపీపీ విధానంపై విష ప్రచారం
- ఎవరెన్ని అడ్డంకులు సృష్టించినా రాష్ట్రాభివృద్ధి ఆగదు
- రాష్ట్రాన్ని పరిశుభ్రంగా ఉంచే లక్ష్యంలో అంతా భాగస్వాములు కావాలి
- వచ్చే మూడేళ్లలో ఉత్తరాంధ్ర సాగునీటి ప్రాజెక్టులు పూర్తి
- అనకాపల్లి జిల్లాలో స్వచ్ఛాంధ్ర-స్వర్ణాంధ్ర కార్యక్రమంలో ఆంధ్రప్రదేశ్ సీఎం చంద్రబాబు



**అనకాపల్లి జిల్లా, తాళ్లపాలెం, విశ్వం వాయిస్ న్యూస్ :** రుషికొండ ప్యాలెస్ కోసం రూ.500 కోట్లు దుర్వినియోగం చేసిన వాళ్లు...ప్రజారోగ్యం కోసం యోగా నిర్వహించిన తమపై విష ప్రచారం చేస్తున్నారని ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు ఆగ్రహం వ్యక్తం చేశారు. తాడేపల్లి ప్యాలెస్, రంగు రాళ్లపై బొమ్మల కోసం వందల కోట్ల ప్రజాధనం దుర్వినియోగం చేశారే కానీ ఒక్క మెడికల్ కాలేజీ అయినా కట్టారా అని ప్రశ్నించారు. పీపీపీ విధానంలో మెడికల్ కాలేజీలు కడుతుంటే జైల్లో పెడతామని బెదిరించడం వారి రాక్షసత్వానికి నిదర్శనమని సీఎం అన్నారు. అనకాపల్లి జిల్లా



తాళ్లపాలెంలో స్వచ్ఛాంధ్ర-స్వర్ణాంధ్ర కార్యక్రమంలో ముఖ్యమంత్రి పాల్గొన్నారు. ముందుగా పారిశుద్ధ్య కార్మికులతో ముచ్చటించి ఆ తర్వాత కంపోస్ట్ తయారీ యార్డును సందర్శించారు. అనంతరం ప్రజా వేదిక సభలో పాల్గొని ప్రసంగించారు. 'స్వచ్ఛాంధ్ర-స్వర్ణాంధ్ర కార్యక్రమంలో ప్రతి ఒక్కరూ భాగస్వాములు కావాలి. కేవలం ఒక కార్యక్రమంలా కాకుండా ప్రజల జీవన విధానంలో మార్పు తేవాలనే లక్ష్యంతో దీనికి శ్రీకారం చుట్టాము. 2026 జూన్ నాటికి ప్లాస్టిక్ రహిత రాష్ట్రంగా ఏపీ తయారు కావాలి. గ్రామాలు పరిశుభ్రంగా ఉండటమే కాదు...ఆలోచనలు కూడా స్వచ్ఛంగా ఉండాలి. ఈ స్వచ్ఛ ఉద్యమంలో ముందుండి నడిపిస్తున్న పారిశుద్ధ్య కార్మికులు, గ్రీన్ అంబాసిడర్లను మనస్ఫూర్తిగా అభినందిస్తున్నాను. ఈసారి పర్యావరణంలో అవకాశాలు అందుకోవడం థీమ్‌గా తీసుకున్నాం. పర్యావరణం మనకు జీవనోపాధి కల్పిస్తుంది. సమగ్ర ఆర్థిక వృద్ధికి దోహద పడుతుంది. వ్యర్థాలు-మురుగు నీటి నిర్వహణ, రీసైక్లింగ్ యూనిట్లు, కంపోస్టింగ్, పారిశుధ్య సేవలు, హరిత ఉత్పత్తులు,

మిగతా 2లో

### చొరబాటుదారులను కాపాడేందుకే

# సర్‌పై టీఎంసీ వ్యతిరేకత : ప్రధాని మోడీ



**విశ్వం వాయిస్ న్యూస్ :** ముఖ్యమంత్రి మమతా బెనర్జీ నేతృత్వంలోని అధికార టీఎంసీ పార్టీ బెంగాల్‌లోని చొరబాటుదారులను కాపాడుతోందని ప్రధాని నరేంద్ర మోదీ దుయ్యబట్టారు. అందువల్లే రాష్ట్రంలో ఓటరు జాబితా ప్రత్యేక సమగ్ర సవరణను వ్యతిరేకిస్తోందన్నారు. మమత పాలనలో బెంగాల్లో అవినీతి, బంధుప్రీతి, బుజ్జగింపు రాజకీయాలు రాజ్యమేలుతున్నాయన్నారు. ఇటువంటి 'మహా జంగిల్ రాజ్'కు తగిన బుద్ధి చెప్పాలంటే డబుల్ ఇంజిన్ ప్రభుత్వానికి అవకాశం ఇవ్వాలని కోరారు. బెంగాల్‌లోని తాహెర్‌పుర్ ర్యాలీలో

మిగతా 2లో

### భారత్‌తో మైత్రికి ప్రాధాన్యమిచ్చే

# వార్షిక రక్షణ బిల్లుకు ట్రంప్ ఆమోదం



**చైనా దూకుడుకు కళ్లెం వేసేలా క్వాడ్ దేశాలతో మరింత సమన్వయం**

**వాషింగ్టన్, విశ్వం వాయిస్ న్యూస్ :** ఇండో-పసిఫిక్ ప్రాంతంలో చైనాతో కొనసాగుతున్న వ్యూహాత్మక పోటీలో ఆధిపత్యం సాధించడమే లక్ష్యంగా అమెరికా కీలక ముందడుగు వేసింది. భారత్‌తో సంబంధాలను మరింత దృఢంగా విస్తృతపరచుకునే ఉద్దేశంతో రూపొందించిన వార్షిక రక్షణ విధాన బిల్లుపై అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ గురువారం సంతకం చేశారు. 2026 ఆర్థిక సంవత్సరానికి గాను సిద్ధమైన 'జాతీయ రక్షణ అధికార చట్టం'

మిగతా 2లో

### రాష్ట్రవ్యాప్తంగా

# 21న పల్స్‌పోలీయో కార్యక్రమం

**ఉండవల్లి క్యాంప్ ఆఫీసులో సీఎం చంద్రబాబు, కాకినాడలో మంత్రి సత్యకుమార్ ప్రారంభిస్తారు..**
**54లక్షల మందికి పైగా పిల్లలకు పోలియో చుక్కలు వేసేందుకు భారీ ఏర్పాట్లు**
**జిల్లాకు చేరిన 98.99.300 డోస్‌లు - పర్యవేక్షకులుగా జిల్లాలకు నోడల్ ఆఫీసర్ల నియామకం**
**ఆరోగ్య కుటుంబ సంక్షేమ శాఖ కమిషనర్ వీరపాండియన్ వెల్లడి**

**అమరావతి, విశ్వం వాయిస్ న్యూస్ :** ఈనెల 21న పల్స్ పోలియో కార్యక్రమాన్ని నిర్వహించేందుకు అన్ని ఏర్పాట్లూ చేసినట్లు ఆరోగ్య కుటుంబ సంక్షేమ శాఖ కమీషనర్ జి.వీరపాండియన్ నేడొక ప్రకటనలో వెల్లడించారు. ఉండవల్లి క్యాంప్ కార్యాలయంలో ముఖ్యమంత్రి శ్రీ నారా చంద్రబాబు నాయుడు, కాకినాడ పట్టణ ఆరోగ్య కేంద్రంలో వైద్యారోగ్య శాఖా మంత్రి శ్రీ సత్యకుమార్ ఈ కార్యక్రమాన్ని ప్రారంభిస్తారని తెలిపారు. 5 ఏళ్లలోపు పిల్లల్లందరికీ పోలియో చుక్కల్ని తప్పకుండా వేయించాలన్న కేంద్ర ప్రభుత్వ సూచనల మేరకు ఈ కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నామని పేర్కొన్నారు. రాష్ట్ర వ్యాప్తంగా 54,07,663 మంది 5 ఏళ్ల లోపు పిల్లలకు 38,267 బూత్ లలో పోలియో చుక్కలు వేసేందుకు కేంద్ర ప్రభుత్వం అందజేసిన 98,99,300 డోస్ లను ఇప్పటికే అన్ని జిల్లాలకు పంపించామని తెలిపారు. పల్స్ పోలియో కార్యక్రమాన్ని పర్యవేక్షించేందుకు అన్ని జిల్లాలకు నోడల్ ఆఫీసర్లను నియమించామన్నారు. పల్స్ పోలియోను విజయవంతం చేయాలిః పిలుపునిచ్చిన మంత్రి సత్యకుమార్ యాదవ్ ఈనెల 21న రాష్ట్ర వ్యాప్తంగా జరిగే పల్స్ పోలియో కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని మంత్రి సత్యకుమార్ యాదవ్ పిలుపునిచ్చారు. తమ పిల్లలకు పోలియో చుక్కలు వేయించేందుకు తల్లిదండ్రులు ముందుకొచ్చి భాగస్వాములు కావాలని కోరారు. వైద్య శాఖ అధికారులు, సిబ్బందికి

మిగతా 2లో

### వాడపల్లి వెంకన్న సన్నిధికి

# పోటెత్తిన భక్తులు



**ఆత్రేయపురం, విశ్వం వాయిస్ న్యూస్ :** కోనసీమ తిరుపతిగా పేరుగాంచిన వాడపల్లి వేంకటేశ్వర స్వామి ఆలయం గోవింద నామస్మరణతో మార్మోగింది. ధనుర్మాసం మొదటి శనివారం కావడంతో ఉభయ తెలుగు రాష్ట్రాల నుంచి వేల సంఖ్యలో భక్తులు తరలిరావడంతో ఆలయ ప్రాంగణాలన్నీ కిక్కిరిసిపోయాయి. భక్తులు ఏడు ప్రదక్షిణలు చేసి స్వామివారికి మొక్కులు తీర్చుకుంటున్నారు. క్యూలైన్లన్నీ నిండిపోవడంతో స్వామి దర్శనానికి మూడు గంటల సమయం పడుతోంది. భక్తులకు ఇబ్బందులు లేకుండా దేవాదాయ శాఖ అధికారులు ప్రత్యేక ఏర్పాట్లు చేశారు.

### స్పైస్ జెట్ ప్రయాణికుడిపై

# ఎయిరిండియా ఎక్స్‌ప్రెస్ పైలట్ దాడి



**విశ్వం వాయిస్ న్యూస్ :** ఎయిరిండియా ఎక్స్‌ప్రెస్‌కు చెందిన పైలట్ తనపై భౌతిక దాడికి పాల్పడ్డాడని స్పైస్‌జెట్ విమాన ప్రయాణికుడు అంకిత్ దివాన్ ఆరోపించారు. ఈ ఘటనపై ఎయిరిండియా ఎక్స్‌ప్రెస్ విమానయాన సంస్థ స్పందించింది. పైలట్‌ను విధుల నుంచి తొలగించినట్లు ప్రకటించింది. దిల్లీ విమానాశ్రయంలోని టెర్మినల్ 1లో ఈ ఘటన జరిగింది. అంకిత్ పోస్టు ప్రకారం.. 'నాలుగు నెలల కుమార్తెతో సహా కుటుంబంతో కలిసి స్పైస్‌జెట్ విమానంలో ప్రయాణించేందుకు దిల్లీ ఎయిర్‌పోర్టుకు వచ్చాం. సిబ్బంది ఉపయోగించే సెక్యూరిటీ చెక్-ఇన్ లైన్‌లో వెళ్లాలని నాకు అక్కడున్నవారు సూచించారు. ఈ క్రమంలో తాము ఉన్న క్యూలోకి కొందరు మధ్యలో దూరిపోవడంతో.. వారిని ప్రశ్నించాను. ఎయిరిండియా ఎక్స్‌ప్రెస్ పైలట్ వీరేందర్ కూడా అలాగే చేయడంతో.. అతడిని కూడా ప్రశ్నించా. ఈ క్రమంలో అతడు నాపై దుర్భాషలాడాడు. అనంతరం మా మధ్య వాగ్వాదం జరిగింది. సంయమనం కోల్పోయిన పైలట్ నాపై భౌతిక దాడికి పాల్పడ్డాడు' అని ఆరోపించారు. ఈ పోస్టుకు తన ముఖంపై రక్తపు మరకలతో ఉన్న ఫోటోను కూడా అంకిత్ పంచుకున్నారు. పైలట్ చొక్కాపై ఉన్న రక్తపు మరకలు కూడా తనవేనని వెల్లడించాడు. తన ఏడేళ్ల కుమార్తె ఈ ఘటనతో చాలా భయపడిందని తెలిపారు. ఈ సందర్భంగా జరిగిన ఘటన ఇక్కడితో వదిలేసేలా ఓ లేఖ రాయాలంటూ తనపై

మిగతా 2లో

# విశాఖలో వాజ్‌పేయి కాంస్య విగ్రహావిష్కరణ



**విశాఖపట్నం, విశ్వం వాయిస్ న్యూస్ :** భారత మాజీ ప్రధాని, దివంగత అటల్ బిహారీ వాజ్‌పేయీ కాంస్య విగ్రహాన్ని కేంద్ర మంత్రి బండి సంజయ్ విశాఖపట్నంలో ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో ఏపీ భాజపా అధ్యక్షుడు పీవీఎన్ మాధవ్, మంత్రి సత్యకుమార్ యాదవ్, పలువురు ఎమ్మెల్యేలు పాల్గొన్నారు. ఈ సందర్భంగా బైక్ ర్యాలీ నిర్వహించారు.

# ప్రజల దాహార్తి తీర్చడమే ప్రధాన లక్ష్యం...

**జల్ జీవన్ మిషన్‌తో గ్రామాలకు సురక్షిత తాగునీరు - అమరజీవి జలధారకు కూటమి ప్రభుత్వం శ్రీకారం.**

**డిప్యూటీ పీఎం పవన్ కళ్యాణ్‌కు అభినందనలు**






**అమరావతి, విశ్వం వాయిస్ న్యూస్ :** ప్రజల దాహార్తి తీర్చడమో ప్రధాన లక్ష్యంగా.. ప్రజలందరికీ రోజుకు కనీసం 55 లీటర్ల సురక్షిత తాగునీరు అందించాలనే లక్ష్యంతో కేంద్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన జల్ జీవన్ మిషన్‌ను రాష్ట్రంలో పూర్తిస్థాయిలో సద్వినియోగం చేసుకుంటున్నామని ఆంధ్రప్రదేశ్ డిప్యూటీ సీఎం కార్యాలయం తెలిపింది. ప్రధాని నరేంద్రమోదీ నాయకత్వంలోని ఎన్డీఏ ప్రభుత్వం తీసుకువచ్చిన ఈ పథకాన్ని,ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు సారథ్యంలోని కూటమి ప్రభుత్వం ద్వారా గ్రామీణ నీటి సరఫరా శాఖ సమర్థంగా అమలు చేస్తోందని పేర్కొంది. ఉభయ గోదావరి జిల్లాల ప్రజల దాహార్తి తీర్చే లక్ష్యంతో ప్రారంభించిన "అమరజీవి జలధార" ప్రాజెక్ట్ రాష్ట్రానికి కీలకమైన ముందడుగుగా

మిగతా 2లో

### అమెరికాను వీడి

# బయటకు వెళ్లొద్దు...

**ఉద్యోగులకు గూగుల్ సూచన**




**విశ్వం వాయిస్ న్యూస్ :** అమెరికా తీసుకొచ్చిన కొత్త సోషల్ మీడియా వెట్టింగ్ పాలసీ కారణంగా చాలామంది దరఖాస్తుదారుల వీసా అపాయింట్‌మెంట్లు 2026 అక్టోబరు నెలాఖరుకు వాయిదా పడినట్లు వార్తలు వచ్చిన సంగతి తెలిసిందే. ఈ నేపథ్యంలో ప్రముఖ టెక్ కంపెనీ గూగుల్ కొందరు ఉద్యోగులను హెచ్చరించింది. అమెరికాను వీడి బయటకువెళ్లొద్దని అడ్వైజరీ జారీ చేసింది. ఈ మేరకు ఆంగ్ల మీడియా కథనం పేర్కొంది. అమెరికాకు తిరిగి రావడానికి వీసా

మిగతా 2లో

(మొదటిపేజీ తరువాయి)

# అభివృద్ధి యజ్ఞానికి రాక్షసుల్లా అడ్డుపడుతున్నారు















సర్క్యులర్ ఎకానమీ కార్యకలాపాలు...ఇవన్నీ స్థానికంగా ఉపాధి కల్పించేవే. ఆంధ్రప్రదేశ్ సర్క్యులర్ ఎకానమీ, వ్యర్థాల రీసైక్లింగ్ పాలసీ 2025ను తీసుకువచ్చాం. పొడి, తడి చెత్తను వేరు చేయడంపై చాలామందిలో అవగాహన వచ్చిందని పలువురు పారిశుధ్య కార్మికులు స్వయంగా నాకు చెప్పారు. వ్యర్థాలను వనరుగా, సంపదగా మారుస్తూ సర్క్యులర్ ఎకానమీకి అసలైన అర్థాన్నిచ్చాం. స్వచ్ఛాంధ్ర ఉద్యమంలో పారిశుధ్య కార్మికులే నిజమైన సైనికులు. అందుకే వారి గౌరవం పెరిగేలా, వారి ఆరోగ్యానికి భద్రత కల్పించేలా చర్యలు తీసుకున్నాం. స్వచ్ఛాంధ్రతోనే స్వర్ణాంధ్ర సాకారం అవుతుంది. ఈ కార్యక్రమంలో అత్యుత్తమ సేవలు అందించిన వారికి 21 విభాగాల్లో 69 రాష్ట్ర స్థాయి, 1,257జిల్లా స్థాయి స్వచ్ఛాంధ్ర అవార్డులు ఇచ్చామని ముఖ్యమంత్రి తెలిపారు.

అభివృద్ధికి రాక్షసుల్లా అడ్డంకులు

ఓవైపు అభివృద్ధి మరోవైపు సంక్షేమంతో రాష్ట్రాన్ని ముందుకు తీసుకెళ్తుంటే కొందరు రాక్షసులు వివిధ రూపాల్లో అభివృద్ధి యజ్ఞాన్ని అడ్డుకుంటున్నారు. ఐటీ కంపెనీలకు భూములు ఇస్తే కేసులు వేస్తున్నారు. కానిస్టేబుళ్ల నియామకాలపైనా కోర్టులకు పోతున్నారు. పీపీపీలో మెడికల్ కాలేజీలు కడుతుంటే ప్రైవేటు పరమని అసత్యాలు ప్రచారం చేస్తున్నారు. యోగా మన భారతీయ సంపద. యోగాకు ప్రధాని మోదీ ప్రపంచవ్యాప్తంగా గుర్తింపు తెచ్చారు. ప్రపంచ గుర్తించేలా, వైజాగ్ పేరు మారుమోగేలా యోగా డే నిర్వహిస్తే దానిపైనా తప్పుడు ఆరోపణలతో విష ప్రచారం చేస్తున్నారు. విశాఖను గంజాయి, డ్రగ్స్ కేంద్రంగా వారు చేస్తే ఏఐ, డేటా సెంటర్, యోగా క్యాపిటల్ గా మేము తయారు చేసాం. గంజాయి వనాలుగా మార్చిన ప్రాంతాన్ని అరకు వనంగా మార్చాం. కూటమి పాలనలో దందాలు లేవు. గత పాలకులు రుషికొండ ప్యాలెస్ కు గుండు కొట్టించారు. రూ. 500 కోట్ల ప్రజాధనం వృథా చేశారు. సర్వే రాళ్లపై రూ.700 కోట్లు ఖర్చు చేశారు. ఎవరెన్ని అడ్డంకులు సృష్టించినా లక్ష్య సాధనలో వెనక్కు తగ్గేది లేదని సీఎం చంద్రబాబు స్పష్టం చేశారు.

ప్లాస్టిక్ రహిత రాష్ట్రంగా ఏపీ

'గత పాలకులు చెత్తపై పన్ను వేయడమే కాకుండా 86 లక్షల మెట్రిక్ టన్నుల చెత్తను మనకు వారసత్వంగా ఇచ్చారు. కూటమి ప్రభుత్వం వచ్చాక చెత్త మొత్తం తొలగించాం. 2026, జూన్ నాటికి ప్లాస్టిక్ రహిత ఏపీ చేయడమే లక్ష్యంగా పనిచేస్తున్నాం. వేస్ట్ టు ఎనర్జీ ప్లాంట్లు, రీసైక్లింగ్ యూనిట్లు, కంపోస్ట్ తయారీతో ఏ రోజు చెత్తను ఆరోజు ప్రాసెస్ చేస్తున్నాం. జనవరి 26 నాటికి రాష్ట్రంలో రోడ్డుపై చెత్త అనేది కనపడకూడదు. ఫిబ్రవరి 15 నాటికి గ్రామీణ, పట్టణ ప్రాంతాల్లో ప్రతి ఇంటి దగ్గర చెత్త సేకరించేలా ఏర్పాట్లు చేస్తాం. అక్టోబర్ 26 నాటికి పొడి,తడి చెత్త వేరు చేయడం 100 శాతం పూర్తి కావాలి. గ్రామాల్లో 10 లక్షల ఇళ్లలో కంపోస్ట్ తయారుచేయాలని లక్ష్యంగా పెట్టుకున్నాం. ఇంటి వ్యర్థాలను కంపోస్ట్ గా తయారు చేసుకొని కూరగాయలు పండించుకోవచ్చు. వీలైనంత వరకూ కిచెన్ గార్డెన్లు ఏర్పాటు చేసుకోవాలి. వచ్చే ఏడాది అక్టోబర్ 2 తర్వాత ఎక్కడా ప్లాస్టిక్ కనపడకూడదు. ప్రస్తుతం మన రాష్ట్రంలో 25 ప్రాంతాల్లో స్వచ్ఛ రథాలు ఉన్నాయి. త్వరలో మరో 100 ప్రారంభిస్తాం. ప్రతీ ఉమ్మడి జిల్లాకు 6 నుంచి 8 చొప్పున స్వచ్ఛ రథాలు కేటాయిస్తాం. స్వచ్ఛ రథాలు ఏర్పాటు చేశాక గ్రామాల్లో స్పష్టమైన మార్పు కనిపిస్తోంది. ఇంట్లో చెత్త తీసి రోడ్డుపై వేసే అలవాట్లు మానుకోవాలి. అందరిలో సామాజిక స్పృహ రావాలి' అని సీఎం చంద్రబాబు అన్నారు.

పరిశ్రమల హబ్‌గా అనకాపల్లి

గత పాలకులు రాష్ట్రాన్ని సర్వనాశనం చేశారు. ఆర్థికంగా దెబ్బతీశారు. ఎన్ని ఇబ్బందులు ఉన్నా సూపర్ సిక్స్ అమలు చేశాం. ప్రధాని మోదీ, మిత్రులు పవన్ కల్యాణ్ సహకారంతో రాష్ట్రాన్ని అన్ని రంగాల్లో ముందుకు తీసుకెళ్తున్నాం. ప్రజలకు ప్రభుత్వ సేవలు వేగంగా అందేలా చర్యలు తీసుకుంటున్నాం. నాతో సహా నేతలు, కలెక్టర్లు, ఎస్పీలు సహా గ్రామస్థాయి అధికారి వరకు ఎలా పని చేస్తున్నారో ఎప్పటికప్పుడు సమీక్షిస్తున్నాను. అనకాపల్లి జిల్లాను పరిశ్రమల హబ్‌గా తీర్చిదిద్దుతున్నాం. ఇప్పటికే పరిశ్రమల కోసం రాంబిల్లి, పూడి, నక్కపల్లి, వల్లూరు, మాకవరపాలెంలో 24,843 ఎకరాలు అభివృద్ధి చేస్తున్నాం. కోడూరు, పరవాడ, అచ్యుతాపురంలో ఎంఎస్ఎంఈ పార్కులు తెస్తున్నాం. జిల్లాలో తొలి ప్రైవేట్ ఇండస్ట్రియల్ పార్క్ నక్కపల్లిలో 93 ఎకరాల విస్తీర్ణంలో ఏర్పాటు అవుతోంది. మహిళల కోసం ఇండస్ట్రియల్ పార్క్ ఏర్పాటు కోసం %రూాజూూా%కు 32 ఎకరాలు కేటాయించాం. జిల్లాలో 46 భారీ పరిశ్రమలు నిర్మాణ దశలో ఉన్నాయి. దేశంలోనే రెండో అతిపెద్ద బెల్లం మార్కెట్ ఇక్కడ ఉంది. అనకాపల్లి బెల్లాన్ని కూడా ప్రమోట్ చేస్తాం. ఉత్తరాంధ్రలో అన్ని ఇరిగేషన్ ప్రాజెక్టులు పూర్తిచేస్తాం. ఇటీవల ఢిల్లీ పర్యటనలో ఉత్తరాంధ్ర అభివృద్ధికి పూర్వోదయ కింద కేంద్రాన్ని నిధులు కోరాము. అరకు కాఫీకి ప్రపంచ గుర్తింపు తెచ్చాం. కేజీ అరకు రూ.10,000కు కొనుగోలు చేశారంటే ఎంత డిమాండ్ ఉందో అర్థం చేసుకోవచ్చని సీఎం అన్నారు.

ప్రపంచమంతా విశాఖ వైపు చూస్తోంది

కూటమి ప్రభుత్వం వచ్చాక ప్రపంచమంతా విశాఖ వైపే చూస్తోంది. పోర్టులు, ఎయిర్ పోర్టులు, హైవేలు, అంతర్జాతీయ స్థాయి ప్రాజెక్టులతో ఉత్తరాంధ్ర రూపు రేఖలు మారబోతున్నాయి. ఇటీవల విశాఖలో నిర్వహించిన పెట్టుబడుల సదస్సు ద్వారా రూ.13.26 లక్షల కోట్ల పెట్టుబడులకు సంబంధించి 610 ఎంవోయూలు కుదిరాయి. **SIPB** ద్వారా మరో రూ.8.29 లక్షల కోట్లు పెట్టుబడులకు ఆమోదం తెలిపాం. వీటి ద్వారా మొత్తం 23 లక్షల ఉద్యోగాలు రానున్నాయి. భాగస్వామ్య సదస్సులో అనకాపల్లి జిల్లాకు సంబంధించి 11 ఎంఓయూలు కుదిరాయి. విశాఖకు గూగుల్ వస్తోంది. ఇప్పటికే కాగ్నిజెంట్ వచ్చింది. టిసిఎస్ సహా అనేక ప్రతిష్టాత్మక సంస్థలు ఇక్కడ కార్యకలాపాలు మొదలు పెడుతున్నాయి. ఆర్సెలర్ మిట్టల్ - నిప్పాన్ స్టీల్ లాంటి ప్రపంచ స్థాయి సంస్థ జిల్లాలో పెట్టుబడి పెడుతోంది. రూ.1.85 లక్షల కోట్లతో **NTPC** గ్రీన్ ఎనర్జీ సంస్థ ద్వారా 20 గిగావాట్ల పునరుత్పాదక విద్యుత్ ప్రాజెక్ట్ ఏర్పాటు చేస్తోంది. టూరిజం, టెక్నాలజీ, నాలెడ్జ్ కు విశాఖ కేంద్రం కాబోతోంది. ఇప్పటికే రాష్ట్రాన్ని మూడు రీజియన్లుగా అభివృద్ధి చేసేలా ప్రణాళికలు సిద్ధం చేశామని ముఖ్యమంత్రి తెలిపారు.

# ప్రజల దాహార్తి తీర్చడమే ప్రధాన లక్ష్యం...





అభివర్ణించారు. ఈ ప్రాజెక్టుకు అభినందనలు తెలియజేసిన మిత్రులు, సహచర మంత్రి నారా లోకేష్ కు డిప్యూటీ సీఎం కార్యాలయం హృదయపూర్వక కృతజ్ఞతలు తెలిపింది. అలాగే, ఆంధ్రుల అన్నపూర్ణగా ప్రసిద్ధి చెందిన డొక్కా సీతమ్మను స్మరించుకునేలా మధ్యాహ్న భోజన పథకానికి నామకరణం చేసినందుకు గోదావరి నేల నుంచి ప్రత్యేక ధన్యవాదాలు తెలియజేశారు. ఇంటింటికీ కొళాయి ద్వారా సురక్షిత తాగునీరు అందించే లక్ష్యంతో డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్ "అమరజీవి జలధార" పథకానికి శంకుస్థాపన చేసిన సందర్భంగా శుభాకాంక్షలు తెలియజేశారు. జనాలకు స్వచ్ఛమైన జలాలు అందించేందుకు చేపట్టిన ఈ భగీరథ ప్రయత్నం ఫలిస్తున్నదని పేర్కొన్నారు. కూటమి ప్రభుత్వం ఇచ్చిన హామీల్లో మరోదాన్ని అమలు దిశగా తీసుకువెళ్తూ "అమరజీవి జలధార" పథకానికి శ్రీకారం చుట్టినందుకు డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్‌కు హృదయపూర్వక అభినందనలు తెలిపారు. ఈ ప్రాజెక్ట్ పూర్తయ్యాక గ్రామీణ ప్రాంతాల్లో తాగునీటి సమస్యకు శాశ్వత పరిష్కారం లభిస్తుందని ప్రభుత్వం ఆశాభావం వ్యక్తం చేసింది.ఈ కార్యక్రమంలో రాష్ట్ర సినిమా ఆటోగ్రఫీ మరియు పర్యాటకశాఖ మంత్రి కందుల దుర్గేష్, బూరుగుపల్లి రామకృష్ణ, కూటమి నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

### అమెరికాను వీడి

# బయటకు వెళ్లొద్దు...

స్టాంపింగ్ అవసరమయ్యే ఉద్యోగులు నెలలపాటు ఎదురుచూడాల్సి వస్తుందని గూగుల్ న్యాయనిపుణులు హెచ్చరించారు. ఈ నేపథ్యంలో యూఎస్ వీసాలపై ఉన్న సిబ్బంది అంతర్జాతీయ ప్రయాణాలకు దూరంగా ఉండాలని సూచించారు. ఈమేరకు యాజమాన్యం సిబ్బందికి మెయిల్ పంపింది. డిసెంబరు 15వ తేదీ నుంచి హెచ్1బీ, హెచ్4 వీసా దరఖాస్తుదారులకు సోషల్ వెట్టింగ్‌ను అమెరికా ప్రారంభించిన సంగతి తెలిసిందే. దాంతో వీసా అపాయింట్‌మెంట్లలో జాప్యం ఎదురవుతోంది. ఎఫ్,జే,ఎం వంటి వీసాల పైనా ఈ ప్రభావం ఉంటుందని గూగుల్ నిపుణులు పేర్కొన్నారు. ఇప్పటికే అమెరికా వెలుపల ఉన్నవారి విషయంలో మాత్రం ఎలాంటి సూచనలు చేయలేదు. కాగా.. కొత్త వెట్టింగ్ విధానం వల్ల వీసా ఇంటర్వ్యూలను వచ్చే ఏడాది ఫిబ్రవరి-మార్చికి రీషెడ్యూల్ చేసినట్లు ఇటీవల అమెరికా ఎంబసీ అధికారులు వెల్లడించిన సంగతి తెలిసిందే. అయితే ఈ ప్రక్రియ మరింత ఆలస్యమవుతున్నట్లు తెలుస్తోంది. వీరి ఇంటర్వ్యూ తేదీలను ఇప్పుడు అక్టోబరు నెలకు వాయిదా వేసినట్లు మీడియా కథనాలు పేర్కొన్నాయి. వీసా దరఖాస్తుదారుల సోషల్ మీడియా ఖాతాలను క్షుణ్ణంగా స్క్రీనింగ్ చేసేందుకు అదనపు సమయం పడుతోందని, అందువల్లే ఇంటర్వ్యూలను వాయిదా వేస్తున్నట్లు అమెరికా అధికారులు చెబుతున్నారు. దీంతో దరఖాస్తుదారుల పరిస్థితి గందరగోళంలో పడింది. ఇప్పటికే అమెరికాలో ఉద్యోగాలు సాధించి.. ప్రయాణాల కోసం టికెట్లు బుక్ చేసుకున్నవారు ఇబ్బందులు పడుతున్నారు.

### రాష్ట్రవ్యాప్తంగా

# 21న పల్స్‌పోలియో కార్యక్రమం

సహకరించాలన్నారు.

పోలియో నేపథ్యం...

2014, మార్చినాటికి భారత్ పోలియో రహిత దేశంగా వరల్డ్ హెల్త్ ఆర్గనైజేషన్ ఇప్పటికే ప్రకటించింది. అయితే పాకిస్తాన్, ఆఫ్ఘనిస్తాన్ దేశాల్లో ఇంకా పిల్లలపై వైల్డ్ పోలియో వైరస్ వ్యాప్తి ప్రభావం ఉండొచ్చన్న ఉద్దేశంతో ప్రపంచ వ్యాప్తంగా దీని నిర్మూలనకు కేంద్ర ప్రభుత్వం చర్యలు తీసుకుంటోంది. ఆఫ్ఘనిస్తాన్ నుంచి ఈ వైరస్ అక్టోబర్,2025లో జర్మనీకి వ్యాప్తి చెందింది. ఇక మన రాష్ట్రం విషయానికొస్తే 2008, జులైలో ఉమ్మడి తూర్పు గోదావరి జిల్లాలో చివరి పోలియో కేసు నమోదైంది. భారత్ ను పోలియో రహిత దేశంగా తీర్చిదిద్దేందుకు గాను ఇండియా ఎక్స్‌పెర్ట్ అడ్వయిజరీ గ్రూప్‌చేసిన సిఫారసుల మేరకు 1995 నుంచి నేషనల్ ఇమ్యునైజేషన్ డే((పల్స్ పోలియో దినం) కార్యక్రమాన్ని దేశవ్యాప్తంగా నిర్వహిస్తూ వస్తున్నారు.

**పల్స్ పోలియో రోజున అదనంగా ఒక డోస్**

మామూలుగా జరిగే ఇమ్యునైజేషన్ ప్రోగ్రాంలో భాగంగా 5ఏళ్ల లోపు పిల్లలందరికీ(పుట్టగానే, 6 వారాలకు, 10 వారాలకు, 14 వరాలకు, 16 నెలలకు ) 5 డోస్ ల పోలియో (ఓపీవీ) చుక్కల్ని వేస్తారు. పల్స్ పోలియో రోజున అదనంగా ఒక డోస్ ( 2 చుక్కలు) వేస్తారు. 21న పోలియో దినం సందర్భంగా రాష్ట్రవ్యాప్తంగా బూత్ స్థాయిలో(ఎఎన్ఎం, ఆశా వర్కర్, అంగన్వాడీ వర్కర్, స్టాఫ్ నర్సుల బృందం) పిల్లలకు పోలియో చుక్కల్ని వేస్తారు. ఆరోజు పలు కారణాలవల్ల పోలియో చుక్కలు వేసుకోలేకపోయిన పిల్లలకు తిరిగి ఈనెల 22, 23 తేదీల్లో ఇంటింటికీ వెళ్లి 76,534 బృందాలు పరిశీలిస్తాయి. 1704 మెడికల్ అధికారులు, 39,494 ఇతరులు (ఫార్మసిస్టులు, నర్సింగ్ విద్యార్థులు, ఇతర సిబ్బంది, స్వచ్ఛంద సంస్థల ప్రతినిధులు, ఉపాధ్యాయులు), 4206 మంది పర్యవేక్షకులు నేషనల్ ఇమ్యునైజేషన్ డే కార్యక్రమంలో పాల్గొంటారు.

**22, 23 తేదీల్లో ఇంటింటికీ 76,534 బృందాలు**

పలు ప్రాంతాల్లో తిరిగి పరిశీలించేందుకు గాను మొబైల్ బృందాలను ఏర్పాటు చేశారు. ప్రతి మొబైల్ బృందంలో ఒక మెడికల్ ఆఫీసర్ తో పాటు ఇద్దరు సభ్యులు ఉంటారు. ఈనెల 21 నుండి 23 వరకు మొబైల్ బృందాలు పర్యటిస్తాయి. ఈనెల 22, 23 తేదీల్లో ఇంటింటికి వెళ్లి 5 ఏళ్లలోపు పిల్లలందరినీ పరిశీలించి, వారికి పోలియో చుక్కలు వేస్తారు. ఇంటిలోని పిల్లలందరికీ పోలియో చుక్కలు వేస్తే "P" గుర్తుతోనూ, ఏ చిన్నారైనా మిస్ అయితే "X" గుర్తు వేస్తారు. అన్ని ట్రాన్సిట్ పాయింట్లలో (బస్టాండ్‌లు, రైల్వే స్టేషన్లు, విమానాశ్రయాలు, ప్రధాన ఆస్పత్రులు, మేళాలు, బజార్‌లు మొదలైనవి) ఈనెల 21 నుండి 23 వరకు ట్రాన్సిట్ బృందాలు పర్యటిస్తాయి. గుర్తించిన పలు ప్రాంతాలను (స్లమ్‌లు, సంచార జాతులు, నిర్మాణ స్థలాలు, ఇటుక క్షేత్రాలు, ఇతర వలస ప్రాంతాలు) కవర్ చేయడానికి 1854 మొబైల్ బృందాలు పనిచేస్తాయి. బస్ స్టేషన్లు, రైల్వే స్టేషన్లు, విమానాశ్రయాలు, మేళాలు, బజార్‌లు, పర్యాటక ప్రదేశాలలో 1140 ట్రాన్సిట్ బూత్‌లను ఏర్పాటు చేశారు.

### స్పైస్ జెట్ ప్రయాణికుడిపై

# ఎయిరిండియా ఎక్స్‌ప్రెస్ పైలట్ దాడి

ఒత్తిడి తెచ్చారన్నారు. దీనికి దిల్లీ పోలీసులను ట్యాగ్ చేశారు. ఇక, ఈ ఘటనపై ఎయిరిండియా ఎక్స్‌ప్రెస్ స్పందించింది. పైలట్ విచక్షణారహిత ప్రవర్తనను ఖండిస్తున్నట్లు తెలిపింది. సంబంధిత ఉద్యోగిని తక్షణమే విధుల నుంచి తొలగించినట్లు వెల్లడించింది. ఈ ఘటనపై దర్యాప్తు అనంతరం అతడిపై తగిన చర్యలు తీసుకుంటామని పేర్కొంది. తమ సంస్థ ఉద్యోగులు ఎల్లప్పుడూ బాధ్యతాయుతంగా ఉండేలా చూసేందుకు కట్టుబడి ఉన్నట్లు వెల్లడించింది.

### భారత్‌తో మైత్రికి ప్రాధాన్యమిచ్చే

# వార్షిక రక్షణ బిల్లుకు ట్రంప్ ఆమోదం

భారత్-అమెరికా రక్షణ భాగస్వామ్యాన్ని కొత్త స్థాయికి తీసుకెళ్తుందని విశ్లేషకులు భావిస్తున్నారు. ఈ చట్టం ద్వారా క్వాడ్ కూటమి (భారత్, అమెరికా, జపాన్, ఆస్ట్రేలియా)లో భారత్ నిర్వహించే పాత్రకు మరింత ప్రాధాన్యం లభించనుంది. ఇండో-పసిఫిక్ ప్రాంతంలో స్వేచ్ఛాయుత పరిస్థితులను సాధించుకోవడమే ప్రధాన ఉద్దేశమని బిల్లులో పేర్కొన్నారు. ముఖ్యంగా చైనా నుంచి ఎదురవుతున్న సవాళ్లను అధిగమించేందుకు అమెరికా తన మిత్ర దేశాలతో కలిసి ముందుకు సాగనుంది. బిల్లుకు ఆమోదం తెలిపిన అనంతరం అధ్యక్షుడు ట్రంప్ మాట్లాడుతూ.. బాహ్య, అంతర్గత ముప్పుల నుంచి మాతృభూమిని రక్షించుకోవడమే ఈ చట్టం ప్రధాన లక్ష్యమన్నారు. రక్షణ రంగంలో పారిశ్రామిక పునాదులను బలోపేతం చేయడంతో పాటు, సైనిక సామర్థ్యాన్ని పెంచేందుకు ఇది దోహదపడుతుందని తెలిపారు. భారత్‌తో రక్షణ రంగంలో భాగస్వామ్యాన్ని మరింత ముందుకు తీసుకెళ్లినప్పుడే ఇండో-పసిఫిక్‌లో చైనాపై ఆధిపత్యం సాధ్యమవుతుందని ట్రంప్ వ్యాఖ్యానించారు. భారత్-అమెరికా వ్యూహాత్మక భద్రతా సంభాషణలో అణు బాధ్యత నియమాలపై సంయుక్త సంప్రదింపుల వ్యవస్థను ఏర్పాటు చేయాలని ఈ చట్టం పేర్కొంది.

### చొరబాటుదారులను కాపాడేందుకే

# సర్‌పై టీఎంసీ వ్యతిరేకత : ప్రధాని మోడీ

వర్చువల్‌గా పాల్గొన్న ప్రధాని మోదీ ప్రసంగిస్తూ..ఈ వ్యాఖ్యలు చేశారు. తృణమూల్ నేతలు తనను, భాజపాను ఎంత వ్యతిరేకించినప్పటికీ బెంగాల్ అభివృద్ధిని మాత్రం తాము ఎప్పుడూ ఆపబోమని మోదీ అన్నారు. రాష్ట్రంలో అభివృద్ధి పనులను మమత ప్రభుత్వం అడ్డుకుంటోందని ఆరోపించారు. మమత పాలనలో ఉద్రిక్తతలు, అల్లర్లు, బెదిరింపులతో విసిగిపోయిన ప్రజలు భాజపా వైపు చూస్తున్నారని అన్నారు. బిహార్ ఎన్నికల ఫలితం బెంగాల్ ఎన్నికల్లో తమ విజయానికి బాటలు వేస్తుందన్న ఆశాభావం వ్యక్తంచేశారు.

# విశ్వం వాయిస్

అవినీతిపై- అక్షరసమరం...



కాకినాడ తూర్పు గోదావరి డా బి.ఆర్. అంబేద్కర్ కోనసీమ

ఆదివారం, 21 డిసెంబర్ 2025




www.viswamvoice.com

ఎన్.టి.ఆర్ ట్రస్ట్ ఆధ్వర్యంలో

## ఉచిత మెగా వైద్య సేవలు సద్వినియోగం చేసుకోవాలి



**దేవి పట్నం, విశ్వం వాయిస్ న్యూస్ :** ఈనెల 21వ తేదీ ఆదివారం 9గంటల నుండి నారా భువనేశ్వరి ఆధ్వర్యంలో రంపచోడవరం యూత్ ట్రైనింగ్ సెంటర్ నందు ఎన్టిఆర్ మెమోరియాలు ట్రస్ట్ ఉచిత మెగా వైద్య శిబిరం నిర్వహించబడుతుంది. రంపచోడవరం నియోజకవర్గ ఎమ్మెల్యే మిరియాల శిరీష దేవి భాస్కర్ ఆదేశాల మేరకు నియోజకవర్గంలో ఉన్న ప్రజలు దీర్ఘకాలిక అనారోగ్య సమస్యతో బాధపడుతున్న ప్రతి ఒక్కరు ఈ ఉచిత వైద్య శిభిరానికి విచ్చేయాలని కోరడమైనది. ఉదయం 9:00 గంటల నుండి సాయంత్రం 4 గంటల వరకు జనరల్ మెడిసిన్, కార్డియాలజీ, నెప్రలాజీ, ఆర్థోపెడిక్, యురాయలాజీకి సంబందించి వైద్య సేవలు అందిచడం జరుగుతుంది. ఏజెన్సీ ప్రాంతంలో ఉన్న ప్రతి ఒక్కరు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని ప్రతి కూటమి నాయకులు ఈ సమాచారం ప్రజలోకి వెళ్లే కృషి చేయాలి అని కోరడమైనది.భోజన సదుపాయం కలదు అని మండల అధ్యక్షులు గొల్ల చంటిబాబు తెలిపారు.

## ఏలేశ్వరంలో భగత్ సింగ్, చారు మజుందార్ విగ్రహాల ఆవిష్కరణ



**ఏలేశ్వరం, విశ్వం వాయిస్ న్యూస్ :** కాకినాడ జిల్లా ప్రత్తిపాడు నియోజకవర్గం మండల కేంద్రం ఏలేశ్వరంలోని వినోద్ మిశ్రా నగర్లో షహీద్ భగత్ సింగ్, కామ్రేడ్ చారు మజుందార్ విగ్రహాలను శనివారం ఆవిష్కరించారు. భారతదేశ స్వాతంత్రం కోసం ఉరి కంబాన్ని ముద్దాడిన షహీద్ భగత్ సింగ్, భూమికోసం, భుక్తి కోసం, విముక్తి కోసం అమరుడైన కామ్రేడ్ చారు మజుందార్ విగ్రహాలను మేలుకో ఆంధ్రప్రదేశ్ కో కన్వీనర్ రమేష్ పట్నాయక్, ఏపీ, ఒరిస్సా ఆదివాసి గిరిజన సంఘం అధ్యక్షులు చెండా భూషణం ముఖ్య అతిథులుగా హాజరై ఆవిష్కరించారు. స్థానిక సిపిఐ (ఎంఎల్) వినోద్ మిశ్రా పార్టీ ఆర్గనైజింగ్ కమిటీ కార్యదర్శి కొసిరెడ్డి గణేశ్వరరావు, విప్లవ యువజన కమిటీ సంయుక్త ఆధ్వర్యంలో ప్రజా విరాళాలతో ఈ విగ్రహాలను ఏర్పాటు చేసారు. విగ్రహాల ఆవిష్కరణ సందర్భంగా ముందుగా ఏలేశ్వరం ఆర్టీసీ బస్సు కాంప్లెక్స్ నుండి పలు రకాల గిరిజన సంప్రదాయ, సాంస్కృతిక నృత్య కార్యక్రమాలతో భారీ ర్యాలీగా వినోద్ మిశ్రా నగర్ కి చేరికొని, ఆ మహనీయుల విగ్రహాలను ఆవిష్కరించారు. అనంతరం చారు మజుందార్ భవనంలో మహాసభను నిర్వహించి గిరిజనుల కోసం ఇప్పటి వరకు చేసిన, భవిష్యత్తులో చేయబోయే కార్యక్రమాలు గురించి వివరించారు. గిరిజనుల అభివృద్ధి కోసం పాటు పడుతూ అనేక కార్యక్రమాలు చేస్తున్న కొసిరెడ్డి గణేష్ ని సభా వేదికగా ముఖ్య అతిథులు అభినందించారు. ఈ కార్యక్రమంలో బహుజన పొలిటికల్ సెంటర్ నాయకులు సాదు మాల్యాద్రి, మహిళా సంఘం నాయకురాలు గంటేడి నాగమణి, కందుల కృపా ప్రసాద్, కందుల క్రాంతి కుమార్ పాల్గొన్నారు.

## ఉప ముఖ్యమంత్రిని కలిసిన ఎమ్మెల్యే ఆనందరావు



**అమలాపురం టౌన్, విశ్వం వాయిస్ న్యూస్ :** అమరజీవి జలధార వాటర్ గ్రిడ్ పనుల శంకుస్థాపన కోసం పెరవలి విచ్చేసిన రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ ను అమలాపురం ఎమ్మెల్యే అయితాబత్తుల ఆనందరావు మర్యాదపూర్వకంగా కలిశారు.ఈ సందర్భంగా అమలాపురం నియోజకవర్గానికి సంబంధించిన పలు ముఖ్య అంశాలను ఎమ్మెల్యే ఆనందరావు ఉప ముఖ్యమంత్రి దృష్టికి తీసుకువెళ్లారు. అనంతరం అమరజీవి జలధార వాటర్ గ్రిడ్ శంకుస్థాపన సందర్భంగా నిర్వహించిన బహిరంగ సభలో ఎమ్మెల్యే ఆనందరావు పాల్గొన్నారు.

## పవన్ కళ్యాణ్‌ను కలిసిన ఎమ్మెల్యే బండారు



**కొత్తపేట, విశ్వం వాయిస్ న్యూస్ :** సహచర ఎమ్మెల్యేలతో కలిసి పెరవలి సభలో పాల్గొన్న ఎమ్మెల్యే బండారు సత్యానందరావు తూర్పు గోదావరి జిల్లా నిడదవోలు మండలం పెరవలిలో శనివారం జరిగిన అమరజీవి జలధార శంకుస్థాపన కార్యక్రమానికి విచ్చేసిన ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ పెరవలి హెలిప్యాడ్ వద్ద ఎమ్మెల్యే బండారు సత్యానందరావు కలుసుకున్నారు.అనంతరం ఇంటింటికీ కొళాయి ద్వారా సురక్షితమైన తాగునీరు అందించే లక్ష్యంతో పవన్ కల్యాణ్ 'అమరజీవి జలధార' పథకానికి శంకుస్థాపన నిర్వహించారు. తదనంతరం జరిగిన సభలో మంత్రులు,సహచర ఎమ్మెల్యేలు, ప్రజా ప్రతినిధులతో కల్సి ఎమ్మెల్యే బండారు పాల్గొన్నారు.

## స్వచ్ఛత అనేది ఒకరోజు కార్యక్రమం కాదు : ఆర్డీవో మాధవి



**అమలాపురం, విశ్వం వాయిస్ న్యూస్ :** స్వచ్ఛత అనేది ఒకరోజు కార్యక్రమం కాదని, ప్రతిరోజూ పాటించాల్సిన సామాజిక బాధ్యతని పురజనులు తమ జీవనశైలిలో భాగంగా మార్చుకోవాలని ఆర్డీవో కే. మాధవి పిలుపునిచ్చారు. శనివారం అమలాపురం పురపాలక సంఘ పరిధిలో నిర్వహించిన రాష్ట్ర ప్రభుత్వ ప్రతిష్టాత్మక స్వర్ణాంధ్ర-స్వచ్ఛ ఆంధ్ర పరిశుభ్రత కార్యక్రమాల అనంతరం, స్థానిక గడియార స్తంభం వద్ద ప్రజాప్రతినిధులు, అధికారులతో సమావేశం నిర్వహించారు.ఈ సందర్భంగా ఆర్డీవో మాట్లాడుతూ ప్రతి పౌరుడు తన ఇంటి పరిసరాలను శుభ్రంగా ఉంచడం ద్వారా స్వర్ణాంధ్ర లక్ష్య సాధనలో భాగస్వామి కావాలని తెలిపారు. ఆరోగ్యవంతమైన ప్రజలే లక్ష్యంగా పట్టణంలోని ప్రధాన రహదారులు, కాలనీలు, ప్రభుత్వ కార్యాలయాలు, పాఠశాలలు, ఆసుపత్రులు, ప్రజా ప్రదేశాల్లో శుభ్రత కార్యక్రమాలు నిర్వహించారు. ప్లాస్టిక్ వ్యర్థాల తొలగింపు, చెత్త వేర్పాటు, తడి-పొడి వ్యర్థాల నిర్వహణపై ప్రజలకు అవగాహన కల్పించారు.మున్సిపల్ కమిషనర్ వి.నిర్మల్ కుమార్ మాట్లాడుతూ, స్వర్ణాంధ్ర-స్వచ్ఛ ఆంధ్ర అనేది రాష్ట్రాన్ని పరిశుభ్రంగా, పచ్చదనంతో ఆరోగ్యవంతంగా తీర్చిదిద్దే గొప్ప సంకల్పమన్నారు. వీధులు, పట్టణాలను చెత్త రహితంగా మార్చడం, సింగిల్ యూజ్ ప్లాస్టిక్ వినియోగాన్ని తగ్గించడం, విరివిగా మొక్కలు నాటడం ద్వారా పర్యావరణ సమతుల్యతను కాపాడవచ్చని తెలిపారు. పరిశుభ్రమైన పరిసరాలతో అంటువ్యాధులను అరికట్టి ప్రజల ఆరోగ్యాన్ని మెరుగుపరచవచ్చున్నారు. చెత్తను రోడ్లపై వేయకుండా తడి చెత్త, పొడి చెత్తగా విడదీసి మున్సిపల్ వాహనాలకు అందించాలని సూచించారు.స్వచ్ఛతే సేవ పరిశుభ్రతే దైవం" నినాదంతో స్వచ్ఛ్ ఆంధ్ర ప్రతిజ్ఞ చేయించారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ సిబ్బంది, స్థానిక ప్రజాప్రతినిధులు, పట్టణ ప్రజలు పాల్గొన్నారు.

## మలబార్ గోల్డ్ అండ్ డైమండ్స్ షోరూమ్‌లో బ్రైడ్స్ ఆఫ్ ఇండియా కలెక్షన్స్



### వజ్రాభారణాలు ప్రత్యేక ప్రదర్శన

**అమలాపురం టౌన్, విశ్వం వాయిస్ న్యూస్ :** ప్రముఖ వజ్రభరణాల విక్రయ సంస్థ మలబార్ గోల్డ్ అండ్ డైమండ్స్ అమలాపురం షోరూమ్ లో బ్రైడ్స్ ఆఫ్ ఇండియా కలెక్షన్స్ ను కస్టమర్లు, మేనేజ్మెంట్ చే గ్రాండ్ గా లాంచ్ చేయబడింది నవవధువులు అమితంగా బ్రైడ్స్ ఆఫ్ ఇండియా కలెక్షన్స్ డిసెంబర్ 20వ తారీకు నుండి జనవరి 18 2026 వరకు నిర్వహిస్తున్నామని సంస్థ ప్రతినిధులు తెలిపారు, ఈ ప్రదర్శన సందర్భంగా కస్టమర్ల కోసం అన్ని బంగారు, రత్నాల ఆభరణాల తరుగు చార్జీలపై 30% వరకు, వజ్రాల విలువపై 30% వరకు తగ్గింపు ఆఫర్లు జనవరి 18 2026 వరకు చెల్లుబాటు అవుతుందని అన్నారు, ఈ అవకాశాన్ని వినియోగించుకోవాలని కస్టమర్లను కోరారు.

# కొత్తూరు పంచాయతీ ఏర్పాటుకు సుముఖత...?!



**శంఖవరం, విశ్వం వాయిస్ న్యూస్ :** కాకినాడ జిల్లా ప్రత్తిపాడు నియోజకవర్గం శంఖవరం మండలం కొంతంగి కొత్తూరు పంచాయతీలో శివారు గ్రామంగా ఉన్న కొత్తూరును ప్రత్యేక పంచాయతీగా ఏర్పాటు చేసేందుకు ప్రభుత్వం నుంచి సన్నాహాలు మొదలు అయ్యాయి. 2011 భారత జనగణన గణాంకాల ప్రకారం కొంతంగి కొత్తూరు పంచాయతీ 794 ఇళ్లతో, 3,125 జనాభాతో 1,234 హెక్టార్లలో విస్తరించి ఉంది. గ్రామంలో మగవారి సంఖ్య 1581, ఆడవారి సంఖ్య 1544. షెడ్యూల్డ్ కులాల సంఖ్య 353 కాగా షెడ్యూల్డ్ తెగల సంఖ్య 68 గా ఉంది. ఈ నేపథ్యంలో రాష్ట్రంలో గ్రామ పంచాయతీల ఏర్పాటు, పంచాయతీల విభజన, పునర్వ్యవస్థీకరణకు ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం పంచాయతీ రాజ్, గ్రామీణ అభివృద్ధి శాఖ కమిషనర్ కార్యాలయం 27.11.2025 న వెలువరించిన ఉత్తర్వుల సంఖ్య 97 ప్రకారం కొత్తూరు పంచాయతీ ఏర్పాటుకు ప్రజాభిప్రాయ సేకరణకు కొంతంగి కొత్తూరు గ్రామ పంచాయతీ కార్యాలయంలో గ్రామ సభను శనివారం నిర్వహించారు. ఉపసర్పంచ్ మరిపిరెడ్డి శివలక్ష్మి అధ్యక్షతన జరిగిన ఈ సమావేశానికి కొంతంగి నుంచి సుమారు 60 మంది, ప్రత్యేక పంచాయతీ కావాలని కోరుతున్న కొత్తూరు నుంచి సుమారు 40 మంది సభ్యులు హాజరు అయ్యారు. పంచాయితీ కార్యదర్శి సుధాకర్ మాట్లాడుతూ ... 600 మంది జనాభా ఉన్న గ్రామాలను కొత్త పంచాయితీలుగా ఏర్పాటు చేసేందుకు ప్రజాభిప్రాయ సేకరణ గ్రామ సభలను నిర్వహించమని ప్రభుత్వం నుండి ఉత్తర్వులు వెలువడ్డాయని తెలిపారు. కొంతంగి పంచాయతీ నుండి కొత్తూరు గ్రామం కొత్త పంచాయతీగా ఏర్పాటు కాబోతున్నదని, గ్రామస్తులు తమ అభిప్రాయాలను తెలపాలని కోరారు. కొత్తూరును కొత్త పంచాయతీగా ఏర్పాటు చేసేందుకు రెండు గ్రామాల ప్రజలూ ఏకాభిప్రాయ అంగీకారాన్ని తెలిపారు. ఐతే కొంతంగికి వచ్చే ఆదాయం నుంచి కొత్తూరుకు వాటా ఇవ్వాలని కొత్తూరు వాసులు మెలిక పెట్టారు. ఈ అంశం సమంజసం కాదు. ఇప్పట్లో తేలేదీ కాదు. కొంతంగి ఆదాయాన్ని కొత్తూరుకు పంచేందుకు కొంతంగి వాసులు తీవ్ర అభ్యంతరాన్ని వ్యక్తం చేశారు. దీంతో అవగాహనా లోపంతో ఏవిధమైన ఓటింగు, తీర్మానం లేకుండానే కేవలం అభిప్రాయాలను వ్యక్తం చేయడంతోనే సరిపుచ్చి రెండు గ్రామాల ప్రజలూ గ్రామ సభ నుంచి స్వతంత్రంగా నిష్క్రమించారు. ప్రభుత్వ ఉత్తర్వుల ప్రకారం సోమవారం లోపున రెవిన్యూ / ఆదాయం ప్రస్తావన లేకుండా కేవలం కొత్తూరు పంచాయతీ ఏర్పాటు అంశంపైనే గ్రామ సభలో అభిప్రాయ సేకరణకు ఓటింగును నిర్వహించి, తీర్మానం చేయించాల్సి ఉంది. గ్రామ పంచాయతీ నుంచి విడివడి కొత్త పంచాయతీ ఏర్పాటుకు ప్రభుత్వ గెజిట్ నోటిఫికేషన్ విడుదలైన తర్వాత ఏవిధమైన న్యాయపరమైన వ్యాజ్యాలూ నమోదు కాకపోతే అప్పుడు మాత్రమే రెవిన్యూ ప్రాంతాలు, ఆదాయాల విభజన, మిగతా అన్ని అంశాలపై దృష్టి సారించాల్సి ఉంటుందని ఇప్పటి వరకూ ఏ రాజకీయ పక్షాలూ కూడా పంచాయతీ ప్రజలకు అవగాహన కల్పించక పోవడం విశేషం. అంటే కొత్తూరు పంచాయతీ ఏర్పాటుకు ఏ పార్టీ మద్దతు ఎంత ఉందో చెప్పకనే తెలుస్తోంది. ఏతా వాతా విషయం సోమవారం నాటికి కొలిక్కి వచ్చే అవకాశం ఉంది. ప్రజామోదం కోసం సోమవారం మరో మారు గ్రామ సభను నిర్వహిస్తామని పంచాయతీ కార్యదర్శి గాడ సుధాకర్ "విశ్వం వాయిస్" దినపత్రిక విలేకరి జక్కల నాగసత్యనారాయణకు వివరణ ఇచ్చారు.

ఉపాధి హామీ చట్టాన్ని రద్దుచేసి

## ఆ స్థానంలో జి రాంజీ పేరుతో తెచ్చిన కొత్త చట్టాన్ని రద్దు చేయాలి



**కాకినాడ సిటీ, విశ్వం వాయిస్ న్యూస్ :** కేంద్రంలోని నరేంద్ర మోడీ ప్రభుత్వం దేశవ్యాప్తంగా కోట్లాది మందికి అన్నం పెడుతున్న మహాత్మ గాంధీ జాతీయ గ్రామీణ ఉపాధి హామీ చట్టాన్ని రద్దుచేసి దాని స్థానంలో జవసత్వాలు లేని జి రాం జీ బిల్లును తేవడం దుర్మార్గమని దీనిని వెంటనే రద్దుచేసి పాత చట్టాన్ని పునరుద్ధరించాలని ఆంధ్రప్రదేశ్ వ్యవసాయ కార్మిక సంఘం, ఆంధ్రప్రదేశ్ కౌలు రైతుల సంఘం, ఆంధ్రప్రదేశ్ రైతు సంఘం, సిఐటియు సంఘాల నాయకులు డిమాండ్ చేసారు. ఈ సంఘాల ఆధ్వర్యంలో శనివారం కాకినాడ కలెక్టరేట్ వద్ద ధర్నా జరిగింది. ఈ సందర్భంగా సంఘం నాయకులు మాట్లాడుతూ 2005లో కేంద్రంలో యూపీఏ ప్రభుత్వం హయాంలో వామపక్షాల కృషి ఫలితంగా వచ్చిన మహాత్మా గాంధీ జాతీయ గ్రామీణ ఉపాధి హామీ చట్టం ఈ దేశంలో పేదరిక నిర్మూలనకు, గ్రామాల అభివృద్ధికి, వ్యవసాయ అభివృద్ధికి ఎంతో ఉపయోగపడిందని, కానీ 2014లో కేంద్రంలో బీజేపీ ప్రభుత్వం అధికారం వచ్చినప్పుడు నుంచి ఈ చట్టానికి తూట్లు పొడుస్తూ చట్టం స్ఫూర్తిని దెబ్బతీస్తూ వచ్చిందని చెప్పారు. నేడు మాత్మ గాంధీ పేరు తొలగించి చట్టంలో ఉన్న కీలక అంశాలను మార్చివేసిందనన్నారు. ఈ కొత్త చట్టం అమలులోకి వస్తే ఇక ఆంధ్రప్రదేశ్లో ఉపాధి పనులు అనేవి జరగడం అసాధ్యమని దీనికి కారణం ఇప్పటి వరకు ఈ పథకంలో కేంద్రం 90% నిధులు ఇచ్చేదని రాష్ట్ర ప్రభుత్వం కేవలం 10 శాతం మాత్రమే సమకూర్చేదని కానీ కొత్త చట్టంలో 60 శాతం నిధులు మాత్రమే కేంద్రం భరించి మిగిలిన 40% నిధులను రాష్ట్రాల భరించాలని చెప్పిందన్నారు. ఇప్పటికే ఆంధ్ర రాష్ట్రం అనేక ఆర్థిక ఇబ్బందులతో సతమతమవుతున్నదని 40 శాతం నిధులు సమకూర్చే పరిస్థితిలో లేదని కావున ఈ నిబంధనలను తొలగించాలని సంఘం నాయకులు డిమాండ్ చేశారు. రాష్ట్రానికి ఇంత ద్రోహం చేసే ఈ కొత్త చట్టాన్ని మన రాష్ట్రంలోని అధికార ప్రతిపక్షాలు కూడా సపోర్ట్ చేయడం సిగ్గుచేటని నాయకులు విమర్శించారు. పాత చట్టాన్ని పునరుద్ధరించి, దాన్ని మరింత బలోపేతం చేయాలని, ఉపాధి హామీకి కేంద్ర బడ్జెట్లో నిధులు పెంచి వేతనదారులకు సంవత్సరంలో 200 రోజులు పనులు, రోజుకు 600 రూపాయలు కూలి ఇవ్వాలని వీరు డిమాండ్ చేశారు. ఈ డిమాండ్లు నెరవేరేవరకు ఈ ఉద్యమం కొనసాగుతుందని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో ఆంధ్రప్రదేశ్ వ్యవసాయ కార్మిక సంఘం కాకినాడ జిల్లా అధ్యక్ష కార్యదర్శులు టేకుమూడి ఈశ్వరరావు, కేఎస్ శ్రీనివాస్ ఆంధ్ర ప్రదేశ్ కౌలు రైతు సంఘం జిల్లా అధ్యక్ష కార్యదర్శులు ఎం రాజశేఖర్, వల్లు రాజబాబు, రైతు సంఘం జిల్లా కార్యదర్శి గుర్రాల అప్పారెడ్డి, సిఐటియు జిల్లా కార్యదర్శి సిహెచ్ రాజకుమార్, వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా నాయకులు కే సింహాచలం, అదృష్టదీపుడు, భూలోకం, కృష్ణ, నారాయణరెడ్డి, త్రిమూర్తులు సిఐటియు నాయకులు పలివెల వీరబాబు, మలకా రమణ, ఎంవి రమణ, టి రాజా, సత్తిరాజు, ప్రజా సంఘాల నాయకులు కృష్ణాజీ, పి రామకృష్ణ, జిత్తుగ శ్రీను తదితరులు పాల్గొన్నారు. అనంతరం డిఆర్ఓ జె వెంకటరావుకు వినతిపత్రం సమర్పించారు.

## వాడపల్లి వెంకన్నను దర్శించుకున్న రెడ్డి సుబ్రహ్మణ్యం అనంత కుమారి దంపతులు



**ఆత్రేయపురం, విశ్వం వాయిస్ న్యూస్ :** కోనసీమ తిరుమలగా ప్రసిద్ధి చెందిన వాడపల్లి శ్రీ వెంకటేశ్వర స్వామి వారిని శాసన మండలి మాజీ డిప్యూటీ చైర్మన్, తెలుగుదేశం పార్టీ పొలిట్ బ్యూరో సభ్యులు శ్రీ రెడ్డి సుబ్రహ్మణ్యం, వారి ధర్మపత్ని శ్రీమతి రెడ్డి అనంత కుమారి (ఏపీ బీసీ కోఆపరేటివ్ ఫైనాన్స్ కార్పొరేషన్ చైర్మన్) ఈ రోజు భక్తిశ్రద్ధలతో దర్శించుకున్నారు. ఆలయానికి విచ్చేసిన ఈ దంపతులకు ఆలయ అధికారులు, సిబ్బంది సాంప్రదాయబద్ధంగా స్వాగతం పలికారు.అనంతరం ఆలయంలో నిర్వహించిన ప్రత్యేక పూజా కార్యక్రమాల్లో పాల్గొని స్వామి వారి కృపకు పాత్రులయ్యారు. ఈ సందర్భంగా ఆలయ అర్చకులు స్వామి వారి ఆశీర్వచనాలు అందజేసి,వేద ఆశీర్వచనం చేశారు. అనంతరం ప్రసాదాలు, శ్రీ వెంకటేశ్వర స్వామి వారి చిత్రపటాన్ని బహూకరించారు. ఈ కార్యక్రమంలో రెడ్డి సుబ్రహ్మణ్యంతో పాటు పలువురు పార్టీ నాయకులు, స్థానిక ప్రజాప్రతినిధులు, పాల్గొన్నారు.

జగన్ కోటి సంతకాలు..

# రుషికొండతో చంద్రబాబు జవాబు!



వైసీపీ హయాంలో మంజూరు చేసిన మెడికల్ కాలేజీలను కూటమి ప్రభుత్వం ప్రైవేటు పరం చేస్తోందని ఆరోపిస్తూఆ పార్టీ కోటి సంతకాల ఉద్యమం మొదలుపెట్టిన విషయం తెలిసిందే.. మెడికల్ కాలేజీలపై అధికార, ప్రతిపక్షాల మధ్య రాజకీయం ఆసక్తికరంగా మారింది. వైసీపీ హయాంలో మంజూరు చేసిన మెడికల్ కాలేజీలను కూటమి ప్రభుత్వం ప్రైవేటు పరం చేస్తోందని ఆరోపిస్తూఆ పార్టీ కోటి సంతకాల ఉద్యమం మొదలుపెట్టిన విషయం తెలిసిందే. ఇప్పటికే ప్రజల నుంచి సంతకాలు సేకరించడం పూర్తయిందని చెబుతున్న వైసీపీ.. ఆ పత్రాలను రాష్ట్ర గవర్నర్ నజీర్ కు గురువారం సమర్పించనుంది. ఇక మరోవైపు వైసీపీ కోటి సంతకాల ఉద్యమంపై అధికార పక్షం తీవ్ర విమర్శలు గుప్పిస్తోంది. వైద్యఆరోగ్యశాఖ మంత్రి సత్యకుమార్ వైసీపీ కోటి సంతకాలను కోడి సంతకాలు అంటూ విమర్శించారు. అదేవిధంగా కూటమి మంత్రులు, ఎమ్మెల్యేలు వైసీపీ కోటి సంతకాల ఉద్యమం ఫ్లాప్ అంటూ ఆరోపిస్తున్నారు. ఈ నేపథ్యంలో ముఖ్యమంత్రి చంద్రబాబు కూడా స్పందించారు. మెడికల్ కాలేజీలను ప్రైవేటుపరం చేయడం లేదని, పీపీపీ విధానంలో అభివృద్ధి చేస్తున్నామని సీఎం చంద్రబాబు వ్యాఖ్యానించారు. ఇదే సమయంలో గతంలో పీపీపీ విధానంలో చేపట్టిన అనేక ప్రాజెక్టులను ఉదహరిస్తున్న చంద్రబాబు.. ప్రతిపక్షం వైసీపీ విమర్శలను తిప్పికొట్టేందుకు రుషికొండ ప్యాలస్ ను ఎత్తిచూపారు. తమ ప్రభుత్వం అమలు చేయనున్న పీపీపీ విధానం వల్లే ప్రజలకు మెరుగైన సేవలు అందే అవకాశం ఉందని చంద్రబాబు తెలిపారు. మెడికల్ కాలేజీలను ప్రైవేటు పరం చేస్తున్నామని వైసీపీ చేస్తున్న విమర్శలు కేవలం రాజకీయంగానే సీఎం చంద్రబాబు కొట్టిపడేశారు. పీపీపీ విధానంలో నిర్మించే మెడికల్ కాలేజీలు ప్రభుత్వ ఆజమాయిషీలోనే పనిచేయనున్నాయని సీఎం వివరిస్తున్నారు. నిబంధనలు అన్నీ ప్రభుత్వమే నిర్దేశిస్తుందని చంద్రబాబు వెల్లడించారు. మాజీ సీఎం జగన్ హయాంలో ప్రజాధనాన్ని వృధా చేశారని సీఎం విమర్శలు గుప్పించారు. గత ప్రభుత్వం ప్రజాధనాన్ని సక్రమంగా వినియోగించి ఉంటే ఇప్పుడు పీపీపీ విధానంలో వెళ్లాల్సిన అవసరం వచ్చేది కాదన్నారు చంద్రబాబు. విశాఖ రుషికొండపై రూ.550 కోట్లతో ప్యాలెస్ నిర్మించారని, ఆ డబ్బుతో రెండు మెడికల్ కాలేజీలు నిర్మించవచ్చని చంద్రబాబు తెలిపారు. ప్రస్తుతం రుషికొండపై ప్యాలెస్ తెల్ల ఏనుగులా మారిందని వ్యాఖ్యానించారు. పీపీపీ విధానంలో నిర్మించే మెడికల్ కాలేజీలలో ప్రజలకు మేలు జరుగుతుందని చంద్రబాబు స్పష్టం చేశారు. ఆయా మెడికల్ కాలేజీలలో 70 శాతం మందికి ఎన్టీఆర్ వైద్య సేవలు అందుతాయని, సీట్ల సంఖ్య కూడా పెరిగిందని తెలిపారు. కేంద్ర ప్రభుత్వం కూడా పీపీపీ విధానంలో ప్రాజెక్టులు చేపడుతోందని గుర్తుచేశారు. విమర్శలకు భయపడాల్సిన అవసరం లేదని, వాస్తవాలు ప్రజలకు తెలియాల్సిన అవసరం ఉందని అన్నారు. ఈ బాధ్యత అధికారులు కూడా తీసుకోవాలని, తమ స్థాయిలో ప్రజలకు స్పష్టంగా వివరిం చాలని చంద్రబాబు దిశానిర్దేశం చేశారు.

# ఎడిటర్ వాయిస్

## ఏపీ బీజేపీ టార్గెట్ అక్కడే !

ఏపీలో బీజేపీ తన బలాన్ని మరింతగా పెంచుకోవాలని చూస్తోంది. దీపం ఉండగానే ఇల్లు చక్కబెట్టుకున్నట్లుగా అధికారం ఉండగానే పార్టీని బలోపేతం చేసుకోవాలి. ఈ విషయంలో గతంలో సంగతి ఎలా ఉన్నా ఇపుడు మాత్రం జాతీయ నాయకత్వం నిర్దేశకత్వంతో బీజేపీ అడుగులు ముందుకు వేస్తోంది. ఏపీలో బీజేపీ 2024 ఎన్నికల్లో ఎనిమిది ఎమ్మెల్యేలను మూడు ఎంపీలను గెలుచుకుంది. ఇక ఒక ఎమ్మెల్సీ పదవితో పాటు కొన్ని నామినేటెడ్ పోస్టులను ఆ పార్టీకి కూటమిలో పొత్తులో భాగంగా టీడీపీ కేటాయించింది. అలాగే రెండు రాజ్యసభ సీట్లు లభించాయి. 2026 లో మరో సీటు కూడా దక్కబోతోంది. అయితే బీజేపీకి లభించిన ఈ విజయాలు కానీ పదవులు కానీ పొత్తు వల్లనే అన్నది వారితో పాటు అందరికీ తెలిసిందే.

ఓటు షేర్ చూస్తే :

బీజేపీ 2014 లో టీడీపీతో కలసి నాలుగు ఎంపీ నాలుగు ఎమ్మెల్యే సీట్లను గెలుచుకుంది. కానీ 2019 లో ఒంటరిగా పోటీ చేసే సరికి ఓటు షేర్ ఒక్క శాతం కంటే పెద్దగా రాలేదు. 2024లో అదే పరిస్థితి ఉంటుందని భావించడం వల్లనే పొత్తులకు దిగింది అని చెబుతారు. ఓట్ల షేరింగ్ బాగా జరిగి ఉండడం వల్ల కమలం కలలు పండాయి. ఇంతకీ ఏపీలో బీజేపీకి పట్టున్న ప్రాంతం ఏదీ ఏ జిల్లాలో ఎంత బలం ఉంది అంటే ఈ రోజుకీ ఇదమిద్ధంగా చెప్పలేని పరిస్థితి ఉంది. పట్టణ ప్రాంతంలో కొన్ని వర్గాలలో బీజేపీ పట్ల అభిమానం ఉంది అన్నది మాట. అయితే ఆ ఓట్లు కూడా ఇపుడు ఇతర పార్టీలకు వెళ్తున్నాయా అన్న చర్చ కూడా ఉంది. దాంతో బీజేపీ గతంలో తమ పట్ల అభిమానం ఉన్న వారిని ఆకర్షించడమే కాకుండా ఎంతో కొంత కొత్త ఓటు బ్యాంక్ ని క్రియేట్ చేసుకోవాలని చూస్తోంది.

శతజయంతి సాక్షిగా : ఈ నేపథ్యంలో బీజేపీ సీనియర్ నేత దివంగత ప్రధాని అయిన అటల్ బిహారీ వాజ్ పేయి శత జయంతి వేడుకలను పెద్ద ఎత్తున నిర్వహించడం ద్వారా తటస్థ జనాలను విద్యావంతులను పట్టణ ప్రాంత వాసులను తమ వైపు తిప్పుకోవాలని చూస్తోంది. దీంతో వాజ్ పేయి శత జయంతి పేరిట యాత్ర అనంతపురం నుంచి ప్రారంభం అయింది. ఉత్తరాంధ్రాలో ఈ నెల 20 నుంచి కొనసాగుతోంది. శ్రీకాకుళం నుంచి విజయనగరం విశాఖ దాకా సాగనుంది. అలాగే గోదావరి జిల్లాలు క్రిష్ణా? గుంటూరు లో కూడా ఈ యాత్ర నిర్వహించి 25న అమరావతిలో భారీ బహిరంగ సభ నిరహించడం ద్వారా ముగింపు కార్యక్రమం నిర్వహిస్తారు అని అంటున్నారు.

వాజ్ పేయి ఇమేజ్ తో : వాజ్ పేయి అంటే చాలా మందికి అభిమానం ఉంది. దాంతో ఆయన విగ్రహాలను ఏపీలో ఊరూ వాడా ఏర్పాటు చేయడం ఆయన పాలన గురించి చాటి చెప్పడం పనిలో పనిగా మోడీ పాలన గురించి కూడా వివరించడం ద్వారా బీజేపీ పట్ల జనంలో మద్దతుని పొందేలా ఏపీ నాయకులు ఒక వ్యూహరచన చేశారు. దీనికి కేంద్ర మంత్రులను బీజేపీకి చెందిన ఇతర రాష్ట్రాల ముఖ్యమంత్రులను తీసుకుని వస్తున్నారు. అలాగే పార్టీ జాతీయ నాయకులను కూడా ఏపీకి తీసుకుని వస్తూ బీజేపీ మోడీ నాయకత్వంలో అంతకు ముందు వాజ్ పేయి ఏలుబడిలో ఏమి చేసింది అన్నది వివరించే ప్రయత్నం చేస్తున్నారు.

స్థానిక టార్గెట్ : వచ్చే ఏడాది ఏపీలో జరిగే స్థానిక సంస్థల ఎన్నికలనే టార్గెట్ గా చేసుకుని బీజేపీ తనదైన శైలిలో కార్యాచరణను రూపొందిస్తోంది. ఎక్కువ సీట్లను తాము తీసుకోవడం ద్వారా గ్రౌండ్ లెవెల్ లో బలపడితే అది 2029 ఎన్నికల వేళకు ఉపయోగపడుతుందని అపుడు ఏకంగా 20 సీట్ల దాకా పొత్తులో భాగంగా తీసుకోవాలని చూస్తోంది. అయితే బీజేపీకి మాస్ ఇమేజ్ తో కూడిన నాయకత్వం క్రౌడ్ పుల్లర్ గా ఉండే



లీడర్ షిప్ అవసరం ఉందని అంటున్నారు. ఏపీలో చూస్తే టీడీపీ జనసేన వైసీపీకి ఆ రకమైన లీడర్ షిప్ ఉందని బీజేపీ మాత్రం ఇతర రాష్ట్రాల నుంచి నేతలను తెస్తోంది కానీ తాము దూకుడుగా రాజకీయం చేస్తే మాస్ ఇమేజ్ ని పెంచుకుంటే తప్పకుండా జనాలు చూసే వీలు ఉంటుందని అంటున్నారు. అపుడే వాజ్ పేయి దీవిస్తారు మోడీ బలం కూడా జత కూడుతుందని అంటున్నారు.

ఎడిటర్ : కె.సునీల్‌కుమార్

# ఏపీలో జీరో సూసైడ్స్ లక్ష్యం..

## దేశంలోనే ఫస్ట్ టైం..

అంతటి మనో దౌర్బల్యంతో జనాలు ఉన్నారు. మరీ ముఖ్యంగా యువత సంగతి చూస్తే ఏ చిన్న విషయం అయినా తట్టుకునే పరిస్థితి అయితే అసలు లేదని చెప్పాల్సి ఉంది. మాట్లాడితే చాలు ఆత్మ హత్యలు పెరిగిపోతున్నాయి. అంతటి మనో దౌర్బల్యంతో జనాలు ఉన్నారు. మరీ ముఖ్యంగా యువత సంగతి చూస్తే ఏ చిన్న విషయం అయినా తట్టుకునే పరిస్థితి అయితే అసలు లేదని చెప్పాల్సి ఉంది. వారు అర్థం పర్థం లేని విషయాలతో ఆత్మహత్యలు చేసుకుంటున్నారు. ఇలా ముక్కుపచ్చలారని వారు జీవితం అందాన్ని ఏ మాత్రం ఆస్వాదించని వారు ఆత్మహత్యలు చేసుకుంటూంటే అయ్యో అని చింతించడమే సమాజం వంతు అవుతోంది. అయితే దీనిని చంద్రబాబు నాయకత్వంలోని కూటమి ప్రభుత్వం సీరియస్ గానే తీసుకుంది.

**ఆత్మహత్యలు లేని ఏపీగా :**

ఏపీలో ఆత్మహత్యలు అన్న మాట వినబడకుండా ఏమేమి చేయాలి అన్నది కలెక్టర్ల సదస్సులో ముఖ్యమంత్రి చంద్రబాబు దిశా నిర్దేశం చేశారు. పాఠశాల విద్య ఉన్నత విద్య మానవ వనరులకు నైపుణ్యం ఉపాధి కల్పనపై ప్రజెంటేషన్ సందర్భంగా సీఎం మాట్లాడుతూ మానవ వనరులు ఒక సంపదగా చెప్పారు. వాటిని కాపాడుకోవాలని అలాగే నైపుణ్యాన్ని అభివృద్ధి చేసుకోవాలని సూచించారు. ఈ అంశాలపై ముఖ్యమంత్రి ఏపీలోని అన్ని జిల్లాల కలెక్టర్లకు అలాగే ఉన్నతాధికారులకు మంత్రులకు దిశానిర్దేశం చేశారు.

**అవగాహనతోనే :** ఏపీలో ఆత్మహత్యలు లేకుండా చూడాల్సిన అవసరాన్ని ఆయన నొక్కి చెప్పారు. ఎవరైతే ఆ విధంగా



ఆలోచన చేస్తున్నారో వారికి తగిన విధంగా అవగాహన కల్పించాలని బాబు కోరారు. ఏపీలో జీరో సూసైడ్స్ లక్ష్యంగా పని చేయాలని సూచించారు. అంతే కాదు ఈ విషయంలో రైతులు, విద్యార్థులు, కుటుంబాలకు తగిన కౌన్సిలింగ్ ఇవ్వండని బాబు కోరారు. దాని ఫలితంగా ఏపీలో ఆత్మహత్యలు తగ్గడమే కాకుండా పూర్తిగా లేకుండా పోయే రోజుని తీసుకుని రాగలమని బాబు అన్నారు. నిజంగా ఇది ప్రతీ రాష్ట్రం దేశం కూడా టచ్ చేయాల్సిన అంశం. ఈ విషయంలో చంద్రబాబు వినూత్నమైన ఆలోచనతో ముందుకు సాగుతున్నారని అంటున్నారు. ఆయన ఈ విషయం మీద ఫోకస్ పెట్టడంతో రానున్న రోజులలో మంచి ఫలితాలు వస్తాయని అంటున్నారు. అలాగే మాతా శిశు మరణాల రేటును జీరోకి తీసుకురావాలని అన్నారు.

**పాపులేషన్ మేనేజ్మెంట్ పాలసీ :** ఏపీలో వచ్చే ఉగాదికి పాపులేషన్ మేనేజ్మెంట్ పాలసీ తీసుకువస్తాం తీసుకువస్తామని బాబు చెప్పడం మరో విషయంగా చూడాల్సి ఉంది. రాష్ట్రంలో ప్రతీ కుటుంబానికి సాధికారిత కల్పించేలా సమీకృత అభివృద్ధి లక్ష్యంగా పని చేయాలని బాబు కోరారు. అలాగే జనాభా నిర్వహణ అనేది కూడా మరో అజెండాగా కొనసాగాలని ఆయన చెప్పారు. ఇక మీదట అంతా ఫ్యామిలీ కార్డు ద్వారా ప్రభుత్వ సేవలు ఉంటాయని అన్నారు. అలాగే ఈ ఫ్యామిలీ కార్డు ద్వారానే సంక్షేమ పథకాలు అందేవారి వివరాలను నమోదు చేసే అవకాశం ఉంటుందని చెప్పారు.

**వర్క్ ఫోర్సు పెరగాలి :** ఎక్కడైన పనిచేసే వారు ఉంటేనే అభివృద్ధి సంపద అని ముఖ్యమంత్రి పేర్కొన్నారు. ఆ విధంగా ఏపీలో వర్క్ ఫోర్స్ పెద్ద ఎత్తున పెంచాల్సి ఉందని ఆయన అన్నారు. దాని కోసం ప్రత్యేక శిక్షణ కూడా ఉండాలని చెప్పారు. ఫ్యూచర్ అంతా చూస్తే కనుక నైపుణ్యాభివృద్ధిదే కీలక భూమిక అని బాబు చెప్పుకొచ్చారు. ఇప్పటిదాకా ఉన్న సంప్రదాయ డిగ్రీ కోర్సుల లాగానే స్కిల్ డెవలప్మెంట్ లోనూ డిగ్రీలు కూడా పొందే అవకాశం ఉంటుందని బాబు వివరించారు. అలాగే రానున్న కాలంలో కొత్త రంగాలలో సైతం విస్తృతంగా ఉద్యోగావకాశాలు వస్తాయని అన్నారు. అలా పరిశ్రమలు, టూరిజం, ఐటీ సహా కీలక రంగాలలో ఉపాధి హెచ్చుగా లభిస్తుందని అన్నారు. ఏపీలో చూస్తే ఇప్పటి వరకూ 4.5 లక్షల మందికి ఉద్యోగాలు కల్పించగలిగామని ముఖ్యమంత్రి చెబుతూ అలా ఉద్యోగాలు అందుకున్న వారి పూర్తి వివరాలు అన్నీ డ్యాష్ బోర్డులో పేర్లతో సహా ఉంచాలని అధికారులను ఆదేశించారు.

# అసలు ఛాన్స్ ఉందా..?

తాజాగా మూడు విడతలుగా పంచాయతీ ఎన్నికలు తెలంగాణాలో జరిగాయి. మొత్తం 12,733 పంచాయతీలకు జరిగిన ఈ ఎన్నికల్లో అన్ని పార్టీలు తమకు ఉన్న శక్తి మేరకు గెలుచుకున్నాయి. ఎక్కడా రిగ్గింగ్ వంటి మాటలు వినిపించలేదు, స్వేచ్ఛగానే ఎన్నికలు జరిగాయన్నది రాజకీయ వాతావరణం చూసిన వారికి అర్థం అవుతున్న విషయం. ఈ ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీకి 7010 పంచాయతీలు దక్కితే బీఆర్ఎస్ కి 3502 సర్పంచ్ పదవులు, బీజేపీకి 688 సర్పంచ్ పదవులు దక్కాయి. ఇతరులకు 1505 సర్పంచ్ పదవులు లభించాయి. ఇలా ఎవరి రాజకీయ వాటా వారి రాజకీయ వ్యూహాలు రాజకీయ ప్రదర్శనలను బట్టి లభించింది.



**ప్రజల విశ్వాసం :**

తమ పార్టీకి ప్రజల విశ్వాసం ఉందని కాంగ్రెస్ చెప్పుకుంది. అయితే ఆ పార్టీకి 56 శాతం పైగా సర్పంచులు దక్కాయి. దాంతో పాటు మొత్తం 31 జిల్లాలలో 30 జిల్లాల దాకా తమ ఆధిక్యతను చాటుకుంది. దాంతో ప్రజలు అంతా తమ వైపు ఉన్నారని కూడా కాంగ్రెస్ నేతలు అంటున్నారు. తమ పట్ల తమ పాలన పట్ల ప్రజల ఆదరణకు ఇది నిదర్శనం అని వారు అంటూంటే బీఆర్ఎస్ కూడా తమకు 3502 సర్పంచులు దక్కాయని ఇదే ఊపులో ఎంపీటీసీ జెడ్పీటీసీలను ఎక్కువగా గెలుచుకుంటామని అంటోంది. బీజేపీ చూస్తే 688 తమ మద్దతుదారులకు దక్కినా ఇతరుల దాంట్లో కూడా తమ వారు కొందరు పోటీ చేశారు. దాంతో ఆ సంఖ్యతో కలుపుకుని వేయి దాకా సర్పంచులు తమ ఖాతాలో ఉన్నట్లే అంటున్నారు. మొత్తానికి చూస్తే అంతా హ్యాపీ అన్నట్లుగా సీన్ కనిపిస్తోంది.

ఏపీలో సీన్ వేరే : ఇక వచ్చే ఏడాది అంటే 2026లో ఏపీలో స్థానిక సంస్థల ఎన్నికలు జరగనున్నాయి. మరి తెలంగాణాలో జరిగినట్లుగా ఏపీలో కూడా ఇదే మాదిరిగా సాఫీగా ఎన్నికలు జరుగుతాయా అన్నదే చర్చగా ఉంది. ఎందుకంటే దెబ్బకు దెబ్బ మాటకు మాట పంచ్ కి పంచ్ అన్నట్లుగా ఏపీలో పాలిటిక్స్ నడుస్తూ ఉంటాయి. వైసీపీ హయాంలో 2021లో జరిగిన స్థానిక సంస్థల ఎన్నికల్లో చూస్తే అధికార పార్టీ అన్ని చోట్లా దౌర్జన్యాలు చేసిందని అందుకే తాము అప్పట్లో పోటీ కూడా వద్దు అనుకున్నామని టీడీపీ నేతలు ఇప్పటికీ చెబుతారు. జెడ్పీటీసీ ఎన్నికలను వారు అంతా బహిష్కరించారు కూడా. దాంతో ఇపుడు అదే రూల్ ని కూటమి ఫాలో అవుతుందా లేదా అన్నది చర్చగా ఉంది.

**పులివెందుల చూస్తే :** ఈ మధ్యనే జరిగిన పులివెందుల జెడ్పీటీసీ ఉప ఎన్నికల తీరుని చూస్తే కనుక ఏపీలో లోకల్ బాడీ ఫైట్ ఎలా ఉంటుందో అన్నది అర్థం అవుతుంది అని అంటున్నారు. నిజానికి కూటమి అంటే మూడు పార్టీలు ఉన్నాయి. రాజకీయం అంతా ఏకపక్షం చేయాలని తపన కూడా ఉంది. విపక్షంలో ఒక్క వైసీపీ తప్ప మరో పార్టీ కూడా లేదు. దాంతో కూటమి దూకుడు చేస్తుందని కూడా మాట వినిపిస్తోంది. ఈ నేపథ్యంలో టీడీపీ అనుసరించిన విధానం ప్రకారం వైసీపీ కూడా ఎన్నికలను బహిష్కరిస్తుందా లేక పోటీలో నిలిచి తమ సత్తా చాటుతుందా అన్నది కూడా చర్చగా ఉంది. అయితే తెలంగాణాలో ఎన్ని రకాలుగా నేతల మధ్య మాటల వాడి వేడి ఉన్నా చాలా విషయాలలో రాజకీయాలను సంప్రదాయంగా నిర్వహించడంతో మాత్రం అంతా బాగానే ఉంటున్నారు అని అంటున్నారు. ఏపీలో కూడా ఆ రకమైన పరిస్థితి చూడగలమా అంటే ఇప్పట్లో కష్టమే అని మాట వినిపిస్తోంది.

# బెజవాడలో దారుణం

## తాగేందుకు రూ.10 తగ్గిందని చంపేశాడు

విజయవాడలో దారుణ ఉదంతం చోటు చేసుకుంది. మద్యం తాగేందుకు రూ.10 తగ్గితే.. ఆ డబ్బుల్ని అడిగితే.. ఇవ్వని వ్యక్తిని కత్తితో పొడిచి చంపేసిన ఉదతం వెలుగు చూసింది. నిందితుడ్ని అతడి తల్లి పోలీసులకు పట్టించింది. విన్నంతనే షాక్ కు గురి చేసే ఈ ఉదంతంలోకి వెళితే.. విజయవాడలోని చిట్టి నగర్ ప్రాంతానికి చెందిన 19 ఏళ్ల దుర్గాప్రసాద్ ఎలక్ట్రికల్ పనులు చేస్తుంటాడు. తాజాగా అతను సిగిరెట్ తాగుతున్న విషయాన్ని చూసిన అతడి అన్న దుర్గా ప్రసాద్ ను మందలించాడు. దీంతో.. కోపానికి పోయిన దుర్గాప్రసాద్ మద్యం తాగాడు. మరోసారి తాగేందుకు అతడి వద్ద ఉన్న డబ్బులకు రూ.10 తగ్గింది. దీంతో ఆ డబ్బుల కోసం ఆ ప్రాంతంలో ఉండే 44 ఏళ్ల తాతాజీని రూ.10 ఇవ్వాలని అడిగాడు. అందుకు అతను ససేమిరా అన్నాడు. దీంతో వీరి మధ్య మాటా మాటా పెరిగింది.

ఈ క్రమంలో దుర్గాప్రసాద్ తీరుకు విసిగిన తాతాజీ.. అతడి చెంప మీద కొట్టాడు. దీంతో తాతాజీ మీద కసిని పెంచుకున్న దుర్గా ప్రసాద్.. ఇంటికి వెళ్లి కత్తి తీసుకొని.. నిద్రపోతున్న తాతాజీ ఛాతిలో పొడిచి చంపేశాడు. ఇక.. తాతాజీ విషయానికి వస్తే.. అతను మద్యానికి బానిస కావటంతో కుటుంబ సభ్యులు అతడికి దూరంగా ఉంటున్నారు. దీంతో తాపీ పనులు చేసుకుంటూ బతికేస్తున్నాడు. హత్యకు గురైన తాతాజీని ఎవరు హత్య చేశారన్న విషయాన్ని తేల్చేందుకు సీసీ ఫుటేజ్ ద్వారా దుర్గాప్రసాద్ ను గుర్తించారు. హత్య చేసిన కొడుకును తాజాగా పోలీసులకు సమాచారం ఇచ్చిన అతడి తల్లి.. పోలీసులకు అప్పజెప్పింది. బాధ్యత మరిచిన కొడుకును వెనకేసుకొని రాకుండా.. చట్టవిరుద్ధ చేష్టలకు తగినట్లుగా చట్టప్రకారం శిక్షించేందుకు వీలుగా పోలీసులకు అప్పజెప్పినట్లుగా చెబుతున్నారు.

# డ్రై ఫ్రూట్స్‌ని నానబెట్టి తినాలా, అలానే తినాలా, ఎలా తింటే బెనిఫిట్స్ ఉంటాయంటే..

## హెల్త్ వాయిస్

ఆరోగ్యం కోసం డ్రై ఫ్రూట్స్, సీడ్స్ (గింజలు) తింటున్నారా? అయితే మీరు వాటిని తింటున్న పద్ధతి సరైనదేనా? చాలామందికి తెలియని ఈ సందేహాలను నివృత్తి చేస్తూ.. ప్రముఖ డెర్మటాలజిస్ట్ డాక్టర్ ప్రియాంక రెడ్డి ఓ వీడియో చేశారు. ముఖ్యంగా ఏ డ్రై ఫ్రూట్‌ను ఎప్పుడు, ఎలా తీసుకుంటే వాటిలోని పోషకాలు శరీరానికి పూర్తి స్థాయిలో అందుతాయో ఆమె సవివరంగా తెలిపారు. ఉదాహరణకు బాదంను రాత్రంతా నానబెట్టి, పై తొక్క తీసి ఉదయం ఖాళీ కడుపుతో తింటేనే టాక్సిన్స్ తొలగి, పోషక శోషణ మెరుగు పడుతుందని డాక్టర్ ప్రియాంక స్పష్టం చేశారు. మనం ఆరోగ్యంగా ఉండాలంటే ఆహారంలో డ్రై ఫ్రూట్స్, గింజలు చేర్చుకోవడం చాలా ముఖ్యం. అయితే ఏ డ్రై ఫ్రూట్ ఎలా తినాలనే దానిపై చాలా మందికి అనుమానాలు ఉంటాయి. అందుకోసం సోషల్ మీడియాలో, నెట్టింట వెతికి తమ సమయం వృథా చేసుకుంటారు. అప్పటికీ సరైన సమాధానం దొరక్క.. తమకు నచ్చిన పద్ధతిలోనే తిని పొందాల్సిన శక్తిని పొందరు. అలాంటి వారందరి కోసమే అన్నట్లుడగా.. డెర్మటాలజిస్ట్ డాక్టర్ ప్రియాంక రెడ్డి ఏ డ్రై ఫ్రూట్స్ ఎప్పుడు తినాలి, ఎలా తినాలో చక్కగా వివరించారు. దాని వల్ల అనేక ఉపయోగాలు ఉంటాయని చెబుతున్నారు.

**ఏ డ్రై ఫ్రూట్స్ ఎప్పుడు, ఎలా తీసుకోవాలి?**

**బాదం తినాల్సిన పద్ధతి**

రాత్రంతా నానబెట్టి పై తొక్క తీసి తినాలి. అది ఉదయం ఖాళీ కడుపుతో. ఇలా నానబెట్టి తినడం ద్వారా టాక్సిన్స్ తగ్గి, పోషక శోషణ మెరుగుపడుతుంది. వాల్‌నట్స్‌ని నానబెట్టి తింటే బెనిఫిట్ ఏంటంటే రాత్రంతా నానబెట్టి లేదా లైట్‌గా వేయించి ఉదయం లేదా బ్రంచ్ టైంలో తీసుకోవచ్చు. నానబెట్టడం వల్ల చేదు పోయి.. పోషకాలు ఎక్కువగా అందుతాయి.

జీడిపప్పు సరైన విధంగా తినేందుకు పచ్చిగా లేదా కాస్త పెనంపై వేయించి అది కూడా ఉప్పు లేకుండా వేయించినవి మాత్రమే తీసుకోవాలి. బ్రంచ్ టైంలో లేదా సాయంత్రం తినేయొచ్చు. దీని వల్ల మెగ్నీషియం అధికంగా అందుతుంది. కొవ్వు శాతం ఎక్కువ కాబట్టి మితంగా తినాలి.

**పిస్తా తినడానికో లెక్క**



పొడి గా వేయించి ఉప్పు లేకుండా తీసుకోవాలి. అయితే దీన్ని రోజులో ఎప్పుడైనా తినొచ్చు. ఇది గుండె ఆరోగ్యానికి మంచిది. త్వరగా కడుపు నిండుతుంది.

**బ్రెజిల్ నట్స్ ఎప్పుడు తినాలంటే..**

పచ్చివి రోజుకు 1 లేదా 2 మాత్రమే తినాలి. బ్రేక్‌ఫాస్ట్‌తో లేదా లంచ్‌లో తీసుకోవాలి. దీంట్లో సెలీనియం చాలా ఎక్కువగా ఉంటుంది. కాబట్టి మోతాదు మించకూడదు.

**పెకాన్స్ తినాల్సిన సమయం**

పచ్చిగా లేదా పొడిగా వేయించి తీసుకోవాలి. బ్రంచ్ టైంలో లేదా మధ్యాహ్న సమయంలో తినాలి. ఇందో యాంటీ ఆక్సిడెంట్లు, ఫైబర్‌తో సమృద్ధిగా ఉంటుంది

**హేజెల్ నట్స్ తినాల్సిన పద్ధతి**

వీటిని పొడిగా వేయించి తీసుకోవాలి. స్మూతీస్‌తో లేదా స్నాక్స్‌తో తినడం సులువు. దీని వల్ల మెదడు, గుండె ఆరోగ్యం మెరుగుపరుస్తుంది.

**సీడ్స్ ఎలా తీసుకుంటే మేలు?**

**అవిసె గింజలు**

వీటిని పొడిగా మాత్రమే తినాలి. లేదంటే జీర్ణం కాకుండానే బయటకు వెళ్తాయి. ఉదయం స్మూతీ లేదా పెరుగుతో తీసుకుంటే మరింత మంచిది. దీని వల్ల ఒమేగా-3లు అందుతాయి.

**చియా సీడ్స్**

30 నిమిషాలు లేదా రాత్రంతా నానబెట్టి.. ఉదయం లేదా వ్యాయామానికి ముందు తీసుకోవాలి. ఇది ఫైబర్, హైడ్రేషన్‌కు అదుతేం.

**గుమ్మడి గింజలు**

పొడిగా వేయించి ఉప్పు లేకుండా సాయంత్రం స్నాక్‌గా తినాలి. దీనివల్ల జింక్, మెగ్నీషియం అధికంగా అందుతాయి.

సన్ ఫ్లవర్ సీడ్స్ పచ్చిగా లేదా వేయించి మిడ్-మార్నింగ్‌లో తీసుకోవడం చర్మానికి మంచిది.

నువ్వులు వేయించి లేదా నానబెట్టి భోజనంలో కలుపుకోవాలి. దీనివల్ల పెద్ద ఎత్తున కాల్షియం అందుతుంది.

సబ్జా గింజలు15 నిమిషాలు నీటిలో నానబెట్టి.. భోజనానికి ముందు తీసుకోవడం వల్ల జీర్ణక్రియకు, బరువు తగ్గడానికి ఉపయోగపడుతుంది.

**సరైన ఆహార సమయాలు ఇవే..**

ఉదయం: బాదం, వాల్‌నట్స్, పెకాన్స్, అవిసె గింజలు, చియా సీడ్స్.

మధ్యాహ్నం లేదా సాయంత్రం: జీడిపప్పు, గుమ్మడి గింజలు, సన్ ఫ్లవర్ సీడ్స్.

భోజనానికి ముందు: సబ్జా గింజలు.

పిస్తాను మాత్రం రోజులో ఎప్పుడైనా తినొచ్చు.



### ఎల్ఐసి ఏఓఐ యూనియన్

# 22వ వ్యవస్థాపక దినోత్సవం




**అమలాపురం టౌన్, విశ్వం వాయిస్ న్యూస్ :** ఎల్ఐసి ఏఓఐ యూనియన్ 22వ వ్యవస్థాపక దినోత్సవం సందర్భంగా శనివారం ఎల్ఐసి కార్యాలయం దగ్గర ఏవోఐ యూనియన్ బ్రాంచ్ అధ్యక్షుడు అయినవిల్లి నాగేంద్ర కుమార్ అధ్యక్షతన జండా ఆవిష్కరణ కేక్ కటింగ్ కార్యక్రమం ఘనంగా నిర్వహించారు ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా రాజమండ్రి డివిజన్ అధ్యక్షుడు వీరభద్రరావు విచ్చేసి ఎల్ఐసి 2003 సంవత్సరంలో కేరళలో యూనియన్ ప్రారంభమై దినదినాభివృద్ధి చెంది 22 సంవత్సరాలు పూర్తి అయిన సందర్భంగా 22 ఏళ్లలో సాధించిన విజయాలను యూనియన్ గొప్పతనాన్ని భవిష్యత్తులో చేపట్టిపోయే కార్యక్రమాలను ఆయన క్లుప్తంగా వివరించారు మరో ముఖ్యఅతిథిగా బ్రాంచ్ మేనేజర్ కే.సుధాకర్ రెడ్డి మాట్లాడుతూ 22వ వ్యవస్థాపక దినోత్సవ శుభాకాంక్షలు తెలియజేస్తూ ఎల్ఐసి లో వచ్చిన పెను మార్పులు, ఎల్ఐసి నూతన పథకాలు సాధించిన విజయాలను ప్రత్యేకంగా వివరించారు. ఈ కార్యక్రమంలో బ్రాంచ్ సెక్రటరీ జి.వినాయకరావు, ట్రెజరర్ డి.శివ స్వామి, ఆర్గనైజింగ్ సెక్రటరీ కేత వీరస్వామి, సౌత్ సెంట్రల్ జోన్ ఎగ్జిక్యూటివ్ కౌన్సిల్ మెంబర్ వై.ఆదినారాయణ, స్టేట్ ఎగ్జిక్యూటివ్ మెంబర్ ఎస్ లంకేశ్వరుడు, డివిజన్ ఈసీ మెంబర్ ఎం.దుర్గా శ్రీనివాస్ గౌడ్, అధికారపు బాబ్జి, మద్ద సత్యనారాయణ, కోరుమిల్లి మధు,బొక్క వెంకటేశ్వరావు, మట్టపర్తి ఏసుదాస్, దేంగేటి వెంకటేశ్వరరావు, తదితరులు పాల్గొన్నారు.

# మహిళా విద్యకు ఆద్యురాలు సావిత్రిబాయి పూలే

**కూటమి ప్రభుత్వంలో పలు విద్యాసంస్కరణలు - నూతన గురుకుల పాఠశాల భవనానికి కృషి**
**రాష్ట్ర కార్మిక శాఖ మంత్రి వాసంశెట్టి సుభాష్**





**రామచంద్రపురం, విశ్వం వాయిస్ న్యూస్ :** మహిళా విద్యకు సావిత్రిబాయి పూలే ఆద్య రాలని, ఆమె జీవితం ప్రతి మహిళకు ఆదర్శమని రాష్ట్ర కార్మిక శాఖ మంత్రి వాసంశెట్టి సుభాష్ పేర్కొన్నారు. శనివారం రామచంద్రపురంలోని మహాత్మ జ్యోతిరావు పూలే ఆంధ్రప్రదేశ్ వెనుకబడిన తరగతుల సంక్షేమ గురుకుల బాలికల పాఠశాలలో జరిగిన కార్యక్రమంలో మంత్రి సుభాష్ పాల్గొని మాట్లాడారు. విద్యార్థినులు వ్యక్తిగత పరిశుభ్రత పాటిస్తూ ఆరోగ్యాన్ని పరిరక్షించుకోవాలని మంత్రి సూచించారు. విద్యాశాఖ మంత్రి నారా లోకేష్ విద్యావ్యవస్థలో పెను మార్పులు, సంస్కరణలు తీసుకు వచ్చారని ప్రశంసించారు. గత హాస్టల్ బిల్డింగ్‌లో ఉన్న విద్యార్థినులు అవస్థలు చూసి రామచంద్రపురంలోని ఒక ప్రైవేట్ బిల్డింగు విద్యార్థులను తరలించి సహాయం చేసిన మంత్రి కు విద్యార్థులు, సిబ్బంది ప్రత్యేకంగా కృతజ్ఞతలు తెలిపారు. విద్యార్థులకు చదువుతోపాటు క్రీడలు అవసరమని, వారిలో దాగివున్న కళలను గుర్తించి ప్రోత్సహించాలన్నారు. హాస్టల్‌లో విద్యార్థులకు అందుతున్న సౌకర్యాలపై విద్యార్థులతో మాట్లాడి అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా విద్యార్థినులు కళ్యాణి, మధులత, అనితలు ఆటస్థలం, మరుగుదొడ్లు, హాస్టల్ నూతన భవనం, మున్సిపల్ త్రాగు నీరు అందించాలని కోరారు. స్పందించిన మంత్రి ప్రభుత్వం దృష్టికి సమస్యలు తీసుకెళ్లి పరిష్కారాన్ని కృషి చేస్తానని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ చైర్ పర్సన్ గాదంశెట్టి శ్రీదేవి, పట్టణ టిడిపి అధ్యక్షులు ఉండవెల్లి శివ, ఎంఈఓలు వీర రాఘవరెడ్డి, వాసంశెట్టి నాగేశ్వరి, గొల్లపల్లి కృష్ణ, ప్రిన్సిపల్ జె శైలజ, వైస్ ప్రిన్సిపల్ రేణుకదేవి, కొమరిన వీర్రాజు, కొండపల్లి విశ్వతేజ, గణేష్ శర్మ, శ్రీను, దుర్గాప్రసాద్, విద్యా కమిటీ సభ్యులు ప్రసాద్, బొంతు శ్రీనివాస్, తదితరులు పాల్గొన్నారు. అనంతరం గురుకుల పాఠశాల అభివృద్ధికి హామీ ఇచ్చిన మంత్రి సుభాష్‌ను సిబ్బంది, విద్యార్థుల తల్లిదండ్రులు ఘనంగా సత్కరించారు.

### మందేశ్వర స్వామి వారి దేవస్థానం

# శనివారం ఆదాయం వివరములు



**కొత్తపేట, విశ్వం వాయిస్ న్యూస్ :** డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ కోనసీమ జిల్లా, కొత్తపేట మండలం, మందపల్లి గ్రామంలో వేంచేసియున్న శ్రీ మందేశ్వర స్వామి వారి దేవస్థానం నందు శనివారం ఆదాయం వివరములు

తైలాభిషేకముల వివిధ సేవలు టికెట్ వివరాలు

ముఖమండపం 17 × 700/- =11,900/- ఏకాదశ రుద్రాభిషేకం 221×250/-=55,250/- మహాన్యాస పూర్వక తైలభిషేకం =256 ×175/-= 44,800/- స్వయం హెూమం=4 × 800/- = 3200/-ఆయిల్ పోసుకొని దర్శనం= 161 ×80/- =12,880/-తిలదానం =12 × 50/- =600 కేశఖండన=1× 40/- =40/- మొత్తం = 1,28,670/- మరియు అన్నప్రసాదం విరాళాలుగా రూ.33,954 /- పరోక్షపూజలు ద్వారా 86,600/-మొత్తం వెరసి రూ.2,49,224/- ఆదాయం వచ్చింది. పెనుగొండ వాస్తవ్యులు తాడేపల్లి సుధీర్ శ్రీ స్వామి వారి అన్నదానమునకు రూ. 5116/- విరాళంగా సమర్పించిరని దారపురెడ్డి సురేష్ బాబు సహాయ కమిషనరు, కార్యనిర్వహణాధికారి వారు తెలియజేశారు.

### గ్రామాలన్నీ స్వచ్ఛతతో అలరారినప్పుడే

# స్వచ్ఛ ఆంధ్ర సాధ్యమవుతుంది

**చిన్నారులకు వ్యక్తిగత, సామాజిక పరిశుభ్రతపై అవగాహన కల్పించడానికి ముస్తాబు కార్నర్లు**
**రావులపాలెం మండలం ఈతకోటలో స్వచ్ఛ ఆంధ్ర స్వర్ణాంధ్ర కార్యక్రమంలో పాల్గొన్న ఎమ్మెల్యే బండారు**



**రావులపాలెం, విశ్వం వాయిస్ న్యూస్ :** పర్యావర ణాన్ని కాపాడుకోవడానికి, పరిశుభ్రతను పాటించడానికి, గ్రామాలన్నీ స్వచ్ఛగా తయారు కావడానికి, ప్రజారోగ్యం కాపాడడానికి, భావితరాల భవిష్యత్తు కోసం స్వర్ణాంధ్ర స్వచ్ఛఆంధ్ర కార్యక్రమం ప్రతినెల మూడో శనివారం జరుపుకుంటున్నామని కొత్తపేట ఎమ్మెల్యే బండారు అన్నారు. రావులపాలెం మండలం ఈతకోట గ్రామంలో స్వచ్ఛ ఆంధ్ర, స్వర్ణాంధ్ర కార్యక్రమంలో ఆయన పాల్గొన్నారు. గ్రామంలో పర్యటిస్తూ చెత్తను సేకరించారు. తడి చెత్త, పొడి చెత్త సేకరణ వేరువేరుగా జరుగుతుందా? లేదా అనేది గ్రామస్తులను అడిగి తెలుసుకున్నారు. చెత్తను గ్రామపంచాయతీ అందించిన చెత్త బుట్టల్లోని వేయాలని కాలువల్లో, డ్రైనేజీల్లో వెయ్యరాదని తెలిపారు. ప్రతి గ్రామంలోనూ గ్రామపంచాయతీలు ఇంటింటికి రెండు చెత్త డబ్బాలు అందించాయని, వాటిలోనే చెత్తను వేయాలని వాటిని పంచాయతీ వాళ్ళు అవకాశాన్ని బట్టి రెండు రోజులకు ఒకసారి అయినా సేకరించి తీసుకుని వెళ్తారని డంపింగ్ యార్డ్‌లో వేస్తారని అన్నారు. మన చిన్నతనంలో ప్రతి ఇంటి ముందు ఒక చెత్తకుప్ప ఉండేదని, డ్రెయిన్‌లు ఉండేవి కావని కాలానుగుణంగా రహదారులు డ్రైనేజీలు నిర్మించుకొని అభివృద్ధి చెందామని, వాటిని పరిశుభ్రంగా ఉంచుకుని మరింత ముందుకు వెళ్లాలని తెలిపారు. మన ఇంటిని ఏ విధంగా పరిశుభ్రంగా ఉంచుకుంటామో, గ్రామాల్లో రోడ్లు, డ్రైనేజీలను కూడా అంతే పరిశుభ్రంగా ఉంచడానికి అందరూ పాటుపడాలని పిలుపునిచ్చారు. డ్రైనేజీలో చెత్త, చెదారం వేసేస్తే మురుగునీరు పారక దోమలు, ఈగలు వ్యాపించి మనకే ఇబ్బందులు ఏర్పడతాయన్నారు. పరిసరాలు పరిశుభ్రతగా లేకపోతే దోమలు వ్యాపించి వ్యాధులు ప్రబలుతాయని అన్నారు.నా ఇల్లు శుభ్రంగా ఉంటే చాలు, నాకేమీ కాదు అనుకోకూడదన్నారు. మనం ఒక్కరు శుభ్రంగా ఉంటే సరిపోదని, మనం ఉన్న ప్రాంతమంతా శుభ్రంగా ఉండాలని తెలిపారు. అప్పుడే వ్యక్తిగత పరిశుభ్రత సామాజిక పరిశుభ్రత ఉన్నప్పుడే దుషాలీతాలు దూరమవుతాయన్నారు. అనంతరం ఆయన గ్రామంలోని పాఠశాలలో ఏర్పాటుచేసిన స్వచ్ఛ ఆంధ్ర స్వర్ణాంధ్ర కార్యక్రమంలో పాల్గొన్నారు.తరగతి గదుల్లో ఏర్పాటు చేసిన ముస్తాబు కార్నర్లను పరిశీలించారు. ఈ సందరరేగా చిన్నారులతో మాట్లాడుతూ ప్రధానంగా పాఠశాలలు పరిశుభ్రంగా ఉండాలన్నారు.చిన్నారులు అనారోగ్యానికి గురికాకూడదు అంటే మంచి పరిశుభ్రమైన వాతావరణంలో ఉండాలని అప్పుడే వారికి చదువుకోవడానికి, ఆడుకోవడానికి బాగుంటుందన్నారు. చేతులు,కాళ్ళు కడుగుకుంటూ ఉండి, మంచి బట్టలు వేసుకుని, ఆహారం తీసుకునే ముందు, తీసుకున్న తరువాత టాయిలెట్‌కు వెళ్ళి వచ్చిన తర్వాత సబ్బుతో చేతులు కడుగుకోవడం తప్పనిసరన్నారు. విద్యార్థులకు పరిశుభ్రతపై అవగాహన పెంచడానికి నేటి నుంచి పాఠశాల తరగతి గదిలో ముస్తాబు కార్నర్ పెడుతున్నారని తెలిపారు. పిల్లలకు వ్యక్తిగత పరిశుభ్రత పై అవగాహన కలిగించేలా ఈ ముస్తాబు కార్నర్ ఉంటుందన్నారు. ఎవరైతే పరిశుభ్రంగా ఉన్నారో బాలికలు బాలురు విభాగంలో హైజినిక్ లీడర్ షిప్ ఇస్తారని తెలిపారు. ప్రతీ పాఠశాలలో ఈ ముస్తాబు కార్నర్ మొదలుపెడుతున్నామన్నారు. చిన్నారులకు వ్యక్తిగత పరిశుభ్రత, పరిసరాల పరిశుభ్రతపై అవగాహన ఏర్పరచాల్సిన అవసరం ఉందని కొత్తపేట ఎమ్మెల్యే బండార తెలిపారు. దీనికి తల్లిదండ్రులు, ఉపాధ్యాయులు బాధ్యత వహించాలని అన్నారు. చిన్నారులకు వ్యక్తిగత పరిశుభ్రత పై అవగాహన పెంచితే వారు వారి తల్లిదండ్రులకు సైతం ఆ అంశాలను నేర్పే అవకాశం ఉందన్నారు. ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు ప్రతినెల మూడో శనివారం ఏదో ఒక ప్రాంతానికి వెళ్లి ప్రజల్ని చైతన్యవంతం చేస్తున్నారని అన్నారు. ప్రజా ప్రతినిధులు, నాయకులు, ఉపాధ్యాయినీ, ఉపాధ్యాయులు అందరూ తమ చుట్టూ ఉన్న పరిసరాలను పరిశుభ్రంగా ఉంచడానికి పాటుపడాలని పిలుపునిచ్చారు. విద్యార్థిని విద్యార్థులకు స్వఛతేపై అవగాహన కల్పిస్తూ వారిచే ప్రతిజ్ఞ చేయించారు.



### క్రిస్మస్‌కి నూతన అర్థం చెప్పిన

# టిజిఎస్ టీమ్ రావులపాలెం యువకులు



**రావులపాలెం, విశ్వం వాయిస్ న్యూస్ :** డా బి ఆర్ అంబేద్కర్ కోనసీమ జిల్లా రావులపాలెంలో క్రిస్మస్ వేళ ఆత్మీయుల సమ్మేళనం అనే పేరుతో నూతన ఆలోచనలతో ట్రూ గాడ్ సర్వెంట్ టీమ్ అనేపేరుతో కానుకుల కోసమో మత ప్రచారం కోసమో కాకుండా రణగొణ ధ్వనులతో ప్రజలను భయ భ్రాంతులకు గురి చేయకుండా కొత్తగా వారి మాటలు చేతలు ఉన్నాయి. వచ్చిన వారందరినీ వారు ఒక కోరిక కోరారు ఇక్కడకు వచ్చిన వారందరూ ఈ రోజునుండి ఆత్మీయులతో బంధువులతో కుటుంబ సభ్యులతో ఎటువంటి గొడవలు పడకూడదని ఈ చిన్న జీవితాన్ని సంతోషంగా గడపడానికి మీకు నచ్చినదైవాన్ని ప్రార్థించండి అని తెలయజేశారు. వచ్చిన ప్రతీ ఒక్కరికీ బహుమతి అందజేశారు.విందు భోజనం ఏర్పాటు చేశారు. టిజిఎస్ టీమ్ వచ్చిన ప్రతి ఒక్కరికి కృతజ్ఞతలు తెలియజేశారు.

# ప్రభుత్వ డిగ్రీ కళాశాల విద్యార్థులకు యూనిఫోమ్స్ బహుకరణ



**అమలాపురం టౌన్, విశ్వం వాయిస్ న్యూస్ :** అమలాపురం ప్రభుత్వ డిగ్రీ కళాశాల మొదటి సం. ము విద్యార్థులకు రోటరీ క్లబ్, ఆకొండి ట్రస్ట్ అమలాపురం వారు సంయుక్తంగా 11 మంది విద్యార్థులకు యూనిఫోమ్స్ బహుకరించారని ప్రిన్సిపాల్ డా వి.నరసింహస్వామి తెలిపారు. రోటరీ క్లబ్ అసిస్టెంట్ గవర్నర్ వరదా మల్లేశ్వరరావు, అధ్యక్షులు ఆర్ డి ఎస్ ప్రసాద్, సెక్రెటరీ ఆకొండి పవన్,వారి ఆధ్వర్యం యూనిఫాం దుస్తులను పంపిణీ చేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో అధ్యాపకులు కరుణశ్రీ, డా బాలస్వామి, డా ఆశిష్ బాబు, శైలజ, త్రిమూర్తులు, సీనియర్ అసిస్టెంట్ మురళీకృష్ణ, విద్యార్థిని విద్యార్థులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా రోటరీ క్లబ్, ఆకొండి ట్రస్ట్ అమలాపురం వారికి ప్రిన్సిపాల్ నరసింహస్వామి కృతజ్ఞతలు తెలిపారు.

# సైబర్ మోసాల పట్ల విద్యార్థులు అప్రమత్తంగా ఉండాలి

**బెట్టింగ్ రుణ యాప్స్, గంజాయి మత్తు పదార్థాల జోలికి పోవద్దు : డి.ఎస్.పి ప్రసాద్**



**అమలాపురం టౌన్, విశ్వం వాయిస్ న్యూస్ :** నేటి సమాజంలో విద్యార్థులు చెడు వ్యసనాలకు బానిసలు కాకుండా సైబర్ మోసాల పట్ల అప్రమత్తంగా ఉండాలని బెట్టింగ్ లోన్ యాప్స్, గంజాయి డ్రగ్స్ మత్తు పదార్థాలకు దూరంగా ఉంటూ మంచి సమాజాన్ని నిర్మించాలని అమలాపురం డివిజనల్ పోలీస్ సూపరిండెంట్ టిఎస్ఆర్‌కే ప్రసాద్ విద్యార్థులకు పిలుపునిచ్చారు. సైబర్ మోసాలు మత్తు పదార్థాల వినియోగం పట్ల విద్యార్థులను చైతన్యం చేసేందుకు ప్రగతిశీల ప్రజాస్వామ్య విద్యార్థి సంఘం పి డి ఎస్ యు ఆధ్వర్యంలో శనివారం స్థానిక ఎస్ కే బి ఆర్ కళాశాలలో ప్రిన్సిపాల్ సుబ్బారావు అధ్యక్షతన అవగాహన సదస్సు నిర్వహించారు ఈ సదస్సుకు ముఖ్య అతిథిగా విచ్చేసిన డీఎస్పీ ప్రసాద్ మాట్లాడుతూ నేటి విద్యార్థులు సెల్ ఫోన్ వినియోగంలో చాలా అప్రమత్తంగా ఉండాలని లోన్, బెట్టింగ్ యాప్ లను ఉపయోగించకుండా జాగ్రత్త వహించాలని అదే సందర్భంలో సమాజాన్ని పట్టిపీడిస్తున్న రుగ్మతలు గంజాయి డ్రగ్స్ వంటి మత్తు పదార్థాల చెడు వ్యసనాల బారిన పడకుండా క్రమశిక్షణతో కష్టపడి చదివి ఉన్నత శిఖరాలు చేరుకోవాలని పిలుపునిచ్చారు. పట్టణ సీఐ వీరబాబు మాట్లాడుతూ అరచేతిలో ఇముడుతున్న సెల్ ఫోన్ వినియోగంలో మంచిని స్వీకరించి చెడుకు దూరంగా ఉండాలని లేకపోతే జీవితాలు చిన్నాభిన్నం అయ్యి కోలుకో లేని విధంగా జీవితాన్ని పాడు చేసుకుంటారన్నారు. పిడిఎస్‌యు రాష్ట్ర ఉపాధ్యక్షులు రేవు తిరుపతిరావు మాట్లాడుతూ మెరుగైన సమాజ నిర్మాణంలో భావిభారత పౌరులుగా నేటి విద్యార్థుల పాత్ర గణనీయమైనదని అందుకోసం విద్యార్థులు తమ తల్లిదండ్రుల ఆశలకు అనుగుణంగా మంచి క్రమశిక్షణ తో మెలగాలని సమాజాన్ని ఇచ్ఛిన్నం చేసే రుగ్మతలకు దూరంగా ఉంటూ మారుతున్న సమాజ కాలానికి అనుగుణంగా జ్ఞానాన్ని పెంపొందించుకోవాలని సైబర్ మాసాల పట్ల జాగ్రత్తగా ఉంటూ చెడు వ్యసనాలకు దూరంగా ఉండాలని పిలుపునిచ్చారు చెడు వ్యసనాలకు గురైన అనేకమంది విద్యార్థులు ప్రాణాలు తీసుకుంటున్నారని జీవితంలో ప్రతిక్షణం అప్రమత్తంగా జీవించాలని కోరారు ఈ సదస్సులో సైబర్ మోసాల పట్ల విద్యార్థులు యువత ఊబిలో ఎలా దిగుతున్నారు అనే అంశంపై సైబర్ నేరాల టెక్నీషియన్ ఫణీంద్ర అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో కళాశాల ఏవో వెంకటపతి రాజు,మెండు బాలాజీ, విద్యార్థులు, అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

### పరిసరాలు శుభ్రత

# ప్రతి పౌరుడి బాధ్యత

**మండపేటలో స్వచ్ఛాంధ్ర స్వర్ణాంధ్ర ర్యాలీ**




**మండపేట టౌన్, విశ్వంవాయిస్ న్యూస్ :** పరిసరాల పరిశుభ్రత ప్రతి పౌరుడు ఒక బాధ్యతగా భావించాలని రాష్ట్ర అంచనాల కమిటీ చైర్మన్ ఎమ్మెల్యే వేగుళ్ళ జోగేశ్వరరావు అన్నారు. మండపేట పురపాలక సంఘం కమిషనర్ టివి రంగారావు ఆధ్వర్యంలో శనివారం మున్సిపాల్టీ వద్ద స్వచ్ఛంద్ర స్వర్ణాంధ్ర ర్యాలీ నిర్వహించారు. కార్యక్రమానికి చైర్ పర్సన్ పతివాడ నూక దుర్గారాణి అధ్యక్షత వహించారు. ముఖ్య అతిథిగా ఎమ్మెల్యే వేగుళ్ళ జోగేశ్వరరావు హాజరయ్యారు. ఈ సందర్భంగా ర్యాలీ నిర్వహించారు.అనంతరం కలువపువ్వు సెంటర్ లో మానవహారం ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమంలో కమీషనర్ టివి రంగారావు, బిజెపి సీనియర్ నాయకులు కోన సత్యనారాయణ, జిల్లా గ్రంధాలయ సంస్థ మాజీ చైర్మన్ నల్లమిల్లి వీర్రెడ్డి, వైస్ చైర్మన్ పిల్లి గణేష్, కో ఆప్షన్ సభ్యులు షేక్ ఇబ్రహీం, కొవ్వాడా అప్పన్న బాబు, కౌన్సిలర్ లు, అర్ ఓ శాస్త్రి, అర్ ఐ అందే శ్రీనివాస్, సి ఎం ఎం పి సుజాత, శానిటరీ ఇన్స్పెక్టర్ ముత్యాల సత్తిరాజు, డి ఇ కింతాడ శ్రీనివాస్, ఏ ఈ లు దాసరి పవన్, అనూష, అర్‌పిలు పాల్గొన్నారు.

### ద్విచక్ర వాహనదారులు తప్పనిసరిగా

# హెల్మెట్ ధరించాలి కొత్తపేటలో అవగాహన

**రావులపాలెం రూరల్ సిఐ విద్యాసాగర్**



**కొత్తపేట, విశ్వం వాయిస్ న్యూస్ :** ద్విచక్ర వాహనాలు నడిపేవారు భద్రతను దృష్టిలో పెట్టుకొని తప్పనిసరిగా హెల్మెట్ ధరించాలని రావులపాలెం రూరల్ సిఐ సి.హెచ్.విద్యాసాగర్ సూచించారు. ఆత్రేయపురం మండలం వాడపల్లి, కొత్తపేటల్లో ఎస్సైలు ఎస్.రాము, జి.సురేంద్రలతో కలిసి సిఐ విద్యాసాగర్ వాహనదారులకు హెల్మెట్ వినియోగంపై అవగాహన కల్పించారు. రోడ్డు ప్రమాదాల్లో 70 శాతం మోటార్ సైకిళ్ళ ప్రమాదాలే ఉంటున్నాయని చెప్పారు. మద్యం సేవించి వాహనాలు నడపడం, మొబైల్ ఫోన్ మాట్లాడుతూ డ్రైవింగ్ చేయడం వల్ల అధికంగా ప్రమాదాలు జరుగుతున్నాయని, హెల్మెట్ ధరించకపోవడం వల్ల ప్రాణాలు కోల్పోతున్నారని అన్నారు. దీనిని దృష్టిలో పెట్టుకొని జిల్లా ఎస్పీ రాహుల్ మీనా, కొత్తపేట డీఎస్పీ సుంకర మురళీ మోహన్ ఆదేశాల మేరకు వాహనదారులకు హెల్మెట్ వినియోగంపై అవగాహన కల్పిస్తున్నామని చెప్పారు. హెల్మెట్ ధరించకుండా వాహనాలు నడుపుతూ పోలీసులకు పట్టుబడితే రూ.1000 ఫైన్ కట్టాల్సి ఉంటుందని, 500 నుంచి 1000 రూపాయల్లో నాణ్యత కలిగిన హెల్మెట్ కొనుగోలు చేసి వినియోగిస్తే భద్రతతో పాటు, ఫైన్ కట్టే అవసరం ఉండదని హితవు పలికారు.వాడపల్లి వెంకన్న ఆలయానికి అధిక సంఖ్యలో ద్విచక్ర వాహనాలపై వస్తున్న భక్తులకు అవగాహన కల్పించామని తెలిపారు. ఇకపై హెల్మెట్ ధరించకపోతే అక్కడికక్కడే హెల్మెట్ కొనుగోలు చేయించేలా ఏర్పాట్లు చేస్తున్నామని, హెల్మెట్ వినియోగంలో కఠినంగా వ్యవహరిస్తామని స్పష్టం చేశారు.

### పర్యావరణ పరిరక్షణను

# ఆర్థికాభివృద్ధికి అనుసంధానించాలి..

**స్వర్ణ ఆంధ్ర - స్వచ్ఛ ఆంధ్ర కార్యక్రమంలో జాయింట్ కలెక్టర్ అపూర్వ భారత్, ఎమ్మెల్యే వనమాడి కొండబాబు పిలుపు**




**కాకినాడ కలెక్టరేట్, విశ్వం వాయిస్ న్యూస్ :** పర్యావరణాన్ని కాపాడడమే కాకుండా, దానిలో దాగి ఉన్న అవకాశాలను వినియోగించుకొని ఆర్థికాభివృద్ధికి అనుసంధానించాల్సిన అవసరం ఉందని జిల్లా జాయింట్ కలెక్టర్ అపూర్వ భారత్, కాకినాడ సిటీ ఎమ్మెల్యే వనమాడి కొండబాబు పేర్కొన్నారు. స్వర్ణ ఆంధ్ర - స్వచ్ఛ ఆంధ్ర కార్యక్రమంలో భాగంగా ప్రతి నెల మూడో శనివారం నిర్వహించే అవగాహన కార్యక్రమంలో భాగంగా, డిసెంబర్ నెల థీమ్ "పర్యావరణ పరిరక్షణలో అవకాశాలు" అంశంపై శనివారం కాకినాడ స్మార్ట్ సిటీ కార్యాలయంలో అవగాహన సదస్సు నిర్వహించారు. నగరపాలక సంస్థ ఇంచార్జ్ కమిషనర్ ఎన్.వి.వి. సత్యనారాయణ అధ్యక్షతన జరిగిన ఈ కార్యక్రమంలో ముఖ్య అతిథిగా సిటీ ఎమ్మెల్యే వనమాడి కొండబాబు పాల్గొనగా, విశిష్ట అతిథులుగా జిల్లా జాయింట్ కలెక్టర్ అపూర్వ భారత్, ట్రైనీ అసిస్టెంట్ కలెక్టర్ మనిషా పాల్గొన్నారు. ఈ సందర్భంగా స్మార్ట్ సిటీ కార్యాలయం ప్రాంగణంలో ఏర్పాటు చేసిన సేంద్రియ ఎరువుల స్టాళ్లు, ఇకో టీ స్టాల్ ను అతిథులు పరిశీలించారు. ఈ సందర్భంగా జిల్లా జాయింట్ కలెక్టర్ అపూర్వ భారత్ మాట్లాడుతూ.. ప్రతి ఒక్కరూ పర్యావరణంలో దాగి ఉన్న అవకాశాలపై దృష్టి సారించాలని అన్నారు. ఇంటి వద్ద ఉత్పత్తి అయ్యే చెత్తను వనరులుగా మార్చి సంపద సృష్టించే మార్గాలను అన్వేషించాలని యువతకు పిలుపునిచ్చారు. సోమవారం నుండి కాకినాడ నగరంలో జరిగే పారిశుధ్య నిర్వహణ పనులను తాను పరిశీలించడంతోపాటు. తడి చెత్త పొడి చెత్త పై ప్రజలకు అవగాహన ఉందో తాను స్వయంగా తెలుసుకోవడం జరుగుతుందన్నారు. ట్రైనీ అసిస్టెంట్ కలెక్టర్ మనిషా మాట్లాడుతూ, విద్యార్థులు పర్యావరణ పరిరక్షణ కార్యక్రమాల్లో భాగస్వాములు కావాలని, ఇంటి వద్దే తడి చెత్త-పొడి చెత్త వేరు చేసి పారిశుధ్య కార్మికులకు అందించేలా తల్లిదండ్రులకు అవగాహన కల్పించాలని కోరారు. కాకినాడ సిటీ ఎమ్మెల్యే వనమాడి కొండబాబు మాట్లాడుతూ దాదాపు 25 సంవత్సరాల క్రితమే రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు స్వర్ణాంధ్ర భావనకు పునాది వేశారని గుర్తు చేశారు. స్వర్ణాంధ్ర, స్వచ్ఛ ఆంధ్ర కార్యక్రమాల ద్వారా శ్రమదానంతో దేశానికి స్వచ్ఛత దిశగా మార్గనిర్దేశం చేసిన విజనరీ నాయకుడు సీఎం చంద్రబాబు నాయుడని కొనియాడారు. "పర్యావరణంలో అవకాశాలు" అనే అంశంలో భాగంగా వ్యర్థాలను వనరులుగా మార్చుతూ స్వయం ఉపాధి, వాణిజ్య అవకాశాలు కల్పించడమే ఈ కార్యక్రమ ప్రధాన ఉద్దేశమని తెలిపారు. రీసైక్లింగ్, కంపోస్ట్ తయారీ, సేంద్రియ వ్యవసాయం, సౌరశక్తి వంటి పునరుత్పాదక శక్తి రంగాల్లో యువతకు విస్తృత ఉపాధి అవకాశాలు ఉన్నాయని పేర్కొన్నారు. వంటింటి వ్యర్థాలను కంపోస్టుగా మార్చి మొక్కలకు వినియోగించడం ద్వారా అధిక దిగుబడి సాధించవచ్చని, చెత్తను తగ్గిస్తూ పర్యావరణ పరిరక్షణకు ప్రతి ఒక్కరూ తమ వంతు బాధ్యత వహించాల్సిన అవసరం ఉందన్నారు. ఇంచార్జ్ కమిషనర్ ఎన్.వి.వి. సత్యనారాయణ మాట్లాడుతూ, స్వచ్ఛ ఆంధ్ర - స్వర్ణాంధ్ర కార్యక్రమంలో భాగంగా పర్యావరణ పరిరక్షణతో పాటు అందులోని ఉపాధి అభివృద్ధి అవకాశాలపై ప్రజలకు అవగాహన కల్పించడమే ఈ కార్యక్రమ ముఖ్య లక్ష్యమని వివరించారు. అనంతరం పర్యావరణ పరిరక్షణపై ప్రతిజ్ఞ చేయించారు. ఈ కార్యక్రమాన్ని పురస్కరించుకుని విద్యార్థులకు నిర్వహించిన వివిధ పోటీల్లో విజేతలకు సర్టిఫికెట్లను అందజేశారు. అనంతరం జిల్లా జాయింట్ కలెక్టర్ అపూర్వ భారత్ సేంద్రియ ఎరువుల విక్రయాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన స్వయంగా రూ.200 చెల్లించి సిటీ ఎమ్మెల్యే వనమాడి కొండబాబు వద్ద నుంచి 10 సేంద్రియ ఎరువుల ప్యాకెట్లను కొనుగోలు చేశారు. సమావేశానికి హాజరైన మహిళలు కూడా ఉత్సాహంగా సేంద్రియ ఎరువులను కొనుగోలు చేశారు. కార్యక్రమంలో అదనపు కమిషనర్ కేటీ సుధాకర్, ఎస్.ఈ.పి వెంకట్రావు, హెల్త్ ఆఫీసర్ డాక్టర్ పృథ్వీ చరణ్, టిపిఆర్ఓ శైలజ, మున్సిపల్ కార్పొరేషన్ సెక్రటరీ జి.లక్ష్మి, తదితరులు పాల్గొన్నారు.

# కాకినాడ పోలీసుల ఆపరేషన్ చైన్ స్నాచింగ్ సక్సెస్

**అంతర్ జిల్లా దొంగల ముఠా గుట్టురట్టు! - కటకటాల్లోకి నలుగురు కిలాడీ దొంగలు - రూ.58 లక్షల విలువైన సొత్తు స్వాధీనం**
**ఎస్పీ బిందు మాధవ్ మార్గనిర్దేశంలో చెక్ పెట్టిన క్రైమ్ డిటెక్షన్ టీం**



**కాకినాడ క్రైమ్, విశ్వం వాయిస్ న్యూస్ :** గత మూడేళ్లుగా కాజులూరు, తాళ్లరేవు, కరప మండలాల్లోని మహిళలను కంటిమీద కునుకు లేకుండా చేస్తున్న 'చైన్ స్నాచింగ్' ముఠా ఆగడాలకు కాకినాడ పోలీసులు ఎండ్ కార్డు వేశారు. అత్యంత చాకచక్యంగా వ్యవహరించిన పోలీసులు, ఏకంగా 29 నేరాలతో సంబంధం ఉన్న నలుగురు నిందితులను అరెస్ట్ చేసి, వారి వద్ద నుంచి సుమారు రూ 58 లక్షల విలువైన భారీ సొత్తును స్వాధీనం చేసుకున్నారు.

**ఎస్పీ వ్యూహం.. సీఐ చైతన్య కృష్ణ కార్యాచరణ!**

జిల్లాలో పెరుగుతున్న దొంగతనాలను అరికట్టడమే లక్ష్యంగా కాకినాడ జిల్లా ఎస్పీ జి.బిందు మాధవ్, రంగంలోకి దిగారు. ఆయన ఆదేశాలతో ఏఎస్పీ పాటిల్ దేవరాజ్ మునిస్ పర్యవేక్షణలో, కాకినాడ రూరల్ ఇన్‌స్పెక్టర్ డి.ఎస్.చైతన్య కృష్ణ ఇంచార్జ్‌గా ప్రత్యేక బృందాలు ఏర్పాటయ్యాయి. నేరగాళ్లను పట్టుకోవడంలో 'క్రైమ్ బాస్'గా పేరున్న చైతన్య కృష్ణ, తన బృందంతో కలిసి సాంకేతిక ఆధారాలను విశ్లేషిస్తూ నిందితుల కదలికలపై నిఘా ఉంచారు.

**కోలంక వంతెన వద్ద దొరికిన దొంగలు...**

నమ్మకమైన సమాచారం మేరకు గొల్లపాలెం ఎస్సై ఎం.మోహన్ కుమార్, క్రైమ్ డిటెక్షన్ టీం డిసెంబర్ 19 సాయంత్రం కోలంక గ్రామ శివారు గోపిపేట వంతెన వద్ద నిఘా పెట్టారు.అనుమానాస్పదంగా సంచరిస్తున్న ముల్లాడి విజయ్ కుమార్, పైసింగి రాధాకృష్ణ, ముల్లాడి సతీష్, పరంశెట్టి బుజ్జి వెంకట దుర్గారావులను అదుపులోకి తీసుకుని విచారించగా విస్తుపోయే నిజాలు వెలుగులోకి వచ్చాయి.

**రికవరీ చేసిన సొత్తు వివరాలు:**

దొంగల నుంచి స్వాధీనం చేసుకున్న సొత్తు చూసి పోలీసులే అశ్చర్యపోయారు:

బంగారం: 452 గ్రాముల బంగారు ఆభరణాలు (విలువ సుమారు రూ.56 లక్షలు).

వాహనాలు: చోరీకి గురైన 5 మోటార్ సైకిళ్లు వాటి విలువ రెండు లక్షలు..

సీజ్ చేసినవి: నేరాలకు ఉపయోగించిన మరో 2 బైకులు.

**మహిళల పాలిట యమపాశం..**

ఈ ముఠా ప్రధానంగా ఒంటరిగా వెళ్లే మహిళలు, వృద్ధులను లక్ష్యంగా చేసుకునేవారు. వారు పవిత్రంగా భావించే మంగళసూత్రాలను, బంగారు గొలుసులను బైకులపై వేగంగా వచ్చి లాక్కెళ్లేవారు. అరెస్టయిన వారిలో విజయ్ కుమార్, రాధాకృష్ణలపై అత్యధికంగా 22 నుంచి 25 కేసులు ఉండటం గమనార్హం. కాకినాడ జిల్లాతో పాటు కోనసీమ, తూర్పు గోదావరి జిల్లాల్లోనూ వీరు పంజా విసిరారు.



**పోలీసు యంత్రాంగానికి ప్రశంసల జల్లు....**

అత్యంత క్లిష్టమైన ఈ కేసును ఛేదించడంలో అద్భుతమైన ప్రతిభ కనబరిచిన రూరల్ సీఐ చైతన్య కృష్ణ, ఎస్సై మోహన్ కుమార్, హెడ్ కానిస్టేబుల్ నరసింగరావు, కానిస్టేబుల్ గోవిందరాజులు, ఐటీ కోర్ సిబ్బందిని ఎస్పీ బిందు మాధవ్ ఐపీఎస్ ప్రత్యేకంగా అభినందించారు. క్షేత్రస్థాయిలో ప్రాణాలకు తెగించి దొంగలను వేటాడిన సిబ్బందికి రివార్డులను ప్రకటించారు. "ప్రజల భద్రతే మా ప్రాధాన్యత... నేరస్థులు ఎంతటి వారైనా వదిలే ప్రసక్తే లేదు" అని ఈ సందర్భంగా శనివారం ఎస్పీ కార్యాలయంలో ఏర్పాటు చేసిన పాత్రికేయుల సమావేశంలో కాకినాడ జిల్లా ఎస్పీ ఎస్పీ బిందు మాధవ్ హెచ్చరించారు. పాత్రికేయులకు నిందితుల వివరాలతోపాటు, రికవరీ చేసిన సొత్తును డిస్ప్లేలో చూపించి, కొందరు బాధితులతో సంఘటనల గురించి మాట్లాడించి, పోలీసులు కేసులన ఛేదించడంపై ఆనందాన్ని స్వయంగా వారితోనే తెలియజేసేలా ఏర్పాటు చేశారు. అనంతరం నిందితులను శనివారం కోర్టులో హాజరుపరిచగా.. కోర్టువారికి రిమాండ్ విధించారు.

# నేడు మాజీ ప్రధాని వాజ్ పేయి విగ్రహావిష్కరణ



**కాకినాడ సిటీ, విశ్వం వాయిస్ న్యూస్ :** మాజీ ప్రధాని అటల్ బిహారీ వాజ్ పేయి నిలువెత్తు విగ్రహాన్ని ఆదివారం కాకినాడలోని మూడు లైట్లు జంక్షన్లో ఉన్న కొళాయి చెరువు ప్రాంగణంలో ఆవిష్కరించనున్నారు. ఈ శనివారం సాయంత్రం కార్యక్రమానికి సంబంధించి విగ్రహ ప్రాంగణంలో బీజేపీ నేతలు వివరాలను వెల్లడించారు. కాకినాడ జిల్లా బీజేపీ అధ్యక్షుడు బిక్కిన విశ్వేశ్వరరావు వివరాలను వెల్లడించారు. ఆరోజు ఉదయం 10 గంటల నుంచి సర్పవరం సెంటర్ నుంచి బస్సులో జిల్లాకు చెందిన ఎమ్మెల్యేలు వచ్చి నూకాలమ్మ గుడి దగ్గర నుండి విజయోత్సవ ర్యాలీగా విగ్రహం ఉన్న ప్రాంగణానికి చేరుకుంటారన్నారు. అక్కడ రాష్ట్ర ఆరోగ్యశాఖ మంత్రి వై సత్య కుమార్ విగ్రహాన్ని ప్రారంభించి అక్కడ ఏర్పాటు చేసిన కాళ్ళను పరిశీలిస్తారని చెప్పారు. అనంతరం అక్కడ ఏర్పాటు చేసిన సభలో సత్య కుమార్ తదితర పార్టీ నేతలు ప్రసందిస్తారని బిక్కిన చెప్పారు. ఈ సమావేశంలో బీజేపీ నాయకులు ఎనిమిరెడ్డి మాలకొండయ్య, వేటుకూరి సూర్యనారాయణ రాజు, తుమ్మల పద్మజ, పైడా కృష్ణమోహన్, కుండల సాయికుమార్, యార్లగడ్డ రామకుమార్, గోడి సత్యవతి, గోడి వెంకట్, చోడిశెట్టి రమేష్ బాబు, దాట్ల కృష్ణ వర్మ,, ముత్తా నవీన్, అలిపిరాల శ్రీనివాస్, కర్రి పాపారావు, కొక్కిలిగడ్డ గంగరాజు, గౌతు చిన్న తదితరులు పాల్గొన్నారు

### పారిశుద్ధ్య నిర్వహణ పనులను పరిశీలించిన

# ట్రైనీ అసిస్టెంట్ కలెక్టర్ మనిషా...



**కాకినాడ సిటీ, విశ్వం వాయిస్ న్యూస్ :** కాకినాడ నగరంలో జరుగుతున్న పారిశుధ్య నిర్వహణ పనులను ట్రైనీ అసిస్టెంట్ కలెక్టర్ మనిషా శనివారం ఉదయం పరిశీలించారు. నగరపాలక సంస్థ ఇంచార్జ్ కమిషనర్ ఎన్.వి.వి. సత్యనారాయణతో కలిసి ఆమె రేచర్ల పేట ప్రాంతంలో కొనసాగుతున్న పారిశుధ్య కార్యక్రమాలను ప్రత్యక్షంగా పరిశీలించారు. శిక్షణలో ఉన్న అసిస్టెంట్ కలెక్టర్ మనిషా నగరంలో రోజువారీగా చేపడుతున్న పారిశుధ్య పనులు, డ్రైనేజీ శుభ్రపరిచే విధానం, వ్యర్థాల నిర్వహణ వంటి అంశాలను క్షుణ్ణంగా పరిశీలించి అవగాహన పొందారు. నగరంలో ప్రతిరోజు నిర్వహించే పారిశుధ్య కార్యక్రమాల వివరాలను హెల్త్ ఆఫీసర్ డాక్టర్ పృథ్వి చరణ్ ఆమెకు వివరించారు. అనంతరం డైరీ ఫార్మ్ సెంటర్‌లో ఉన్న అన్న క్యాంటీన్‌ను ట్రైనీ అసిస్టెంట్ కలెక్టర్ సందర్శించారు. అన్న క్యాంటీన్ నిర్వహణ, అందిస్తున్న సేవల వివరాలను ఇంచార్జ్ కమిషనర్ ఎన్.వి.వి. సత్యనారాయణ ఆమెకు తెలియజేశారు. ఈ పర్యటనలో నగరపాలక సంస్థ అదనపు కమిషనర్ కేటీ సుధాకర్, శానిటేషన్ ఇన్స్పెక్టర్లు సుదర్శన్, దుర్గారావు, సచివాలయ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# హార్ట్ పేషెంట్ దాసుకు హెల్పింగ్ హాండ్స్



**కాకినాడ రూరల్, విశ్వం వాయిస్ న్యూస్ :** తిమ్మాపురం గ్రామానికి చెందిన సవరపు దాసు ఇటీవల హార్ట్‌లో మూడు స్టంట్‌లు వేయడం జరిగింది. ఆయనకు ఎటువంటి ఆదాయము లేక పోవడంతో అతని భార్య పావన సుకుమారి మద్దూరి విజయ్ కుమార్, బి న్యూస్ భాస్కర్కు విషయాన్నితెలియపరచడంతో స్పందించిన వారు ఆర్యవటంలో గల హెల్పింగ్ హాండ్స్ అసోసియేషన్ సంస్థ వ్యవస్థాపక అధ్యక్షురాలు శ్రావణి కి తెలియపరచడంతో స్పందించిన సంస్థ వారు శనివారం కాకినాడ రూరల్ మండలం తిమ్మాపురం గ్రామం దళిత పేటలో గల దాసు కుటుంబానికి వచ్చి రెండు నెలలకు సరిపడా రైస్ మరియు నిత్యవసర సరుకులు అందించారు ఈ సందర్భంగా శ్రావణి మాట్లాడుతూ మా హెల్పింగ్ హాండ్స్ అసోసియేషన్ ఆర్ఎక్స్ 100 సినీ హీరో కార్తికేయ తండ్రి చైర్మన్ జి విఠల్ రెడ్డి ఆశీస్సులతో గత నాలుగు సంవత్సరాలుగా ఎంతోమందికి మా వంతు సహాయ సహకారాలు అందించమని అదేవిధంగా ఈరోజు దాసు కుటుంబానికి మా సంస్థ సభ్యుల ద్వారా సహాయం అందించడం ఆనందదాయకం మని అన్నారు. అనంతరం మద్దూర్ విజయకుమార్ మాట్లాడుతూ హెల్పింగ్ హాండ్స్ అసోసియేషన్ వ్యవస్థాపక అధ్యక్షురాలు శ్రావణి లేనివారికి ఇబ్బందులు పడుతున్న వారికి ఇలాంటి సాయాలు చేయడం చూస్తున్నానని అదేవిధంగా ఈరోజు చెప్పిన వెంటనే 24 గంటల్లోపే స్పందించి ఈ నిరుపేదలకు సహాయం గా నిలిచినందుకు వారికి ప్రత్యేకమైన కృతజ్ఞతలు తెలిపారు. అనంతరం దాసు పావని సుకుమారి దంపతులు మాట్లాడుతూ గత రెండు నెలలుగా చాలా ఇబ్బందులు పడుతున్నామని చాలా ఖర్చు అయిందని మాకు ఎటువంటి సహాయ సహకారాలు లేవని తెలుసుకుని ఈరోజు శ్రావణి వారి హెల్పింగ్ హాండ్స్ సభ్యులు వచ్చి మాకు ఇలాంటి సహాయం చేసినందుకు వచ్చిన వారికి కృతజ్ఞతలు ధన్యవాదాలు తెలిపారు. ఈ సందర్భంగా హెల్పింగ్ హాండ్స్ అసోసియేషన్ సభ్యులు కే సునీత, కే ఉదయ, ఏ హర్షిత్, స్నవిత్, సిహెచ్ నవీన్ తదితరులు పాల్గొన్నారు.

# చిన్న తరహా పరిశ్రమలకు ప్రోత్సాహాలు




**కాకినాడ రూరల్, విశ్వం వాయిస్ న్యూస్ :** చిన్న తరహా పరిశ్రమలకు రుణాలు మంజూరు చేయడంలో కుటమి ప్రభుత్వం ముందు ఉందని అనపర్తి కేంద్ర, ఫోన్ ఏది నీ దగ్గర ఉందా రాష్ట్ర ప్రభుత్వాలు చిన్న తరహా పరిశ్రమల ఏర్పాటుకు రుణాలు మంజూరు చేస్తున్నారని వీటిని సద్వినియోగం చేసుకోవాలని ఏ జెడ్ క్వాలిటీ అండ్ డెవలప్మెంట్ సమస్తకు చెందిన జి.ఆదిత్య, ఎన్.కళ్యాణ మణికంఠ, కే.దివాకర్, కుమార్ నిర్వహించారు. చిన్న తరహా పరిశ్రమలకు కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాల తోడ్పాటు పై యూనిటల్ నిర్వాహకులకు డ్వాక్రా మహిళలకు అవగాహన సదస్సు నిర్వహించారు పర్యావరణ పరిరక్షణకు ఎటువంటి హాని జరగని పరిశ్రమలు ఏర్పాటు చేయాలని సూచించారు మూడు లక్షల రూపాయల వరకు రుణ సౌకర్యం అందించబడుతుందని చిన్న తరహా పరిశ్రమల్లో రాణించి వ్యాపారవేత్తలుగా ఎదగాలన్నారు.

# కాకినాడ జిజిహెచ్‌లో స్వచ్ఛతా దివస్ కార్యక్రమం



**కాకినాడ సిటీ, విశ్వం వాయిస్ న్యూస్ :** స్వచ్ఛతా దివస్ సందరరేగా ప్రభుత్వ జనరల్ హాస్పిటల్ కాకినాడలో పర్యావరణ స్వచ్ఛతా, ప్రజారోగ్య పరిరక్షణపై అవగాహన కార్యక్రమం నిర్వహించబడింది. ఈ సందర్భంగా ఆసుపత్రి సూపరింటెండెంట్ డాక్టర్ లావణ్య కుమారి మాట్లాడుతూ "స్వచ్ఛతా అనేది ఒక్క రోజు కార్యక్రమం మాత్రమే కాకుండా ప్రతి ఒక్కరి రోజువారీ బాధ్యత. పర్యావరణాన్ని కాపాడుకో వడం ద్వారా ఆరోగ్యవంతమైన సమాజాన్ని నిర్మిం చవచ్చు" అని తెలిపారు. ఈ కార్యక్రమంలో వైద్యులు, నర్సులు, పారామెడికల్ సిబ్బంది, విద్యార్థులు మరియు ఆసుపత్రి సిబ్బంది ఉత్సా హంగా పాల్గొన్నారు. స్వఛతా దివస్ సందర్భంగా ప్రతిజ్ఞ చేసి, పర్యావరణ పరిరక్షణకు తమ వంతు బాధ్యత నిర్వర్తించాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో డిప్యూటీ కలెక్టర్ అండ్ అడ్మినిస్ట్రేటర్ శ్రీధర్, సీఎస్ఆరేంవో, డిసిఎస్అరేంఓ డాక్టర్ మెహర్, నర్సింగ్ సూపరింటెండెంట్ గ్రేడ్-1 కల్పన తదితరులు పాల్గొన్నారు.

# సాలిపేట గర్ల్స్ హైస్కూల్‌లో జిల్లాస్థాయి విద్యా, వైజ్ఞానిక ప్రదర్శన



**కాకినాడ సిటీ, విశ్వం వాయిస్ న్యూస్ :** జిల్లా స్థాయి విద్యా వైజ్ఞానిక ప్రదర్శన స్థానిక సాలిపేట కార్పొరేషన్ బాలికోన్నత పాఠశాల లో అంగరంగ వైభవంగా జరిగింది. జిల్లా విద్యా శాఖాధికారి పి. రమేష్ అధ్యక్షతన జరిగిన ఈ కార్యక్రమాన్ని కాకినాడ స్మార్ట్ సిటీ శాసన సభ్యులు వనమాడి వెంకటేశ్వర రావు జ్యోతి ప్రజ్వలన తో ప్రారంభించగా మరో అతిథిగా విచ్చేసిన నగర పాలక సంస్థ కమీషనర్ సత్యనారాయణ సైన్స్ లోగో ను ఆవిష్కరించారు. శాసన సభ్యులు మాట్లాడుతూ రాష్ట్రంలోనే మన జిల్లా విద్యార్థులు ప్రథమ స్థానంలో ఉండాలని అందుకు అవసరమైన సహకారం అందిస్తానని విద్యార్థులను ఉపాధ్యాయులను ఆనందింపజేశారు. జిల్లా విద్యా శాఖాధికారి మాట్లాడుతూ జిల్లాలో విద్యార్థులను సైన్స్ పట్ల ఆకర్షితులయ్యేలా బోధిస్తున్న ఉపాధ్యాయులను అభినందించారు.జిల్లా సైన్స్ అధికారి శ్రీనివాస్ వినీల్ జిల్లా సైన్స్ రిపోర్ట్ ను అందించారు. కాకినాడ డివిజన్ ఉపవిద్యాశాఖాధికారి కె.వి.వి. సత్యనారాయణ మాట్లాడుతూ విద్యార్థులు అంతా శాస్త్రీయ దృక్పథాన్ని పెంపొందించుకోవాలని పిలుపు నిచ్చారు. బహుమతి ప్రదానోత్సవ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా విచ్చేసిన శాసనమండలి సభ్యురాలు కర్రి పద్మశ్రీ మాట్లాడుతూ చిట్టి బుర్రలు భవిష్యత్ ఆవిష్కరణలకు నెలవులు అని కితాబునిచ్చారు. విద్యార్థులను ఈ స్థాయిలో తీర్చిదిద్దుతున్న ఉపాధ్యాయులను జిల్లాను రాష్ట్ర స్థాయిలో అగ్ర పదంలో నిలపడానికి కృషి చేస్తున్న సైన్స్ అధికారి వినీల్ ను ఆమె అభినందించారు. అనంతరం జరిగిన బహుమతి ప్రదానోత్సవం కార్యక్రమంలో ప్రథమ స్థానాలు పొందిన జి. శివ జ్యోతి, జె. నవ్య, డి. రేవతి, కె. పల్లవి లాస్య, టి. గంగా భవాని, ఆషా జ్యోతి, సి హెచ్ ప్రకృతి, శివ దుర్గ, వినయ్ తేజ, ఐ భారతి, వి. వి. రమణ మూర్తి లకు ఆకర్షణీయమైన జ్ఞాపికలు అందించారు వీరందరూ 23, 24 వ తేదీలలో జరిగే రాష్ట్ర స్థాయి విద్యా వైజ్ఞానిక ప్రదర్శనలో పాల్గొనవలసి ఉంది. ద్వితీయ స్థానం పొందిన విజేతలకు కూడా మెమెంటోలను సర్టిఫికెట్లను అందజేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో కాకినాడ అర్బన్ మండల విద్యా శాఖాధికారులు తాడి సుబ్బారావు, చెవ్వూరి రవి, కాకినాడ రూరల్ విద్యాశాఖాధికారులు రంగారావు, శ్రీనివాస్ కుమార్ సాలిపేట ప్రధానొపాద్యాయురాలు పుష్పగిరి జార్జ్, బంగార్రాజు, రవిరాజు, వై శ్రీనివాసరావు, సాయి మోహన్ శ్రీనివాసరావు, జె. సుబ్బలక్ష్మి శ్రీవల్లి తదితర ప్రధానోపాధ్యాయులు చింతా నారాయణ మూర్తి, సూర్య మూర్తి, వెంకటేశ్వర రావు, ఉదయ్ భాస్కర్, గోవిందరాజు, దుర్గాప్రసాద్, అయినవల్లి ప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.

గోదావరి తీరంలో

# ఘనంగా జగన్ ముందస్తు జన్మదిన వేడుకలు : జక్కంపూడి

## 40వేల అడుగుల జగన్ చిత్రపటం ఆవిష్కరణ : కంటే








**కోరుకొండ, విశ్వం వాయిస్ న్యూస్ :** సకల కళలకు మన సంస్కృతి సాంప్రదాయాలకు కొలువై ఎంతో ఘన చరిత్ర కలిగిన రాజమహేంద్రవరం గోదావరి తీరంలో వైఎస్ఆర్సిపి అధ్యక్షులు మాజీ ముఖ్యమంత్రివర్యులు వైయస్ జగన్మోహన్ రెడ్డి ముందస్తు జన్మదిన వేడుకలు రాష్ట్ర యువజన విభాగం అధ్యక్షులు రాజానగరం మాజీ శాసనసభ్యులు జక్కంపూడి రాజా, వైఎస్ఆర్సిపి జిల్లా వ్యవసాయ సలహా మండలి మాజీ సభ్యులు కంటే వినయ్ తేజ ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. శనివారం రాజమహేంద్రవరం గోదావరి తీరంలో కంటే వినయ్ తేజ ఆధ్వర్యంలో నిర్వహించిన వైయస్ జగన్మోహన్ రెడ్డి ముందస్తు జన్మదిన వేడుకలకు జక్కంపూడి రాజా ముఖ్య అతిథిగా విచ్చేశారు. ఈ సందర్భంగా రాష్ట్రంలో ఎన్నడూ లేని విధంగా సుమారు 40వేల అడుగుల జగన్మోహన్ రెడ్డి (ఫ్లెక్సీ) చిత్రపటాన్ని వైఎస్ఆర్సిపి నాయకులకు కోలాహలం మధ్య జక్కంపూడి రాజా ఆవిష్కరించి, జగన్మోహన్ రెడ్డి అభిమానుల గుండెల్లో సుస్థిర స్థానాన్ని సంపాదించుకున్నారని కంటే తెలిపారు. వైయస్ఆర్ సీపీ నాయకులు, కార్యకర్తలు, అభిమానులు పెద్ద ఎత్తున చేరుకొని ఆ ఘట్టాన్ని కనులారా తిలకించి, పరవశించిపోయారు. అనంతరం భారీ కేక్ కట్ చేసి, జగన్మోహన్ రెడ్డి ముందస్తు జన్మదిన సంబరాలు ఘనంగా జరుపుకున్నారు. అనంతరం రాజా మాట్లాడుతూ అభివృద్ధి సంక్షేమానికి అడ్రస్గా నిలిచిన వైయస్ రాజశేఖర్ రెడ్డి ఆశయాలను కొనసాగిస్తూ, ప్రజలకు సంక్షేమ పథకాలు అందించడంలో తండ్రిని మించిన తనయుడిగా జగన్మోహన్ రెడ్డి ఖ్యాతి గడించారని కొనియాడారు. ఈ కార్యక్రమంలో వైఎస్ఆర్సిపి నాయకులు పిట్టా కృష్ణ, హరి,ఏడిద పండు, చొంగ వెంకన్న, పెనుగుల రాజశేఖర్, సోడాదాసి ఫ్రాన్సిస్ (టింకు), చెరుకూరి సతీష్, జల్లి భాను,పలువురు వైకాపా నాయకులు, కార్యకర్తలు, అభిమానులు తదితరులు పాల్గొన్నారు.

# నన్నయ వీసీపై దౌర్జన్యం అరాచకానికి పరాకాష్ట

## ఏ పదవి ఉందని వెంకట లక్ష్మి యూనివర్సిటీకి వెళ్ళారు? – మాజీ ఎమ్మెల్యే జక్కంపూడి రాజా ఆరోపణ



**రాజమహేంద్రవరం, విశ్వం వాయిస్ న్యూస్ :** రాష్ట్ర ఐ.టి విద్యశాఖ మంత్రి నారాలోకేష్ పర్యటన సందర్భంగా ఆదికవి నన్నయ విశ్వ విద్యాలయం లో రాజానగరం జనసేన ఎమ్మెల్యే బత్తుల బల రామకృష్ణ ఫ్లెక్సీ కట్టలేదని ఆయన సతీమణి బత్తుల వెంకటలక్ష్మి నన్నయ వీసీ ఆచార్య ప్రసన్నశ్రీ మీద దౌర్జన్యం చేయడం దారుణమని మాజీ ఎమ్మెల్యే జక్కంపూడి రాజా మండిపడ్డారు.ఈ యూనివర్సిటీ అభివృద్ధికి ఏం చేశారని ఎమ్మెల్యే బత్తుల ఫ్లెక్సీ కట్టాలని ఆయన ప్రశ్నించారు.వీసీ ప్రసన్నశ్రీ మీద దౌర్జన్యం చేసిన బత్తుల వెంకటలక్ష్మే తనను నెట్టివేశారని నెపం వేయడం సిగ్గుచేటని జక్కంపూడి రాజా ధ్వజమెత్తారు. ఎమ్మెల్యే బత్తుల బలరామకృష్ణ ప్రచార యావతో అర్ధరాత్రి నన్నయ యూనివర్సిటీలో ఫ్లెక్సీలు కట్టించారని, విశ్వవిద్యాలయంలో రాజకీయ నాయకుల ఫ్లెక్సీలు ఎందుకని ఆయన మండిపడ్డారు. దానవాయి పేట లోని తన నివాసంలో శనివారం ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో జక్కంపూడి రాజా మాట్లాడుతూ తాను ఎమ్మెల్యేగా ఉన్న సమయంలో రూ.28 కోట్ల నిధులు తీసుకువచ్చి నన్నయ విశ్వవిద్యాలయం లో నిర్మించిన భవనాలను ఇప్పుడు మంత్రి నారా లోకేష్ ప్రారంభించారని చెప్పారు.వై.ఎస్ రాజశేఖర రెడ్డి ముఖ్యమంత్రిగా ఉన్న సమయంలో తన తండ్రి జక్కంపూడి రామ్మోహన రావు మంత్రిగా నన్నయ యూనివర్సిటీకి స్థల సేకరణ చేయించారని, దాని అభివృద్ధిలో నాడు తన తండ్రి తర్వాత ఎమ్మెల్యేగా తాను ఎంతో కృషి చేశామని జక్కంపూడి రాజా వివరించారు. దేవాలయం లాంటి నన్నయ విశ్వవిద్యాలయంలో తన ఫ్లెక్సీ కట్టలేదని ఎనిమిదో తరగతి కూడా ఉత్తీర్ణుడు కాని ఎమ్మెల్యే బత్తుల బలరామకృష్ణ అనుచరులు,ఆయన సతీమణి వెంకటలక్ష్మి గవర్నర్ తర్వాత గవర్నర్ అంతటి ఉన్నత పదవిలో ఉన్న ఉన్నత విద్యా వంతురాలైన వీసీ ఆచార్య ప్రసన్నశ్రీ మీద దౌర్జన్యం చేయడం వారి అరాచకానికి పరాకాష్ట అని జక్కంపూడి రాజా ఫైర్ అయ్యారు.వీసీపై దాడిని అడ్డుకున్న ఎస్సీ మాదిగ వర్గానికి చెందిన అటెండర్ చరణ్ మీద దాడి చేయడం అన్యాయమని ఆయన విమర్శించారు. దాడి చేసింది చాలక తిరిగి తన మీద చేతులు వేసి నెట్టివేశారని చెప్పడం సిగ్గుచేటని జక్కంపూడి రాజా విమర్శించారు. వీసీని కులం పేరుతో దూషించి దుర్భాషలాడారని జక్కంపూడి రాజా ఆరోపించారు.మంత్రి లోకేష్ పర్యటన మధ్యాహ్నం 12.30 కి ఉంటే బత్తుల వెంకటలక్ష్మి ఉదయం 10.30 కి యూనివర్సిటీకి ఎందుకు వెళ్ళారని జక్కంపూడి రాజా నిలదీశారు.యూనివర్సిటీ నుంచి తనకు నెలకు రూ.10 నుంచి రూ.20 లక్షలు ఇవ్వాలని ఎమ్మెల్యే బత్తుల బలరామకృష్ణ డిమాండ్ చేస్తున్నారట. ఆయన అడిగింది ఇవ్వడం లేదని ఇలా వీసీ మీద దాడి చేశారని జక్కంపూడిరాజా ఆరోపించారు.కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చాక రెడ్ బుక్ రాజ్యాంగం అమలు చేస్తూ అరాచకాలు సృష్టిస్తున్నారని,సీఎం చంద్రబాబు నాయుడు, డిప్యూటీ సీఎం పవన్ కల్యాణ్,మంత్రి నారా లోకేష్ అండ చూసుకుని వారి అరాచకాలను అనుసరిస్తూ ఇక్కడ బత్తుల బలరామకృష్ణ బరితెగించి వ్యవహరిస్తున్నారని ఆయన ధ్వజమెత్తారు. ఇసుక, మట్టి, మద్యం, పేకాట క్లబ్బులు, కోడిపందాలు, పోస్టింగులకు, బెల్టు షాపులకు లంచాలు మరిగిన ఎమ్మెల్యే బత్తుల బలరామకృష్ణ దొరికినకాడికి దోచుకుంటున్నారని ఆయన ఆరోపించారు.యూనివర్సిటీలో రాజకీయ నాయకుల ఫ్లెక్సీలు, గుర్తులు, పార్టీల రంగులు ప్రచురించ కూడదన్న ఇంగిత జ్ఞానం లేకుండా ప్రచార యావతో అర్ధరాత్రి నన్నయ యూనివర్సిటీలోకి చొరబడి సైకిల్ గుర్తు,గ్లాసు గుర్తు,పార్టీల జెండా రంగులు కనిపించేలా ఫ్లెక్సీలు కడితే తొలగించాలని చెప్పినందుకు ఎమ్మెల్యే బత్తుల బలరామకృష్ణ, వెంకటలక్ష్మి వీసీని కొట్టడానికి వెళ్ళి దుర్భాషలాడడం ఏమిటని ఆయన మండిపడ్డారు.

## ప్రకృతి

నిర్మలమైన మనసుతో చూడు
ప్రకృతి మాట్లాడుతుంది గాలితో
కలసి నాట్యం చేస్తు
పాటలే పాడుతుంది.
కాలాన్నే మైమరిపిస్తుతోంది
మన తీపి జ్ఞాపకాలను తట్టిలేపుతుంది,

కాని మన స్వార్ధ కార్యకలాపాల వల్ల
ప్రకృతి వైపరీత్యాలకు కారణమవుతున్నాం,

తరుముకొస్తున్న ప్రళయాన్ని
ముంచుకొస్తున్న విలయాన్ని
కనిపెట్ట లేక పోతున్నాం,

ప్రకృతి ఆరాధనే మన బ్రతుకుబాటకు పూలబాట
కాబట్టి మొక్కలు నాటుతు పకృతిని కాపాడుకుంటూ
సంతోష సిరుల ప్రకృతితో కలసి సాగుదాం.



మంజుల పత్తిపాటి
మాజీ ఆలేరు వ్యవసాయ మార్కెట్ కమిటీ డైరెక్టర్,
యాదాద్రి,భువనగిరి జిల్లా,
తెలంగాణా రాష్ట్రం,
చరవాణి 9347042218.

# అంబేద్కర్ రాజ్యాంగంపై లోకేష్‌కు నమ్మకం లేదు

**రాజమండ్రిలో పెరిగిపోతున్న క్రైం గూర్చి నారా లోకేష్‌కు తెలుసా..**
**ఉపాధి హామీ కూలీల కష్టాలు పవన్‌కు తెలుసా.. – మార్గాని భరత్ రామ్**



**రాజమహేంద్రవరం, విశ్వం వాయిస్ న్యూస్ :** శనివారం సాయంత్రం స్థానిక వి ఎల్ పురం నందు నగర పార్టీ కార్యాలయంలో రాజమహేంద్రవరం వైఎస్ఆర్సీపీ జాతీయ అధికార ప్రతినిధి మాజీ ఎంపీ,మార్గాని భరత్ రామ్‌పాత్రికేయుల సమావేశాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా భరత్ రామ్ మాట్లాడుతూ నిన్న, ఇవాళ నారా లోకేష్, పవన్ కళ్యాణ్ తూర్పు గోదావరి జిల్లాలో పర్యటించి వెళ్ళారు.మద్యం సిండికేట్లు,పేకాట క్లబ్బులు నిర్వహిస్తున్న నగర శాసనసభ్యులకు నారా లోకేష్ వత్తాసు పలికారు. నారా లోకేష్ షాడో సీఎంగా వ్యవహరిస్తున్నారు.మంత్రి స్థానంలో ఉండి రెడ్ బుక్‌ని నమ్ముతాను అంటున్నారు.అంబేద్కర్ రాజ్యాంగంపై నారా లోకేష్ కు నమ్మకం లేదు,గ్రామీణ అభివృద్ధి మంత్రిగా ఉపాధి హామీ కూలీల కష్టాలు పవన్ కళ్యాణ్ కు తెలుసా.. దేశంలోనే ఏపీ లోనే అత్యధికంగా ఉపాధి హామీ కూలీల జాబ్ కార్డులు తీసేశారు,పవన్ కళ్యాణ్ కనీసం పేపర్లు చదువుతారా,15 సంవత్సరాల తర్వాత సీఎం గురించి ఆలోచన చేస్తాననీ పవన్ కళ్యాణ్ అంటున్నారు.అంటే పవన్ కళ్యాణ్ కు 70 ఏళ్ల వచ్చే వరకూ సీఎం పదవి వద్దా అప్పటి వరకూ కాపు కులం ఓట్లు టీడీపీకి వేయించే లా కాంట్రాక్ట్ తీసుకున్నారా,అన్యాయంగా తన తండ్రిని జైల్లో పెట్టారని లోకేష్ అంటున్నారు,స్కిల్ డెవలప్మెంట్ స్కామ్ లో చంద్రబాబుకు ఎందుకు క్లీన్ చిట్ రావడం లేదు, మంగళగిరిలో ఎయిమ్స్ ను కూడా ప్రైవేట్ పరం చేస్తారా,రాజమండ్రిలో పెరిగిపోతున్న క్రైం గురించి నారా లోకేష్‌కు తెలుసా అని విమర్శించారు.

# ఘనంగా ఆదిత్యలో ఉదాన్ 2కె25 ఫెస్టు




**రాజమహేంద్రవరం, విశ్వం వాయిస్ న్యూస్ :** స్థానిక ఆదిత్య కాలేజ్ ఆఫ్ కామర్స్ కళాశాల నేటి రోజున ఉదాన్ 2కె25 ఫెస్టును కళాశాల ఆదిత్య డైరక్టర్ ఎస్‌పి గంగిరెడ్డి ఆధ్వర్యంలో అత్యంత ఘనంగా కళాశాల ప్రాంగణంలో ఘనంగా నిర్వహించారు.ఈ ఫెస్ట్ కు ముఖ్య అతిథిగా ఆదికవి నన్నయ్య యూనివర్సిటి మేనేజిమెంట్ విభాగాధిపతి డా.ఎన్.ఉదయ భాస్కర్ మాట్లాడుతూ విద్యార్థులను ఉద్రిక్తతను పెంపొందించాలని ఇలాంటి కార్యక్రమాల్ని మరెన్నో చేపట్టాలని తెలియ జెప్పారు. కళాశాల ప్రిన్సిపాల్ ఫణికుమార్, రెహమన్, ఆనంద్, ప్రసాద్, చంద్రశేఖర్ విచ్చేసి విద్యార్ధులకు శుభాశీస్సులు తెలిపారు. విద్యార్ధులు తయారు చేసిన వివిధ ప్రాజెక్టుకు ప్రశంసించారు. ఈ సమావేశంలో రాంబాబు,రవికాంత్, వెంకటేశ్వర్ రావు, శ్రీనివాస్, సత్యనారాయణ, ఆజమ్, శీరీష, డాక్టర్ జీవిఎస్ నాగేశ్వరరావు పాల్గొన్నారు. యువత విషయాలు క్విజ్ మొదలగు అంశాలలో కామర్స్ విద్యార్థులు స్టాల్స్ ను నిర్వహించారు అత్యంత ఆనందోత్సవాల మధ్య ముగిసింది. ఆదిత్య చైర్మన్ డా.ఎన్. శేషారెడ్డి సెక్రటరి డాక్టర్ సుగుణరెడ్డి, అకాడమిక్ డైరక్టర్ బిఈవి ఎల్ నాయుడు, నిర్వాహులను, కళాశాల సిబ్బందిని అభినందించారు.

రక్షణవంతమైన ప్రయాణానికి

# హెల్మెట్ ధరించడం తప్పనిసరి

## జెడ్ మేడపాడులో రోడ్డు భద్రతపై అవగాహన సదస్సు



**మండపేట, విశ్వం వాయిస్ న్యూస్ :** రోడ్డుపై ద్విచక్ర వాహనాలపై ప్రయాణం చేసేవాళ్ళు తిరిగి తమ ఇంటికి క్షేమంగా చేరాడానికి హెల్మెట్ ధరించడం తప్పనిసరి అని మండపేట రూరల్ సి ఐ పి దొరరాజు పేర్కొన్నారు.మండపేట రూరల్ పోలీస్ స్టేషన్ పరిధిలోని జెడ్. మేడపాడు సెంటర్ వద్ద రోడ్డు భద్రతపై హెల్మెట్ అవగాహన కార్యక్రమం శనివారం నిర్వహించారు.ఈ సందర్భంగా సీఐ పి.దొర రాజు మాట్లాడుతూ హెల్మెట్ ధరించడం కేవలం చట్టబద్ధమైన నిబంధన మాత్రమే కాకుండా ప్రాణాలను కాపాడుకునే రక్షణ చర్యతో పాటు ప్రతి ఒక్కరి బాధ్యత అని తెలిపారు.రెండు చక్రాల వాహనదారులు, పిలియన్ రైడర్లు తప్పనిసరిగా ప్రమాణిత హెల్మెట్ ధరించాలని కోరారు. నిర్లక్ష్యం వలన జరిగే ప్రమాదాలు ప్రాణాంతకంగా మారే అవకాశాలు ఉన్నాయని హెచ్చరించారు. హెల్మెట్ ధరించడం ద్వారా తల గాయాలను నివారించి, ప్రాణ నష్టాన్ని గణనీయంగా తగ్గించవచ్చని వివరించారు. ఈ కార్యక్రమం ద్వారా ప్రజల్లో రోడ్డు భద్రతపై అవగాహన పెంచడం, ప్రమాదాలను తగ్గించడం లక్ష్యంగా ఉందని తెలిపారు. హెల్మెట్ ఇది రక్షణతో పాటు బాధ్యత అనే సందేశాన్ని ప్రజలు గుండెల్లో పెట్టుకొని, నిత్యం పాటించాలని విజ్ఞప్తి చేశారు.

ముఖ్యమంత్రి సహాయనిధి

# సద్వినియోగం చేసుకోండి : బొడ్డు



**కోరుకొండ, విశ్వం వాయిస్ న్యూస్ :** అనారోగ్యంతో బాధపడుతున్న వారు ముఖ్యమంత్రి సహాయనిధి సద్వినియోగం చేసుకొని పరిపూర్ణ ఆరోగ్యవంతులు కావాలని తెలుగుదేశం పార్టీ జిల్లా అధ్యక్షులు రాజమహేంద్రవరం రుడా చైర్మన్ బొడ్డు వెంకటరమణ చౌదరి అన్నారు. శనివారం రాజానగరం మండలంలోని వివిధ గ్రామాల్లో అనారోగ్యాలతో వైద్యం చేయించుకున్న బాధిత కుటుంబాలకు ముఖ్యమంత్రి సహాయనిధి చెక్కులు బొడ్డు చేతుల మీదుగా అందజేశారు. పుణ్యక్షేత్రం గ్రామానికి చెందిన ఎర్ర వెంకటరావుకు లక్ష 25వేల రూపాయలు, అంగర వెంకటరమణ 42వేల రూపాయలు, కంచభట్ల శ్రీను 67వేల రూపాయల చెక్కును తెదేపా నాయకుల ఆధ్వర్యంలో అందజేశారు. ఈ సందర్భంగా బొడ్డు మాట్లాడుతూ ఎన్డీఏ ప్రభుత్వం అభివృద్ధి ప్రజా సంక్షేమంతో పాటు ప్రజారోగ్యానికి పెద్దపీట వేస్తుందన్నారు. రాజానగరం నియోజకవర్గంలో శాసనసభ్యులు బత్తుల బలరామకృష్ణ, తాను, బిజెపి నాయకులు ప్రజలకు ఎల్లవేళలా అందుబాటులో ఉంటూ వారి సమస్యల పరిష్కారానికి చిత్తశుద్ధితో పని చేస్తున్నామన్నారు. ఆరోగ్యపరంగా ఎవరికి ఏ సమస్యలు ఉన్నా వారిని అన్ని విధాల ఆదుకోవడానికి ఎన్డీఏ ప్రభుత్వం సిద్ధంగా ఉందన్నారు. ఈ సందర్భంగా బాధిత కుటుంబ సభ్యులు చంద్రబాబు, పవన్ కళ్యాణ్, లోకేష్, బొడ్డుకు కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో తెదేపా రాష్ట్ర కార్యదర్శి గంగిశెట్టి చంటిబాబు, చిట్టిప్రోలు పద్దరాజు, బచ్చు ప్రసాద్, కందుల బాబు రాయుడు, మంచిరెడ్డి వెంకటేశ్వరరావు, బుడ్డిగా అప్పారావు,పెమ్మనబోయిన వెంకటేశ్వరరావు, తెదేపా కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

ఉప ముఖ్యమంత్రి పవన్‌ను పెరవలిలో

# మర్యాద పూర్వకంగా కలిసిన బత్తుల



**కోరుకొండ, విశ్వం వాయిస్ న్యూస్ :** రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి పంచాయతీరాజ్ శాఖ మాత్యులు కొణిదల పవన్ కళ్యాణ్‌ను రాజానగరం శాసనసభ్యులు బత్తుల బల రామకృష్ణ పెరవలిలో మర్యాదపూర్వకంగా కలిశారు. శని వారం ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ జిల్లాలోని నిడదవోలు నియోజకవర్గం పెరవలిలో వాటర్ గ్రిడ్ శంకుస్థాపన నిమిత్తం విచ్చేశారు. రాష్ట్ర అవతరణకు ప్రాణాలర్పించిన త్యాగజీవి పొట్టి శ్రీరాములు పేరును సార్థకం చేస్తూ "అమరజీవి వాటర్ గ్రిడ్" పేరును ప్రతిపాదించినందుకు ఎన్డీఏ ప్రభుత్వానికి రాష్ట్ర ప్రజలు కృతజ్ఞతలు తెలియజేశారు. ఈ వాటర్ గ్రిడ్ వల్ల 5 జిల్లాలు, 23 నియోజక వర్గాలు, 66 మండలాల్లో సుమారు 68లక్షల మందికి ఇంటింటికి సురక్షిత త్రాగునీరు అందనుందని బలరామకృష్ణ తెలిపారు. ఈ సందర్భంగా పెరవలిలో తమ పార్టీ అధ్యక్షులు పవన్ కళ్యాణ్ను మర్యాద పూర్వకంగా కలిసి కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర పర్యాటక సాంస్కృతిక శాఖ మాత్యులు కందుల దుర్గేష్, జగ్గంపేట శాసనసభ్యులు జ్యోతుల నెహ్రూ, తెదేపా జిల్లా అధ్యక్షులు బొడ్డు వెంకటరమణ చౌదరి, పలువురు ఎన్డీఏ నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# 26న జరిగే సీపీఐ శత వార్షికోత్సవాలను విజయవంతం చేయండి




**రాజమహేంద్రవరం, విశ్వం వాయిస్ న్యూస్ :** శనివారం సాయంత్రం స్థానిక కూరగాయల సెక్షన్ శాఖ సమావేశం స్థానిక కూరగాయల మార్కెట్ ఆవరణ లో పార్టీ ఆఫీస్‌లో కూరగాయల సెక్షన్ అధ్యక్షులు, శాఖా కార్యదర్శి వర్రీ సత్యనారా అధ్యక్షతన జరిగింది. ఈ నెల 22వ తేదీన రాష్ట్ర వ్యాప్త ఆందోళన లో భాగంగా మహాత్మాగాంధీ గ్రామీణ ఉపాధి హామీ పథకము పేరు మార్చి పథకాన్ని నిర్వీర్యం చేసేందుకు మోడీ ప్రభుత్వం పార్లమెంట్లో బిల్లు చేసిందని,కేంద్రం 60శాతం, రాష్ట్రాలు 40శాతం భరించాలని చట్టంలో మార్పు చేసిందని,గతంలో 90శాతం కేంద్రం భరించేదని ఇప్పుడు రాష్ట్రాలు 40 శాతం భరించకపోతే పథకం నిర్వీర్యం అవుతుందని, దీనికి వ్యతిరేకంగా ఈ నెల 22తేదీన ఎం ఆర్ ఓ కార్యాలయాల వద్ద ధర్నా చెయ్యాలని, ఈ నెల 26 వ తేదీకి సీపీఐ 100 సంవత్సరాలు పూర్తిచేసుకొని 101 సంవత్సరంలోకి అడుగుపెట్టబోతున్న సందర్భంగా దేశ వ్యాప్తంగా శతవార్షికోత్సలు జరుగు చున్న నేపథ్యంలో గ్రామాల్లో, పట్టణాల్లో వార్డులు అన్ని శాఖలు సీపీఐ తోరణాలతో అలంకరించి అరుణ పతాకాలను ఆవిష్కరించరించాలని, అలాగే కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు అనుసరిస్తున్న కార్మిక వ్యతిరేక, కార్పోరేట్ అనుకూల ప్రజా వ్యతిరేక విధానాలకు నిరసనగా ఉద్యమించాలని , పార్టీ చరిత్రను ప్రజలలోకి తీసుకెళ్లాలని, అందుకోసం ఈ నెల 20 నుండి 26 వరకు సభలు, సమావేశాలు నిర్వహించబోతున్నట్టు తెలిపారు. జనవరి 18న 5 లక్షల మందితో పార్టీ కార్యకర్తలు, సానుభూతిపరులతో ఖమ్మంలో జరిగే శతవార్షిక బహిరంగ సభ ను విజయవంతం చెయ్యాలని జిల్లా కార్యదర్శి రేఖా భాస్కరరావు, జిల్లా సహాయ కార్యదర్శి కుంద్రపు రాంబాబు కోరారు. ఈ సమావేశంలో సీపీఐ నగర కార్యదర్శి వి.కొండలరావు, జట్ల సంఘం కార్యదర్శి సప్ప రమణ, సీనియర్ కమ్యూనిస్టు నాయకులు నల్లా రామారావు, ఎస్ అప్పలరాజు, ఎన్. కన్నారావు,కె. దేముళ్ళు, కె.మంగపతి,ఆర్. నాగభూషణం,ఎస్.జగదీష్,ఎస్ కేశవరావు తదితరులు పాల్గొన్నారు.

# అమరావతిలో వాజపేయి స్మృతివనం ఏర్పాటు

## నేడే నగరంలో అటల్ బిహారీ వాజ్ పాయ్ విగ్రహం ఆవిష్కరణ



**రాజమహేంద్రవరం, విశ్వం వాయిస్ న్యూస్ :** మాజీ ప్రధాని అటల్ బిహారీ వాజ్ పాయ్ విగ్రహం రేపు ఆదివారం రాజమండ్రిలో ఆవిష్కరిస్తారు.ఛత్తీస్గఢ్ ముఖ్య మంత్రి ముఖ్య అతిథిగా విచ్చేస్తారు. శనివారం ఉదయం ఎమ్మెల్సీ సోము వీర్రాజు బిజెపి కార్యాలయంలో పాత్రికేయుల సమావేశాన్ని తెలియజేశారు.ఈ సందర్భంగా మాట్లాడుతూ 20 జిల్లాలలో వాజ్ పాయ్ విగ్రహ ఆవిష్కరణ కార్యక్రమాలు జరుగుతున్నాయి.22వ తేదీన భీమవరంలో ఉదయం సాయంత్రం ఏలూరులో 25వ తేదీన అమరావతిలో 2ఎకరాల భూమిలో వాజపేయి స్మృతి వనం ఏర్పాటు చేస్తున్నారు. ముఖ్యమంత్రి చంద్రబాబు, పవన్ కల్యాణ్ తో పాటు కేంద్ర హెూమ్ శాఖ మంత్రి అమిత్ షా వచ్చే అవకాశం ఉంది.కార్యక్రమానికి 3 ముఖ్యమంత్రులు,రాష్ట్ర మంత్రులు, బీజేపీ, రాష్ట్ర మంత్రులు, 7ఎమ్మెల్యేలు, కార్పొరేషన్ చైర్మన్లు,ఎంపీ పాల్గొంటారు.దేశంలో అనేక రాష్ట్రాల్లో వాజ్ పాయ్ విగ్రహాలు చాలా తక్కువగా ఉన్నాయి. వాజ్ పాయి ఒక నిశ్శబ్ద విప్లవం ఆయన ఆలోచనలు ప్రజలకు తెలపాలన్నదే మా సంకల్పం అందుకే విగ్రహాలు ఆవిష్కరిస్తున్నాము.వాజ్ పాయ్ మనస్తత్వం, వారి విధానం ఒక దార్శనికత. రాజమండ్రి లో జాగృతి బ్లడ్ బ్యాంక్ సెంటర్ వద్ద విగ్రహం ఆవివిస్కరణ మరియు బీజేపీ పతకం ఏర్పాటు చేస్తున్నామన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా అధ్యక్షుడు పిక్కి నాగేంద్ర, బొమ్మలు దత్తు,అడబాల రామకృష్ణ, రేలంగి శ్రీదేవి, నర్సిపల్లి హారిక, వీర వీరాంజనేయులు, యానాపు యేసు, తగరం సురేష్, కందికొండ రమేష్, తదితర నాయకులు పాల్గొన్నారు.

# రెడ్ క్రాస్ మేనేజింగ్ కమిటీ సమావేశం



**రాజమహేంద్రవరం, విశ్వం వాయిస్ న్యూస్ :** స్థానిక కోటిపల్లి బస్ స్టాండ్ వద్ద గల రెడ్ క్రాస్ ఆఫీస్ నందు శనివారం ఇండియన్ రెడ్ క్రాస్ సొసైటీ తూర్పుగోదావరి జిల్లా శాఖ మేనేజింగ్ కమిటీ సమావేశం జరిగినది.ఈ సమావేశంలో రెడ్ క్రాస్ ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర శాఖ చైర్మన్ వై డి రామారావు, వైస్ చైర్మన్ పి రామచంద్ర రాజు లు పాల్గొని మాట్లాడుతూ రాజమహేంద్రవరంలో రెడ్ క్రాస్ బ్లడ్ స్టోరేజ్ సెంటర్ ను, కార్నియా కలెక్షన్ సెంటర్ ను ప్రారంభించుటకు కావలసిన సదుపాయాలు గురించి, ఏవిధంగా ఏర్పాటు చేయాలో వివరించారు. ప్యాట్రాన్స్,వైస్ ప్యాట్రాన్స్, లైఫ్ మెంబర్స్ ను పెంచుటకు,యూత్ రెడ్ క్రాస్, జూనియర్ రెడ్ క్రాస్ వాలంటీర్ల నమోదు తదితర విషయాలపై సూచనలు చేశారు. ఈ సమావేశంలో రెడ్ క్రాస్ జిల్లా శాఖ చైర్మన్ జి తరుణ్, వైస్ చైర్మన్ కె.వి రమణ,కోశాధికారి జీ మహాలక్ష్మి, మేనేజింగ్ కమిటీ సభ్యులు బోను రామకృష్ణ,బి పద్మావతి, బళ్ళా శ్రీనివాస రావు, జె సురేష్ తదితరులు పాల్గొన్నారు.



## 11 సినిమాలు చేస్తే

# అన్ని అట్టర్ ప్లాప్..

### అయినా రూ.200 కోట్ల ఆస్తులు.. గ్లామర్ పాటలతోనే ఫేమస్..

ప్రస్తుతం స్పెషల్ పాటలతో రచ్చ చేస్తుంది ఓ హీరోయిన్. నిత్యం వివాదాలతో వార్తలలో నిలిచే ఈ అమ్మడు వయసు 31 సంవత్సరాలు. దాదాపు 11 సినిమాల్లో హీరోయిన్ గా నటించినప్పటికీ ఒక్క హిట్టు కూడా అందుకోలేకపోయింది. కానీ ఆమె తన విలాసవంతమైన జీవనశైలి కారణంగా తరచుగా వార్తల్లో నిలుస్తోంది. సినీరంగంలో కథానాయికగా గుర్తింపు తెచ్చుకోవాలనుకుంది. హీరోయిన్ గా పలు సినిమాల్లో నటించింది. కానీ ఆమె నటించిన ఏ మూవీ హిట్టు కాలేదు. దీంతో ఇప్పుడు స్పెషల్ పాటలతో అలరిస్తుంది. దాదాపు 11 సినిమాల్లో హీరోయిన్ గా చేసినప్పటికీ ఆశించిన స్థాయిలో విజయం అందుకోలేకపోయింది. ఇంతకీ ఆమె ఎవరో తెలుసా.. ? తనే హీరోయిన్ , మోడల్ ఊర్వశి రౌతేలా. ఈ బ్యూటీ గురించి ప్రత్యేకంగా పరిచయం అక్కర్లేదు. హిందీతోపాటు తెలుగులోనూ ఆమెకు మంచి ఫాలోయింగ్ ఉంది. ఈ ముద్దుగుమ్మ మిస్ దివా %-% మిస్ యూనివర్స్ ఇండియా 2015 టైటిల్‌ను గెలుచుకుంది. మిస్ యూనివర్స్ 2015 పోటీలో భారతదేశం తరపున ప్రాతినిధ్యం వహించింది. సన్నీ డియోల్, బాబీ డియోల్ వంటి ప్రముఖ నటులతో కలిసి నటించిన ఆమె, బాలీవుడ్, దక్షిణ భారత సినిమా రెండింటిలోనూ తనకంటూ ఒక ప్రత్యేక స్థానాన్ని ఏర్పరచుకుంది. 31 ఏళ్ల ఈ నటి సినిమాల్లో విజయాల కంటే వైఫల్యాలను ఎక్కువగా ఎదుర్కొన్నప్పటికీ, సోషల్ మీడియాలో ఎక్కువగా పాపులారిటీని సొంతం చేసుకుంది. ఖరీదైన బట్టలు, లగ్జరీ బ్యాగులు, ఆభరణాలతో సహా ఆమె విలాసవంతమైన జీవనశైలికి ఆమె తరచుగా వార్తల్లో ఉంటుంది. ఒకసారి తన పుట్టినరోజున బంగారు కేక్ కట్ చేసి అందరినీ తనవైపు చూసేలా చేసింది. మరోసారి 24 క్యారెట్ల బంగారంతో చేసిన ఫోన్ కేసుతో అందరినీ ఆశ్చర్యపరిచింది. హిందీతోపాటు తెలుగులోనూ పలు చిత్రాల్లో నటించింది. కథానాయికగా ఆమె చేసిన సినిమాలన్నీ అట్టర్ ఫ్లాప్ అయ్యాయి. దీంతో స్పెషల్ పాటలతోనే ఫేమస్ అయ్యింది. నివేదికల ప్రకారం ఆమె ఆస్తులు రూ.200 కోట్లకుపైగానే ఉన్నట్లు సమాచారం. 3 నిమిషాల పాటకు దాదాపు 3 కోటలు వసూలు చేస్తుందని టాక్.

సినీ వాయిస్ CINEMA

### ఆ పార్ట్ సర్జరీ చేయించుకోవాలని

# బలవంతం చేశారు..



టాలీవుడ్ ఇండస్ట్రీలో టాప్ హీరోయిన్లలో ఒకరిగా మారింది. ఎన్టీఆర్, చిరంజీవి వంటి స్టార్ హీరోతో హిట్ చిత్రాల్లో నటించి మెప్పించింది. ప్రస్తుతం సినిమాలకు దూరంగా ఉంటూ ఫ్యామిలీకి టైమ్ కేటాయించింది. పెళ్లి తర్వాత ఇండస్ట్రీలో యాక్టివ్ గా లేకపోయినప్పటికీ నెట్టింట మాత్రం తెగ సందడి చేస్తుంది. టాలీవుడ్ ఇండస్ట్రీలో తనకంటూ మంచి గుర్తింపు తెచ్చుకుంది హీరోయిన్ సమీరా రెడ్డి. తెలుగుతోపాటు తమిళం, హిందీ భాషలలో పలు సినిమాల్లో నటించిన ఆమె.. ఎన్టీఆర్ జోడిగా అశోక్.. మెగాస్టార్ చిరంజీవి సరసన జై చిరంజీవా వంటి చిత్రాల్లో నటించింది. తక్కువ సమయంలోనే మంచి క్రేజ్ సొంతం చేసుకున్న ఈ బ్యూటీ.. పెళ్లి తర్వాత సినిమాలకు దూరంగా ఉంటుంది. ప్రస్తుతం సోషల్ మీడియాలో యాక్టివ్ గా ఉంటున్న ఆమె.. గతంలో ఓ ఇంటర్వ్యూలో తన కెరీర్ తొలినాళ్లను గుర్తు చేసుకున్నారు. కెరీర్ మంచి ఫాంలో ఉన్నప్పుడే తనను సర్జరీ చేయించుకోవాలని బలవంత పెట్టారని అన్నారు. సమీరారెడ్డి మాట్లాడుతూ.. "నా కెరీర్ టాప్ లో ఉన్నప్పుడే నాపై కొందరు ఒత్తిడి చేశారు. బ్రెస్ట్ ఎన్‌లార్జ్‌మెంట్ సర్జరీ చేయించుకోవాలని బలవంతం పెట్టారు. ఎంతోమంది హీరోయిన్లు చేయించుకున్నారు. నీకేమైంది.. అన్నారు. నాకు ఇష్టం లేదని చెప్పినా పట్టించుకోలేదు. అప్పుడు చాలా బాధపడ్డాను. నా శరీరంతో ఎలాంటి సమస్య లేనప్పుడు సర్జరీ చేయించుకోనని చెప్పాను. కొందరు నటీనటులు తమ వయసును దాచేస్తుంటారు. నేను మాత్రం గూగుల్లో నా వయసు రెండేళ్లు తక్కువ చూపిస్తుంటే దానిని సరిచేశాను. 40 సంవత్సరాలు పైబడినా నేను చాలా ఉత్సాహంగా ఉంటున్నాను. నా చర్మం డల్ గా ఉన్నప్పుడు నెట్టింట ఫోటోస్ షేర్ చేస్తాను. అలా చేయడం వల్లల చాలా మంది మహిళలు స్ఫూర్తి పొందుతారని అనుకుంటాను" అని అన్నారు. తెలుగులో సమీరారెడ్డికి మంచి క్రేజ్ ఉండేది. ఇప్పటికీ ఆమెకు సెపరేట్ ఫ్యాన్ ఫాలోయింగ్ ఉంది. సినిమాల్లో హీరోయిన్ గానే కాకుండా పలు చిత్రాల్లో స్పెషల్ సాంగ్స్ చేసింది. చివరగా 2013లో కన్నడ సినిమాలో కనిపించిన ఆమె మరో మూవీ చేయలేదు.

క్రీడా వాయిస్

# హిస్టరీ రిపీట్ అవుతుందా..?

### వరుసగా రెండోసారి కప్పు గెలిచే ఏకైక జట్టుగా భారత్ రికార్డు సృష్టిస్తుందా..?




టీ20 ప్రపంచకప్ 2026 కోసం భారత జట్టు ప్రకటనతో క్రికెట్ ఫీవర్ అప్పుడే మొదలైపోయింది. ఫిబ్రవరి 7 నుంచి భారత్, శ్రీలంక వేదికలుగా జరగనున్న ఈ మెగా టోర్నీలో టీమిండియా డిఫెండింగ్ ఛాంపియన్‌గా బరిలోకి దిగుతోంది. టీ20 ప్రపంచకప్ 2026 కోసం భారత జట్టు ప్రకటనతో క్రికెట్ ఫీవర్ అప్పుడే మొదలైపోయింది. ఫిబ్రవరి 7 నుంచి భారత్, శ్రీలంక వేదికలుగా జరగనున్న ఈ మెగా టోర్నీలో టీమిండియా డిఫెండింగ్ ఛాంపియన్‌గా బరిలోకి దిగుతోంది. గత ఏడాది (2024) ఒక్క మ్యాచ్ కూడా ఓడిపోకుండా ట్రోఫీని ముద్దాడిన భారత్, ఈసారి సొంత గడ్డపై కప్పును నిలబెట్టుకోవాలని పట్టుదలతో ఉంది. ఇప్పటివరకు టీ20 వరల్డ్ కప్ చరిత్రలో ఏ జట్టు కూడా వరుసగా రెండుసార్లు విజేతగా నిలవలేదు. మరి సూర్యకుమార్ యాదవ్ సారథ్యంలో భారత్ ఆ రికార్డును తిరగరాస్తుందా అనేది ఇప్పుడు ఆసక్తికరంగా మారింది. ప్రపంచకప్ చరిత్రను ఒకసారి గమనిస్తే.. భారత్ ఇప్పటివరకు రెండుసార్లు (2007, 2024) విజేతగా నిలిచింది. ఇంగ్లాండ్, వెస్టిండీస్ జట్లతో కలిసి రెండుసార్లు ట్రోఫీ గెలిచిన అతికొద్ది జట్ల జాబితాలో భారత్ ఒకటి. 2007లో ధోనీ సారథ్యంలో తొలి కప్పును గెలిచిన టీమ్ ఇండియా, ఆ తర్వాత 2014లో రన్నరప్‌గా, 2016, 2022లో సెమీఫైనలిస్ట్‌గా నిలిచింది. గత 9 ఎడిషన్లలో పాల్గొన్న భారత్, అత్యంత విజయవంతమైన జట్టుగా గుర్తింపు పొందింది. గణాంకాల పరంగా చూస్తే టీమిండియా రికార్డులు అద్భుతంగా ఉన్నాయి. ఇప్పటివరకు ఆడిన 52 మ్యాచ్‌లలో భారత్ 36 సార్లు విజయం సాధించగా, కేవలం 15 సార్లు మాత్రమే ఓటమిని చవిచూసింది. ఒక మ్యాచ్ ఫలితం తేలలేదు. ముఖ్యంగా పాకిస్థాన్‌పై భారత్‌కు తిరుగులేని రికార్డు ఉంది. ఆ జట్టును ఇప్పటివరకు 7 సార్లు ఓడించింది. ఆస్ట్రేలియా, సౌతాఫ్రికా వంటి దిగ్గజ జట్లపై కూడా భారత్ పైచేయి సాధించింది. అయితే శ్రీలంక, న్యూజిలాండ్ జట్లు మాత్రం వరల్డ్ కప్ వేదికలపై భారత్‌కు గట్టి సవాలుగా నిలుస్తూ వస్తున్నాయి. ఈసారి జరగబోయే 2026 ప్రపంచకప్ ఒక కొత్త శకానికి నాంది పలకనుంది. గత 18 ఏళ్లలో తొలిసారిగా రోహిత్ శర్మ, విరాట్ కోహ్లీ వంటి దిగ్గజాలు లేకుండా భారత్ ఐసీసీ టోర్నీలో బరిలోకి దిగుతోంది. టీ20 వరల్డ్ కప్ ప్రారంభమైనప్పటి నుంచి (2007) అన్ని ఎడిషన్లలో ఆడిన ఏకైక ఆటగాడు రోహిత్ శర్మ. ఇప్పుడు ఆ బాధ్యతను యువ రక్తం భుజానికెత్తుకోనుంది. అనుభవం లేకపోయినా, దూకుడున్న కుర్రాళ్లతో భారత్ హ్యాట్రిక్ దిశగా అడుగులు వేస్తోంది.

# జనవరి 11 నుంచి టీవీలకు అతుక్కుపోండి..

### టీమిండియా వర్సెస్ న్యూజిలాండ్ మాములుగా ఉండదు..



భారత క్రికెట్ జట్టుకు 2025 అద్భుతంగా గడిచింది. రోహిత్ శర్మ సారథ్యంలో టీమిండియా ఛాంపియన్స్ ట్రోఫీని ముద్దాడగా, సూర్యకుమార్ యాదవ్ కెప్టెన్సీలో పాకిస్థాన్‌ను ఓడించి ఆసియా కప్‌ను కైవసం చేసుకుంది. వన్డేల్లో, టీ20ల్లో సౌతాఫ్రికా పై ఘనవిజయాలు సాధించి ఈ ఏడాదిని ఘనంగా ముగించింది. భారత క్రికెట్ జట్టుకు 2025 అద్భుతంగా గడిచింది. రోహిత్ శర్మ సారథ్యంలో టీమిండియా ఛాంపియన్స్ ట్రోఫీని ముద్దాడగా, సూర్యకుమార్ యాదవ్ కెప్టెన్సీలో పాకిస్థాన్‌ను ఓడించి ఆసియా కప్‌ను కైవసం చేసుకుంది. వన్డేల్లో, టీ20ల్లో సౌతాఫ్రికా పై ఘనవిజయాలు సాధించి ఈ ఏడాదిని ఘనంగా ముగించింది. ఇప్పుడు క్రికెట్ అభిమానుల కళ్లన్నీ వచ్చే ఏడాది జరగనున్న మ్యాచ్‌లపైనే ఉన్నాయి. 2026 ప్రారంభంలోనే టీమిండియాకు అసలైన సవాల్ ఎదురుకానుంది. వచ్చే ఏడాది అంటే 2026 జనవరిలో న్యూజిలాండ్ జట్టు భారత పర్యటనకు రానుంది. ఈ టూర్‌లో భాగంగా ఇరు జట్లు 3 వన్డేలు, 5 టీ20 మ్యాచ్‌లు ఆడనున్నాయి. ఫిబ్రవరి 7 నుంచి ప్రారంభం కానున్న టీ20 ప్రపంచకప్ 2026 కి ముందు టీమిండియాకు ఇదే చివరి సిరీస్. ఈ సిరీస్ ముగిసిన వెంటనే మన ఆటగాళ్లు నేరుగా వరల్డ్ కప్ బరిలోకి దిగుతారు. భారత్ / న్యూజిలాండ్ వన్డే సిరీస్ షెడ్యూల్: ఈ వన్డే సిరీస్ మధ్యాహ్నం 1:30 గంటలకు ప్రారంభమవుతుంది.

జనవరి 11: మొదటి వన్డే – వడోదర (కొతంబి స్టేడియం)
జనవరి 14: రెండో వన్డే – రాజ్‌కోట్
జనవరి 18: మూడో వన్డే – ఇండోర్

భారత్ / న్యూజిలాండ్ టీ20 సిరీస్ షెడ్యూల్: ఈ టీ20 మ్యాచ్‌లు రాత్రి 7:00 గంటలకు ప్రారంభమవుతాయి. ప్రపంచకప్ సన్నాహకాల్లో భాగంగా ఈ 5 మ్యాచ్‌లు చాలా కీలకం.

జనవరి 21: మొదటి టీ20 – నాగ్‌పూర్
జనవరి 23: రెండో టీ20 – రాయ్‌పూర్
జనవరి 25: మూడో టీ20 – గువహటి
జనవరి 28: నాలుగో టీ20 –విశాఖపట్నం (వైజాగ్)
జనవరి 31: ఐదో టీ20 – తిరువనంతపురం. సొంత గడ్డపై జరుగుతున్న ఈ సిరీస్‌లో కివీస్‌ను చిత్తు చేసి, అదే జోరుతో ప్రపంచకప్‌లోకి అడుగుపెట్టాలని సూర్య సేన భావిస్తోంది. వైజాగ్ వేదికగా జరగనున్న నాలుగో టీ20 కోసం తెలుగు అభిమానులు ఇప్పటికే ఆసక్తిగా ఎదురుచూస్తున్నారు.

విశ్వం వాయిస్
తెలుగు దినపత్రికలో
వెలువడుతున్న ప్రత్యేక శీర్షికలు...

భక్తి వాయిస్
బిజినెస్ వాయిస్
సినీ వాయిస్ CINEMA
క్రైమ్ వాయిస్
హెల్త్ వాయిస్
కిసాన్ వాయిస్
విద్యా వాయిస్
సక్సెస్ వాయిస్
వనిత వాయిస్
కిడ్స్ వాయిస్
తీర్పు వాయిస్

VISWAM VOICE Telugu Daily: Edited, Printed, Published and Owned by KHANDAVELLI SUNIL KUMAR, H.No:3-168, Pedda Brahmamgariveedi, Rayavaram, Rayavaram (M), East Godavari District, Andhra Pradesh. Pin:533346. Ph:092460 33999, 9238823333, 8099966647, Printed at Kumar Publication, H.No.9-125, Indiramma Colony, Rayavaram, Rayavaram(M), East Godavari District, Andhra Pradesh. Pin:533346, Editor: KHANDAVELLI SUNIL KUMAR. RNI No: APTEL 2017/73603(146158), viswamvoice@gmail.com